




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శుక్రవారం 12-9-2025 పేజీలు : 23

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం





## సురక్షితంగా విశాఖకు చేరుకున్న
# నేపాల్ బాధితులు

- నేపాల్‌లోచిక్కుకున్న వారిని తీసుకొచ్చేందుకు ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి లోకేష్
- నేపాల్ నుంచి విశాఖ చేరిన ప్రత్యేక విమానం
- ప్రత్యేక విమానంలో 144 మంది రాక
- వీరిలో 104 మంది విశాఖ వాసుల కాగా, 40 మంది తిరుపతి నివాసులు
- తెలుగువారిని తరలించే విషయంలో కేంద్రం ప్రత్యేక శ్రద్ధ
- కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బాధితులు

మేజర్ న్యూస్ : ప్రత్యేక ప్రతినిధి

విద్యా, ఐటీ,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో నేపాల్ లో చిక్కుకున్న ఏపీ వాసులు తరలింపు ప్రక్రియ పూర్తి అయింది. ఖాట్మండు నుంచి ప్రత్యేక విమానంతెలుగు యాత్రికులతో విశాఖ చేరుకున్న 6ఇ 9511 విమానం 144 మంది తెలుగు యాత్రికులు ఉన్నారు. విశాఖకు (తరువాయి 2వ పేజీలో)

## సారథి ప్రాజెక్ట్‌కు
# రంగం సిద్ధం

విశాఖ నగరంలో ఏఐ ఆధారిత ట్రాఫిక్ మేనేజ్మెంట్ వ్యవస్థ (ఐ టీ ఏం ఎస్) ద్వారా ప్రత్యేక కార్యాచరణ



7వ పేజీలో



కలెక్టర్ అంబేద్కర్‌కు బదిలీ

## విజయనగరం జిల్లా నూతన కలెక్టర్‌గా ఎస్ రామ సుందర్ రెడ్డి

4వ పేజీలో

## తూ...తూ... మంత్రి తూ...తూ... యంత్రాంగం..!!

- డి.అర్.సి లో ప్రణాళిక రూప కల్పన ఎక్కడ...?
- విశాఖ సమగ్ర అభివృద్ధికి నోచుకోని చర్చ
- కాలువ పూడికలు, విద్యుత్ దీపాల సమస్యలతో సరి
- డి ఆర్ సి చర్చల్లోనే బయటపడిన స్మార్ట్ సిటీ డొల్లతనం
- నియోజక వర్గం అభివృద్ధికి ప్రణాళికలతో రాని ఎమ్మెల్యేలు
- సమీక్షలతోనే సరి

2వ పేజీలో





## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో


# భారీ స్కాం..?

- డ్రంక్ అండ్ డ్రైవ్ పరికరం పరిశీలిస్తే అవినీతి వెలుగులోకి
- కేసులు పదుల సంఖ్యల్లో చూపించింది కాస్త..!
- ట్రాఫిక్ పోలీసుల అవినీతి లో బాదుడే బాదుడు..
- ట్రాఫిక్ విభాగంలో పెరిగిన లంచగొండులు
- కోర్టు కానిస్టేబుల్స్ రింగ్ మాస్టర్లు..!
- దొరికింది ఒకరు కోర్టులో జరిమానాలు కట్టింది మరొక్కరు..?
- సెల్ఫోన్ ,బైక్ సీజ్ కేసులలో లంచాలు
- నిఘా పెట్టడంలో ఎస్బి పూర్తిగా వైఫల్యం
- లంచగొండిలపై సిపి దృష్టి పెట్టాలని పలువురు విజ్ఞప్తి

2వ పేజీలో





# సురక్షితంగా విశాఖకు చేరుకున్న నేపాల్ బాధితులు

**మొదటిపేజీ తరువాయి**

విమానంవిమానంలో 104 మంది విశాఖ వాసులు కాగా మరో 40 మందితో తిరుపతి వాసులు ఉన్నారు.నేపాల్ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖ ఎయిర్పోర్ట్ కు చేరుకున్న తెలుగు ప్రజలను ఎయిర్పోర్ట్ లాంజ్ వద్ద వేచి ఉన్న స్థానిక ఎంపీ భరత్, విప్ వేపాడ చిరంజీవి రావు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణ బాబు, బేబీ నాయన, ఎన్. ఈశ్వరరావు, కోళ్ల లలిత కుమారి, అదితి గజపతి, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, వి.ఎం.ఆర్.డి.ఎ.ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తదితరులు రిసీవ్ చేసుకున్నారు.వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.కూటమి ప్రభుత్వం ప్రత్యేక విమానంలో నేపాల్ నుంచి ఇక్కడికి తీసుకు రావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

**మంత్రి నారా లోకేష్ ప్రయత్నం ఫలించింది..**

నేపాల్ లో అల్లర్ల నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న తెలుగువారు తమను కాపాడాలంటూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి నారా లోకేష్ అక్కడ ఉన్న తెలుగువారిని ఆంధ్రప్రదేశ్ కు తీసుకువచ్చేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు వచ్చే పట్టారు. ఈ విషయంలో ఆయన సక్సెస్ అయ్యారు.సచివాలయంలోని ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఏపీ భవన్, ఎంబసీ అధికారులు, రాష్ట్రంలోని వివిధ శాఖల ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ జరిపిన నిరంతర సమీక్ష సత్ఫలితాలను ఇచ్చింది.అయితేఇప్పటికే నేపాల్లో చిక్కుకున్న పలువురు ఏపీ వాసులు సురక్షితంగా భారతదేశానికి చేరుకున్నారు. మరికొందరు భారత సరిహద్దుల వద్దకు చేరుకున్నారు. మొదటగా హేటౌడా నుంచి బస్సులో బయలుదేరిన 22 మంది బీహార్ సరిహద్దు ద్వారా భారత్లోకి ప్రవేశించారు. అదేవిధంగా సిమికోట్ నుంచి ప్రత్యేక విమానం ద్వారా 12 మందిని భారత సరిహద్దులోని నేపాల్ గంజ్కు తరలించారు. అక్కడి నుంచి వీరిని వాహనాల ద్వారా లక్నోకు తరలించనున్నారు. లక్నో నుంచి హైదరాబాద్కు ప్రత్యేక విమానంలో పంపే ఏర్పాట్లను అధికారులు పూర్తిచేశారు. నేపాల్లోని పరిస్థితులను ఎప్పటికప్పుడు ఆర్టీజీఎస్లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా మంత్రి నారా లోకేష్ సమీక్షించారు.ఏపీ వాసులకు అవసరమైన ఆహారం, నీరు, ఇతర సౌకర్యాల కల్పనకు అధికారులకు ఇప్పటికే ఆదేశాలు చారి చేశారు.ఢిల్లీలోని ఏపీ భవన్ ఏర్పాటుచేసిన అత్యవసర హెల్ప్ లైన్ ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలిస్తూ వచ్చారు. ప్రత్యేక విమానాల కోసం పౌర విమానాయాన మంత్రిత్వ శాఖతో నిరంతరం సంప్రదింపులు చేశారు.వివిధ గ్రూపులుగా నేపాల్ లోని 12 ప్రాంతాల్లో ఏపీ వాసులు చిక్కుకున్నారు. వీరంతా ఖాట్మాండు, హేటౌడా, పోక్రా,సిమికోట్ తదితర ప్రాంతాల్లో తలదాచుకున్నారు. వీరందరినీ ప్రత్యేక విమానాలు,రోడ్డు మార్గం ద్వారా సురక్షితంగా రాష్ట్రానికి తీసుకువచ్చి.. వారిని స్వస్థలాలకు చేర్చేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను కూటమి ప్రభుత్వం పూర్తిచేసింది.ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక విమానం ఖాట్మండూ చేరుకుంది.'ఖాట్మండూ నుంచి ఏపీ వాసులతో మధ్యాహ్నం 3 గం.లకు విశాఖ, అనంతరం తిరుపతి విమానాశ్రయానికి ప్రత్యేక విమానం చేరేలా షెడ్యూల్ ఖరారు చేశారు. అందుబాటులో ఉన్న కూటమి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయా విమానాశ్రయాలకు వెళ్లి రాష్ట్ర వాసులను స్వాగతించాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. దీంతో విశాఖ,తిరుపతి విమానాశ్రయాలకు చేరుకున్న ఏపీ వాసులను తిరిగి వారి స్వస్థలాలకు చేర్చే బాధ్యతను కూటమి ఎమ్మెల్యేలకు మంత్రి లోకేష్ అప్పగించారు. అందుకు తగ్గ వాహనాలు, ఇతర సదుపాయాలు సమకూర్చాలని మంత్రి నారా లోకేష్ ఆదేశించారు.మొత్తానికి నేపాల్ నుంచి తెలుగువారు తిరిగి రావడం పట్ల వారి బంధువులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో భారీ స్కాం..?

**మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో**

విశాఖ ట్రాఫిక్ పోలీస్ విభాగంలో పని చేసే పోలీసులు సక్రమంగా విధులు నిర్వహించడం మానేసి అక్రమంగా లంచాలు వసూలు చేసే పనిలోపడ్డారు.రోజుకు ఇంత సంపాదించాలని టార్గెట్ పెట్టుకుంటున్నారు.తమ టార్గెట్ ప్రకారం వాహనదారులకు జలక్ ఇచ్చి వారి నుంచి లంచాల రూపంలో భారీగా నగదు వసూలు చేస్తున్నారు.మద్యం తాగి వాహనాలు నడపకుండా కట్టుదిట్టం చేయాల్సిన ట్రాఫిక్ పోలీసులు తమదైన శైలిలో నయాదందాకు తెర లేపుతున్నారు. మద్యం తాగే వారిని పట్టించే సాంకేతిక పరిజ్ఞానం కలిగిన బ్రీత్ అనలైజర్తో అక్రమాలకు పాల్పడిన బాగోతం చర్చనీయాంశంగా మారింది. పోలీసుల శాఖ ప్రతిష్ఠకు మచ్చ తెచ్చేలా జరుగుతున్న దందాపై పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందిన పట్టించుకున్న దాఖలాలు లేవు. విశాఖలో ట్రాఫిక్ సిబ్బంది కొన్నేళ్లుగా బ్రీత్ అనలైజర్తో రోజూ ప్రధాన రహదారిపై, మద్యం దుకాణాల సమీపంలో, కూడళ్ల వద్ద తనిఖీలు చేపడుతున్నారు. వాహనాల లైసెన్సులు, బీమా పత్రాలు, హెల్మెట్ తదితరాలను పరిశీలిస్తున్నారు. చిన్నాచితకా లోపాలకు రూ.100 నుంచి రూ.1,000 వరకు జరిమానా విధించి వదిలేస్తున్నారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిలో కొంతమందిపై కేసులు నమోదు చేయకుండా వారి నుంచి డబ్బులు దండుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. డబ్బులు నేరుగా తీసుకుంటే దొరికిపోతామనే ఉద్దేశంతో ప్రైవేటుగా ఒక యువకుడికి నియమించటంతో పాటు స్టేషన్ పరిసరాల్లోని చిరువ్యాపారుల (చెప్పులు కుట్టే వ్యక్తి, బెల్టులు అమ్మే వ్యక్తి) నంబర్లకు ఫోన్పే, గూగుల్పే చేయించుకుని డబ్బులు వసూళ్లు చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎవరికీ అనుమానం రాకుండా ఈ దందా సాగిస్తున్నట్లు సమాచారం.మందుబాబులు దగ్గర అయితే ట్రాఫిక్ పోలీసులు భారీగా దండుకుంటున్నారు. ఒక్కసారి డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్లు సీపీ చెక్ చేస్తే అంతు లేని అవినీతి బట్టబయలవుతుందని పలువురు అంటున్నారు.కోర్టు కానిస్టేబుల్స్ అయితే దారుణమైమ అవినీతి దందా సాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఫైన్ ల పేరుతో రూ. 3000 నుండి రూ.10000 వరకు వసూళ్లు చేస్తున్నట్లు తెలుస్తుంది.కేసులు నమోదు చేసిన వ్యవహారంలోన్యాయస్థానం ముందే దర్జాగా దోపిడీ చేస్తున్నారు.దొరికింది ఒకరు కోర్టు లో ఫైన్ కట్టింది మరొకరుగా ఉంది పరిస్థితి.మందుబాబులు నుండి నేరుగా లంచాలు మింగేస్తున్నకోర్టు కానిస్టేబుల్స్ పై ఎన్ని ఫిర్యాదులు వచ్చినా వారిపై చర్యలు తీసుకోవడం లేదు.వీరి నుండి అధికారులకు వాటాలు వెళ్తూ ఉండటం వల్ల ఎవరు పెద్దగా పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి.సీపీ మైతకవైకిరి తో అధికారులు, సిబ్బంది బరితెగింపునకు పాల్పడుతున్నారు.

నడిరోడ్డుపై బాధ్యత ఉద్యోగం కాదు, బాదుడు ఉద్యోగం చేస్తున్న ట్రాఫిక్ పోలీసు ల వాహనదారులు దుమ్మెత్తి పోస్తున్నారు.వీరి అవినీతికి విసిగి పోవడంతో పోలీసుల పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. జరిమానా కడితేనే సెల్ ఫోన్ బైక్ ఇస్తామని చెబుతున్న కోర్టు కానిస్టేబుల్,స్టేషన్ రైటర్లు తర్వాత ఈ విషయంలో భారీగా జనాలనుంచి లంచాల రూపంలో నగదు తీసుకుంటున్నారుఅత్యధికంగా అవినీతి జరుగుతున్న అదే అవినీతిలో స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు కూడా వాటాలు వెళ్తున్నట్లు తెలుస్తున్నాయి.విశాఖ పోలీసు వ్యవస్థ మొత్తం లంచగొండి అధికారులకు అడ్డాగా మార్చేశారు. బ్రీత్ అనలైజర్ యంత్రాన్ని ఇటీవల పరిశీలిస్తే సగటున నెలకు ఎంతమంది తాగి పట్టుబడిన విషయం స్పష్టంగా తెలుస్తుంది.బ్రీత్ అనలైజర్ తో టెస్ట్ నిర్వహించి వారి మీద కేసులు పెట్టకుండా లంచాలు వదిలేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ఈ విషయంపై దృష్టి సారించి ట్రాఫిక్ పోలీసు విభాగాన్ని ప్రక్షాళన చేసేందుకు సరైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మధురవాడ లో ఉద్రిక్తత పరిస్థితులు..!

**బాకీ వసూలు కి వెళ్లి యువకుని పై ఇద్దరు దాడి**

**పోలీసు స్టేషన్ ను చుట్టుముట్టిన బాధిత బంధువులు**

**మధురవాడ : సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ :** మధురవాడ లో గురువారం ఉదయం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. నగరంపాలెంలో ఒక యువకునిపై దాడికి దిగిన ఇద్దరు విలేకరులు. ఇద్దరు మధ్య జరిగే లావాదేవిలలో బాకీ వసూలు కి వెళ్లి యువకుని పై ఇద్దరు దాడి చేసి గాయపరిచనట్లు బాధితుడు ఆరోపించాడు.అప్పు తీసుకున్న యువకుడు ఆరోగ్యం బాగోలేదని రెండు రోజులలో చెల్లిస్తాను అని తెలపగ ద్విచక్ర వాహనం లాక్కునే ప్రయత్నంలో చేయడంతో ఒక్కసారిగా ఈ వివాదం చెలరేగింది. దాంతో యువకుని చాతిపై ఓ విలేకరి బలంగా కొట్టటంతో,మరో విలేకరి మేడపట్టుకుని తోయటం తో శివ అనే యువకుడు గాయపడినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. వెంటనే స్థానికులు, కుటుంభ సభ్యులు గాయత్రి ఆసుపత్రికి శివను చికిత్స నిమిత్తం తరలించారు. ప్రస్తుతం యువకుడు గాయత్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చాతిపై గట్టిగా కొట్టటంతో ఎడమ వైపు రిబ్ లో దుమ్ము చిట్లి నట్లు గాయపడిన యువకుడు పోతిన శివ తెలుపుతున్నాడు. రెండు రోజులలో డబ్బులు ఇచ్చేస్తాను మధ్యలో మీరెందుకు మాట్లాడుతున్నారు అంటే మా కుటుంభ సభ్యులను అసభ్య కరంగా తిడుతూ మా సామాజిక వర్గాన్ని కించపరిచే విధంగా మాట్లాడారణి శివ ఆవేదన వ్యక్తం చేసారు. ఇచ్చేస్తాను అన్నాగా ఎందుకు ఆలా మాట్లాడుతున్నారు అనగా మేము మీడియా వాళ్ళం మీరు మమ్మల్ని ఏమి చేయలేరు, స్టేషన్ కి వెళ్లిన మా మాటే చెల్లుతుంది అని దాడి చేశారని తెలిపారు. గాయత్రి ఆసుపత్రిలో ఎమ్ఎల్ సి నమోదు చేయగా అనంతరం గాయపడిన యువకుడు శివ పిర్యాదు చేసారు. ఆ పిర్యాదు పై పీఎంపాలెం పోలీసులు బుధవారం విచారణ ప్రారంభించారు. గాయపడిన యువకుని స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులు దాడి చేసిన వారి కొరకు బుధవారం రాత్రి, గురువారం తెల్లవారుజామున ఊరంతా సామాజిక వర్గం ఏకమై వేదక సాగారు. మధురవాడ లో ఒక్కసారిగా భయాందోళన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒక్కసారిగా వందల జనాన్ని చూసి ఆ ప్రాంతం నివాసితులు భయాందోళనకు గురయ్యారు. గురువారం గాయపరిచిన విలేకరి ఇంటి వద్దకు పెద్ద ఎత్తున వందల జనం వెళ్లి నినాదాలు చేసారు. మధురవాడ ప్రాంతంలో స్థానికులు అత్యధిక జనాభా కలిగిన సామాజిక వర్గం రాజులు కాని మధురవాడ రాజులు అయ్యిన నగరాల సామాజిక వర్గం ప్రజలు చుట్టు పక్కల ఉన్న అందరూ ఒకేతాటిపైకి రావాలని పెద్దల పిలుపు తో భారీగా ఒకే మాట కు కట్టుబడి మధురవాడ లో వారి సత్తా చాటారని అన్నారు. అంతలా జనం పెరుగు తున్నారని ఎటువంటి హింస ఘటనలు జరగ కూడదని సమాచారం అందు కున్న పీఎంపాలెం పోలీసులు జీపుపై ఇద్దరు జర్నలిస్ట్ లను అదుపులోకి తీసుకుని స్టేషన్ కి తరలించారు. పోలీసు జీపు వెంటే జనం స్టేషన్ వద్దకు చేరుకున్నారు. స్టేషన్ లోపలకి తరలించి విచారణ గదిలో ఉంచకుండా సీఐ రూమ్ లో ఇద్దరిని ఉంచటంతో మరింత ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. భారీ ఎత్తున స్టేషన్ ఆవరణలో నినాదాలు చేసారు. సామాన్యులకు ఒకలా రౌడీల లా వ్యవహరించే జర్నలిస్ట్ లకు ఒకలా చేస్తారా అంటూ ఆందోళన చేపట్టారు. అన్యాయం పై తిరుగు బాటు చేయటానికి మధురవాడ ప్రాంతలో ఒక సామాజిక వర్గం ప్రజలు ఏకమయ్యారు.

# తూ...తూ... మంత్రి తూ...తూ... యంత్రాంగం..!!

**•డి.అర్.సి లో ప్రణాళిక రూప కల్పన ఎక్కడ...?**

**• విశాఖ సమగ్ర అభివృద్ధికి నోచుకోని చర్చ**

**• కాలువ పూడికలు, విద్యుత్ దీపాల సమస్యలతో సరి**

**విశాఖ సిటి, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్:** విశాఖపట్నం జిల్లా సమీక్షా సమావేశం ఈ నెల అరో తేదీన కలక్టరేట్ లో జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా వీరాంజనేయ స్వామి అధ్యక్షతన జరిగింది. విశాఖ జిల్లా ప్రజలు డి ఆర్ సి సమావేశం అనగానే జిల్లా,నగర అభివృద్ధికి బృహత్తరమైన ప్రణాలికలు సిద్ధమౌతాయి. జిల్లా, నగర రూపు రేఖలు మారిపోతాయని అవేంటో చూద్దాం... తెలుసుకుందాం అని యెంతో ఆశగా అందరం ఎదురు చూశాం. తమతమ నియోజక వర్గ ఎమ్మెల్యేలు తమ జీవితాలు, ప్రాంతాలు అభివృద్ధికి యే రకమైన ప్రణాళికలతో వెళ్ళి సమావేశంలో చర్చించారు అని ఆ రోజు ప్రజలంతా ఆసక్తిగా ఎదురుచూశారు. ప్రజల ఆశలన్నీ ఎండమావులే అని ఆ రోజు సాయంత్రానికే తేట తెల్లం అయిపోయింది. బృహత్తర ప్రణాలికలు చేయవలసిన మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలకు గాలి తీసేశారు. జిల్లా,నగర అభివృద్ధికి కొత్తగా ప్రణాలికలు రూపొందించలేకపోవడంతో ప్రజలు విస్మయానికి గురయ్యారు. ఇప్పటికే ఉన్న మురికి కాలువల్లో పేరుకు పోయిన మురికిని తొలగించాలని ఒక ఎమ్మెల్యే ప్రస్తావిస్తే మరో ఎమ్మెల్యే వీది లైట్లు వెలగటం లేదని మరొకరు మంచి నీరు అందటం లేదని ఈలా యేత వాతా కాని చర్చను చేయడాన్ని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. ఒక వీది నాయకుడు, కార్పొరేటర్ స్థాయిలో చర్చించి పరిస్కరించవలసిన సమస్యలను జిల్లా ఇన్చార్జి మంత్రి ముందు ఏకరువు పెట్టడం ఆ ఎమ్మెల్యేల ప్రతిభను తేట తెల్లం చేస్తుంది. ప్రజలు, ప్రజల పట్ల సమస్యలపై స్థానిక ఎమ్మెల్యేలకు ఉన్న అవగాహన యే పాటిదో ప్రజలకు అర్ధమయ్యింది. విశాఖ జిల్లా, నగరం భవిష్యత్ అవసరాలకు అభివృద్ది ప్రణాళికలు రూపొందించడానికి వచ్చే డి ఆర్ సి సమావేశానికి అయినా ఎమ్మెల్యేలంతా సిద్ధం కావాలని అధికారులు, చోటా మోటా నాయకులు కొరుతున్నారు.




## సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం
## చెక్కులను అందజేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో గురువారం శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గంలోని మూడు మండలాలకు చెందిన 8 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.4.83 లక్షల సీఎం సహాయనిధి ఆర్థిక సాయం చెక్కులు అందజేశారు. ఇందులో గొలుగొండ మండలానికి 2, నాతవరం మండలానికి 3, నర్సీపట్నం మున్సిపాలిటీకి సంబంధించి 3 చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, "ప్రజలకు సహాయం చేయడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబాలకు కష్టకాలంలో తోడ్పడుతోందన్నారు. ఇప్పటివరకు నర్సీపట్నం నియోజకవర్గంలో 78 మందికి పైగా లబ్ధిదారులకు సుమారు రూ.75,83,602 రూపాయల ఆర్థిక సాయం అందేలా చర్యలు చేపట్టాం" అని అన్నారు. ఆరోగ్య సమస్యలు గాని, ఆర్థిక ఇబ్బందులు గాని ఎదుర్కొంటున్న వారికి ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఇకపై కూడా ప్రతి అర్హుడికి ఈ సహాయం చేరేలా నేను కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డాగా గున్నేంపూడి

**రావికమతం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** బుచ్చియ్యపేట మండలం గున్నేంపూడి గ్రామం పి డి ఎస్ బియ్యం (కోటా బియ్యం) అక్రమ రవాణా కు గున్నేంపూడి అడ్డాగా మారిందనేది బహిరంగ రహస్యం.. అధికారులు అండదండలతోనే పెద్ద ఎత్తున ఇక్కడ నుంచి వెంకన్నపాలెం, మాడుగుల రైస్ మిల్లులకు దర్జాగా వాహనాలపై పి డి ఎస్ బియ్యం తరలి వెళు తుందని బోగట్ట.. గత ఏడాది విజిలెన్స్ అధికారులు దాడి చేసి తరలించేందుకు సిద్ధం చేసిన పది టన్నులు బియ్యాన్ని స్వాధీన పరుచుకున్నారు. దీంతో కొన్నాళ్లు సద్దుమణిగిన వ్యాపారం ఇటీవల మళ్లీ పుంజుకుంది. ఇక్కడి వ్యాపారి బియ్యాన్ని పంపుతున్న వాహనం వివరాలు సమయం కూడ ముందుగా రైస్ మిలర్ల కు సమాచారం తెలియచేయడం తో సంబంధిత వాహనం రైస్ మిల్ కు వెళ్లేందుకు రాజమార్గం ఏర్పాటు చేస్తున్నారు. దింతో అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలు గా వర్ధిల్లుతుంది.వినియోగ దారులు నుంచి కిలో కోటా బియ్యాన్ని 18 రూపాయలు కు రేషన్ డీలర్లు, వర్తకులు కొనుగోలు చేస్తున్నారు. వీటిని రావికమతం మండలం లో మేడివాడ, రావికమతం, కొత్తకోట, బుచ్చియ్యపేట మండలం లో గున్నేంపూడి గ్రామాలలో వర్తకులు ప్లాస్టిక్ సంచులలో 50కిలోల బస్తాలు గా తయారు చేసి మిల్లర్లుకు కిలో 22 రూపాయలు కు ఇక్కడి వ్యాపారుల గోదమల వద్దనే అమ్ముతున్నారు. రవాణా ఖర్చులు రిస్క్ మిల్లర్ భాధ్యత కావడంతో ఈ తరహా వ్యాపారం పై వర్తకులు మక్కువ చూపుతున్నారు. గత కొన్ని ఏళ్లుగా ఈ వ్యాపారం చేస్తున్న వారు సిండికేట్ గా ఏర్పడ్డారు. కొత్తగా ఈ వ్యాపారం లోకి అడుగుపెట్టిన వారిని ఇప్పటికే వేళ్ళు నాటుకు పోయిన సిండికేట్ భయభ్రాంతు లకు గురి చేస్తున్నారు. ఒకరిపై మరొకరు అధికారులకు మీడియాకి ఉప్పందిస్తున్నారు. దీంతో ఇన్నాళ్లు గుట్టుగా సాగిన వ్యాపారం బహిరంగ రహస్యంగా మారింది.ఇక్కడ చిక్కుముడి ఏమిటంటే పిడిఎస్ బియ్యం కేంద్ర ప్రభుత్వం మిలర్ల నుంచి సేకరణ ధర కు మించి అధిక ధర కు మిల్లర్లు స్థానిక వ్యాపారుల నుంచి బియ్యం కొనుగోలు చేస్తున్నారు.

## పూడిమడకలో యువతి అదృశ్యం




**అచ్యుతాపురం సెప్టెంబర్11, మేజర్‌న్యూస్:** మండలం లోగల పూడిమడక పంచాయతీ పల్లిపేట గ్రామానికి చెందిన 19 ఏళ్ల యువతి అదృశ్యమైనట్టు ఆమె తల్లి గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..అచ్యుతాపురం సెజ్ పరిధిలో గల బ్రాండిక్స్ కంపెనీలో విధులు ముగించుకుని పూడిమడకలో తన నివాసం వద్దకు చేరుకుందని, అనంతరం రాత్రి ఒంటి గంటన్నర సమయంలో ఇంటి వద్ద నుండి వెళ్లిపోవడం జరిగిందని,ఇప్పటి వరకు తిరిగి ఇంటికి చేరలేదని ఆ ఫిర్యాదులో ఆమె తల్లి పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక సీఐ గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### ఘనంగా జాతీయ
## అటవీ అమరవీరుల సంస్మరణ దినం

### డీఎఫ్ఓ శామ్యూల్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన అటవీ సిబ్బంది



**నర్సీపట్నం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినాన్ని నర్సీపట్నంలో డీఎఫ్ఓ సామ్యూల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అటవీశాఖ కార్యాలయంలో గురువారం అటవీ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. నర్సీపట్నం అటవీ రేంజ్ అధికారి రాజేష్ ఆధ్వర్యంలో అటవీ సిబ్బంది అమరవీరుల సంస్మరణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ శామ్యూల్ మాట్లాడుతూ, దేశంలోని అడవులు మరియు వన్యప్రాణుల రక్షణలో ప్రాణాలను అర్పించిన వారి త్యాగాలను గౌరవించడానికి ప్రతి ఏడాది సెప్టెంబరు 11న జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినాన్ని పాటిస్తున్నామన్నారు. వారందరి ప్రాణ త్యాగాన్ని సంస్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం అటవీ రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**దేవరాపల్లి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** ప్రకృతి ఒడిలో మమేకమై పచ్చని అడవుల సంరక్షణ కోసం ప్రాణాలను అర్పించిన వీరులకు నివాళు లర్పించే రోజు ఇదని, అడవులను రక్షించే క్రమంలో అసువులు బాసిన వేలాది మంది అటవీ సిబ్బంది త్యాగాలను స్మరించుకోవడానికి ప్రతి ఏటా సెప్టెంబర్ 11న, దేశవ్యాప్తంగా జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటామని అటవీ రేంజ్ అధికారి రాజాబాబు అన్నారు. జీనబాడు అటవీశాఖ కార్యాలయంలో అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు.. ముందుగా, కార్యాలయం ఆవరణలోని అమరవీరుల చిత్ర పటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. , ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు కొవ్వొత్తులు వెలిగించి అమరులకు నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రేంజర్ మాట్లాడుతూ 1730లో రాజస్థాన్‌లోని ఖేజర్లీ గ్రామంలో అడవులను నరికివేయకుండా అడ్డుకోవడానికి బిష్ణోయ్ తెగకు చెందిన 363 మంది ప్రజలు తమ ప్రాణాలను అర్పించారనీ, చెట్టుకు ఒక్కొక్కరు చొప్పున అడ్డుగా నిలబడి, అడవుల రక్షణ కోసం ప్రాణాలు వదిలారని, వారి అపారమైన త్యాగాన్ని స్మరించుకుంటూ, అటవీ శాఖ ఉద్యోగుల అమరత్వానికి గుర్తుగా కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ 2013లో ఈ రోజును జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా ప్రకటించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 1939 నుంచి నేటి వరకు 23 మంది వివిధ హోదాలలో ఉన్న అటవీ సిబ్బంది అటవీ సంరక్షణలో అసువులు బాసారని అన్నారు. అటవీ శాఖ సిబ్బంది తమ జీవితాన్ని అడవులకే అంకితం చేస్తారని, దట్టమైన అడవుల్లో జంతువుల నుంచి రక్షణ



కల్పిస్తూ, స్మగ్లర్ల ఆగడాలను అరికడుతూ, అగ్ని ప్రమాదాల నుంచి అడవులను కాపాడుతూ, వారి వృత్తిలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటారన్నారు. అడవులను అక్రమంగా నరికే స్మగ్లర్లు, వేటగాళ్లతో పోరాడుతూ నిత్యం ప్రమాదాల అంచున జీవిస్తారని, ఎర్రచందనం స్మగ్లర్ వీరప్పన్ చేతిలో ప్రాణాలు కోల్పోయిన అటవీ అధికారి పి. శ్రీనివాసరావు వంటి వీరుల త్యాగాలు మర్చిపోలేనివన్నారు. అటవీ సంపదను, వన్యప్రాణులను రక్షించేందుకు తమ ప్రాణాలనే ఫణంగా పెట్టిన వీరందరి సేవలు, త్యాగాలు చిరస్మరణీయమన్నారు. వారి స్ఫూర్తితో అడవులను రక్షించుకోవడానికి మన వంతు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. విధులు నిర్వహించేటప్పుడు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం అటవీ అమరవీరులకు జోహార్లు అర్పించారు . ఈ కార్యక్రమంలో జీనబాడు డిప్యూటీ రేంజ్ అధికారి వి.వి.ఎస్.కె వర్మ , ఫారెస్ట్ సెక్షన్ అధికారి , పి శివకుమార్ బీట్ ఆఫీసర్ సాయి ,కోణం బీటు ఆఫీసర్ ధనేశ్వరి పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శాకంబరి మాతగా మరిడిమాంబకు అలంకరణ

**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** గవరపాలెం శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయ సమీపంలో మరిడిమాంబ అమ్మవారి ఆలయంలో గురువారం అమ్మవారి నెల పండుగ సందర్భంగా అమ్మవారికి శాకంబరీ అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో. గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల నాయుడు, అధ్యక్షులు బిఎస్ఎన్ఎల్ జోగి నాయుడు, కార్యదర్శి కాండ్రేగుల హరి కిషోర్, ఉపాధ్యక్షులు కే యం నాయుడు, కోశాధికారి కాండ్రేగుల శ్రీనివాసరావు, కొణతాల బాలమురళి, కర్రి సూరిబాబు, కర్రి మా లక్ష్మి నాయుడు, మద్దాల భీమేష్, కాండ్రేగుల రాము,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.






## ఏకగ్రీవమైన భోగాపురం తాలూక కోఆప్షన్ ఎన్నిక



భోగాపురం, సెప్టెంబర్ 11: మేజర్ న్యూస్ : భోగాపురం తాలూకా ఏపీజీఈఏ కోఆప్షన్ ఎన్నిక గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. భోగాపురం మండల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎన్నికల పరిశీలకులుగా మేరీ, భోగాపురం తాలూకా ఇన్చార్జి ఉమామహేశ్వరరావు వ్యవహరించగా వీరి ఆధ్వర్యంలో కోఆప్షన్ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అధ్యక్షులుగా వైద్యాధికారి కృష్ణ చైతన్య, అసోసియేట్ అధ్యక్షులుగా పి.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎస్.రామకృష్ణ, కోశాధికారిగా దేవ వాసు, నిర్వహణ కార్యదర్శిగా ఎస్.కృష్ణ, ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, హనుమంతురావు, డాక్టర్ భాగ్యరేఖ, కె. నారాయణస్వామి నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పివి రమణ పాల్గొన్నారు.

# ఫీవర్ సర్వే ముమ్మరంగా చేయాలి

### నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 11: మేజర్ న్యూస్ :** ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున నగరంలో ఫీవర్ సర్వే ముమ్మరంగా చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. మారుతున్న వాతావరణ మార్పులను దృష్టిలో పెట్టుకొని కాలానుగుణంగా వచ్చే వ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు చర్యలను చేపట్టాలని చెప్పారు. హెల్త్ సెక్రటరీలను విజయనగరం నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం సాయంత్రం హెల్త్ సెక్రటరీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ నల్లనయ్య మాట్లాడుతూ అల్పపీడన ప్రభావంతో వర్షాలు విస్తారంగా కురిసాయని, దీని ప్రభావం నవంబర్ వరకు ఉంటుందన్నారు. అంతవరకు కాలానుగుణ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. కావున అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్ని సచివాలయాల పరిధిలో ఫీవర్ సర్వేలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. శానిటరీ సెక్రటరీలతో సమన్వయం ఏర్పరచుకొని అన్ని ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఏంటి లార్వా ఆపరేషన్లను ముమ్మరం చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించే విధంగా ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, ఏ ఎస్ ఓ రామకృష్ణ పాల్గొన్నారు.

## అదుపు తప్పి బోల్తా పడిన లారీ





**లక్క వరపు కోట (సెప్టెంబర్) :** మండలంలోని విశాఖపట్నం అరకు ప్రధాన రహదారి పై రంగరాయపురం గ్రామ సమిపంలో లారీ అదుపు తప్పి బోల్తా పడిన సంఘటన గురువారం సాయంత్రం జరిగింది లారీ బ్రేక్లు ఫెయిల్ అయిన కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు లారీ డ్రైవర్ తెలిపాడు ఈ ప్రమాదం కారణంగా ఆ సమయంలో రోడ్డు పై దగ్గర లో మనుషులు గాని వాహనాల రాక పోకలు లేక పోవడం వలన ఎటువంటి ప్రాణనష్టం ఆస్థి నష్టం జరుగలేదు అయితే లారీ ముందు భాగం దగ్గర లోని మధు మును గుద్దడం వలన నుజ్జు నుజ్జు అయ్యింది.

## కొత్త కలెక్టర్‌గా ఎస్.రామ సుందర్ రెడ్డి

### - జిల్లా కలెక్టర్ అంబేద్కర్‌కు బదిలీ





**విజయనగరం, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ బి ఆర్ అంబేద్కర్ కు బదిలీ అయింది. కొత్తగా జిల్లాకు ఎస్. రామ సుందర్ రెడ్డిని నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా కలెక్టర్ గా బి ఆర్ అంబేద్కర్ 2024 జూన్ 26న బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి సుమారు 14 నెలలు 15 రోజులు పాటు విధులు నిర్వహించారు. ప్రభుత్వం తాజాగా భారీగా కలెక్టర్లు బదిలీ చేయగా అంబేద్కర్ కు బదిలీ అయింది. అయితే ఆయనకు ఇంకా ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. ఆర్ అండ్ ఆర్ నుంచి కలెక్టర్ గా.. జిల్లా కొత్త కలెక్టర్‌గా నియమితులైన ఎస్ రామ సుందర్ రెడ్డి విజయవాడ నుంచి వస్తున్నారు. ప్రస్తుతం పునరావాసం పునర్ నిర్మాణం, సిఐడిఏ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కడప జిల్లా జమ్మలమడుగు కు చెందిన ఈయన 2015 బ్యాచ్ ఐ ఏ ఎస్ అధికారి. గతంలో ఈస్ట్ గోదావరి జాయింట్ కలెక్టర్‌గా కూడా పని చేశారు.

# అవార్డు గ్రహీతకు పౌర సన్మానం



**పూసపాటిరేగ, సెప్టెంబరు 11, మేజర్ న్యూస్ :** తూర్పు సాగర తీరాన విద్యార్థుల సింధూర విజ్ఞాన గనిగా రాష్ట్రస్థాయి అవార్డును సొంతం చేసుకున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు తాతా నాగేశ్వరరావు గోవిందపురం జడ్పీ ఉన్నత పాఠశాల కే ఆదర్శంగా నిలవడం తమ పాఠశాలకే గర్వకారణం అంటూ అవార్డు గ్రహీత నాగేశ్వరరావుకు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఘనంగా పౌరు సన్మానాన్ని నిర్వహించారు. 3వ తరగతిలో గణిత రచన చేయడంతో పాటు, భౌతిక శాస్త్ర మూల్యాంకనంలో పలు ప్రయోగాలను విద్యార్థులతో చేయించి ట్రిబుల్ ఐటీ వంటి ఉన్నత స్థానాలను విద్యార్థులు సాధించే విధంగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు తాతా నాగేశ్వరరావు కృషి చేయడంతో ఏపీజే అబ్దుల్ కలాం రాష్ట్ర స్థాయి అవార్డును సాధించడంతోపాటు గత ఏడాది జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయని గా సేవలందించినందుకు అవార్డు గ్రహీత అయిన నాగేశ్వరావును గోవిందపురం పంచాయతీకి చెందిన సర్పంచ్ బాల రామలక్ష్మి, మాజీ సర్పంచ్ విక్రమ్ జగన్నాథం, ఎంపీటీసీ ప్రతినిధి ఈశ్వరరావు, అప్పారావు వంటి పెద్దల సమక్షంలో తాత నాగేశ్వరరావుకు ఘనంగా పౌర సన్మానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు నాగేశ్వరరావు సేవలను కొనియాడారు. ఇన్ని ఉత్తమ లక్షణాలు కలిగి ఉండి విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన నాగేశ్వరరావు మాస్టారు రాష్ట్ర స్థాయి పురస్కారాలను దక్కించుకున్న గొప్పత ప్రదర్శించారని, ఈ విషయాన్ని ఆలస్యంగా తెలుసుకున్న తమకు మాస్టారు అందిస్తున్న సేవలతో పాటు అవార్డుల పంట సొంతం చేసుకున్న నాగేశ్వరరావు మాస్టర్ కి పౌరు సన్మానం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పౌర సన్మానంలో పేర్కొన్నారు. అంతకుముందు అవార్డు గ్రహీత నాగేశ్వరరావు మాస్టారుకు పౌర సన్మానం చేయడంతో పాటు మాస్టారు సేవలను గుర్తిస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

## కిషోర్ బాలికలకు అవగాహన సదస్సు



**తెర్లాం సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం కిషోర్ బాలికలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్.ఎం. రమేష్ పాల్గొని మాట్లాడుతూ రుతు శ్రవణం వచ్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు విధిగా తీసుకోవాలని అదేవిధంగా బాల్యవివాహాలకు తావీయరా దు అన్నారు . అదేవిధంగా బలమైన ఆహారాన్ని తీసుకొని రాబోయే కాలంలో సరైన జాగ్రత్తలు తీసుకొని క్రమశిక్షణ కలిగి మీ జీవితాలను చక్కదిద్దుకోవాలని ఆయన కోరారు. అలాగే ఐసిడిఎస్ తె ర్లాం సెక్టర్ సూపర్వైజర్ ఈశ్వరమ్మ మాట్లాడుతూ కిషోర్ బాలికలు భవిష్యత్తు కోసం సరైన పద్ధతిలో నడవాలని ప్రతి విషయం లోను జాగ్రత్తలు తీసుకొని భవిష్యత్తులోమీ భవిష్యత్తుని బంగారు బాటగా మలుచుకోవాలని ఆమె సూచించారు .అదేవిధంగా కిషోర్ బాలికల సంస్థ ఉద్యోగి హరీష్ పలు రకాల సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు అంగన్వాడి కేంద్ర 0-5 కార్యకర్త పై శ్రీదేవి ఉపాధ్యాయులు కిషోర్ బాలికలు పాల్గొన్నారు

## నేడు సైకిళ్లు, ఉపకారవేతనాల పంపిణీ



**బాడంగి, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** వికె ఫ్యామిలీ ఫౌండేషన్ సౌజన్యంతో, క్రేజీబీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి వివేక్ వేద సమకూర్చిన నిధులతో అనాథ బాలికలకు నేడు శుక్రవారం ఆర్థిక సహాయం అందించనున్నారు అని పాఠశాల ప్రత్యేకఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు తెలిపారు ఓ సందర్భంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాడంగి (పి ఎమ్ శ్రీ )జడ్పీ పాఠశాలలో కార్యక్రమం జరగనుందని శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న అమ్మా-నాన్న లేని 100 మంది బాలికలకు డిగ్రీ పూర్తయ్యేవరకు నెలకు రూ.1,000 చొప్పున ఉపకారవేతనం అందజేయనున్నారు.అదే విధంగా కెనరా బ్యాంక్ సహకారంతో మరో 100 మంది అనాథ బాలికలకు సైకిళ్లు పంపిణీ చేయనున్నారు. ఈ సైకిళ్లను ఏపీ రావ్ (డిజిఎం, విజయవాడ సర్కిల్), కె. వినోద్ (ఆర్ఓ, కెనరా బ్యాంక్ విజయనగరం), జిల్లా విద్యాశాఖ అధికారి మాణిక్యం నాయుడు, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. రామారావుమచేతులమీదుగాఅందజేయనున్నారు.అనివిద్యార్థుల ఎంపిక పూర్తిగా మెరిట్ ఆధారంగా జరిగిందని ఆయన తెలిపారు.

# రైతుల గుండెల్లో భయం పుట్టిస్తున్న ఆశీలు

- ◆ సైకిళ్లపై తెచ్చి అమ్ముతున్న రైతులు టెక్కలికి సరుకు తేవాలంటే భయం.. భయం..
- ◆ సరుకు అమ్మిన లేకపోయినా సరే.. ఆశీలు కు మాత్రం కట్టాల్సిందే
- ◆ 10కి, 20కి అమ్ముతున్న రైతులకు న్యాయం జరిగేలా చూడాలి
- ◆ సైకిళ్లు పై వచ్చిన రైతులు నుండి ఆశీలు వసూలు చేయవచ్చునా...?



**టెక్కలి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** వేకువజామున సైకిళ్లు పై టెక్కలికి తమ సరుకును తెచ్చి అమ్మడానికి రైతులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. టెక్కలిలో రైతులు అడుగుపెట్టిన వెంటనే ఆశీలు రైతుల గుండెల్లో భయాన్ని పుట్టిస్తున్న సంఘటన టెక్కలిలో నెలకుంటుంది. ఇతర గ్రామాల నుండి రైతులు కష్టపడి వేకువ జామున వెళ్లి తమ పంటని కోసుకొని పట్నంలో సైకిళ్లపై ఆకుకూరలు వేసుకుని 10కో,20కో అమ్ముకుంటున్న రైతులు దగ్గర నుండి చాలా దారుణంగా డబ్బులు వసూళ్లు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఆరు గంటలకు వచ్చి గంటో రెండు గంటల్లో అమ్ముకుంటున్న మాపై అధికారులు పట్టించుకోకపోవడం పై ఆశీలు మరింత రెచ్చిపోతూ... సైకిల్ ఆపకపోతే బండి అడ్డంగా పెట్టి తప్పనిసరిగా నువ్వు కట్టాలని డిమాండ్ చేస్తూ బెదిరింపులకు గురి చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెచ్చిన సరుకు అమ్మిన లేకపోయినా ఆశీలుకు మాత్రం చెల్లించాల్సిందేనని కొందరు ఒత్తిడి చేయడంతో రైతులు కట్టడానికి డబ్బులు లేక నాన్న అవస్థలు పడుతున్నారు. అప్పుడే వచ్చి రెండు, మూడు గంటల్లో వెళ్లిపోయిన రైతుల నుంచి ఆశీలు వసూలు చేయవచ్చునా అని స్థానికులు పంచాయతీ అధికారులకు ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఉన్నత అధికారులు, పంచాయతీ అధికారులు చొరవ తీసుకొని తగిన ఆలోచన చేసి సైకిళ్లు పై వచ్చిన రైతులకు న్యాయం జరిగేలా చూడాలని రైతులు కోరుకుంటున్నారు.

## మెమో 57 ప్రకారం

# పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి..

**- డి.ఎస్.సి -2003 ఫోరమ్ డిమాండ్**



**నరసన్నపేట, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 57 ప్రాప్తికి అర్హత గల ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డి.ఎస్.సి -2003 ఫోరమ్ జిల్లా కో కన్వీనర్ అంబటి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు పాత పెన్షన్ పునరుద్ధరించాలని కోరుతూ నేడు పాత తాలూకా కేంద్రం అయిన నరసన్నపేట లో ఉద్యోగ, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసన తెలియజేశారు. తమ న్యాయమైన డిమాండ్ అయిన పాత పెన్షన్ పునరుద్ధరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం నరసన్నపేట మండల రెవెన్యూ అధికారి టి.సత్యనారాయణ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ నోటిఫికేషన్ లో పేర్కొనబడని సిపిఎస్ విధానం ను డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల నెత్తిన రుద్ది నాటి ప్రభుత్వాలు తీరని అన్యాయం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ అన్యాయంను సరిదిద్దుతూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో 57 ప్రకారం ఇంతవరకు 16 రాష్ట్రాలలో పాత పెన్షన్ విధానమును పునరుద్ధరించడం అభినందనీయమన్నారు. ఉద్యోగ పక్షపాతి గా పేరున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే స్పందించి మన రాష్ట్రంలో ఉన్న 11,000 మంది ఉద్యోగ ఉపాధ్యాయ పోలీసులకు తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి వారి జీవితాల్లో నింపాలని ఆయన కోరారు.

ఈ మహా నిరసన కార్యమంలో ఉపాధ్యాయులు బాడాన రాజు, టి.జనార్ధన రావు, రమణ, చిరంజీవి, వాసు, ఉమా శంకర్, సురేష్ కుమార్, రజిని, రమేష్, లక్ష్మి, శాంతి, కమల కుమారి, రోజామణి, రామారావు, తాతన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేపాల్ అల్లర్లలో

# ఆంధ్రప్రదేశ్ వారిని ప్రాతిపదికన తరలింపు

**విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చర్యలు**



**కొత్తూరు, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** నేపాల్ అల్లర్లలో అక్కడ చిక్కుకొన్న ఆంధ్రప్రదేశ్ వారిని ప్రత్యేక శ్రద్ద తో యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రానికి తరలించిన మంత్రినారా లోకేష్ కృషికి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణ అభినందించారు. స్థానిక కల్యాణ మండపం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడు తూ అనంతపురం లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిన సందర్బంగా అనంతపురం లో కూటమి నేతలు ఏర్పాటు చేసినమొదటి బహిరంగ సభకు మంత్రి లోకేష్ వెళ్లకుండా కేంద్రప్రభుత్వం చర్చించి, ప్రతీ క్షణం మోనటరింగ్ చేస్తూ ప్రత్యేక విమానంలో నేపాల్ రాజధాని నుంచి తరలించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ వాసులు నేపాల్ లో చిక్కుకు పోవడం ప్రత్యేక శ్రద్ద తీసుకొన్నారని అన్నారు. ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడం పై కలమట అభినందించారు. ఈ సమసవేశం లో యల్ భగవాన్ దాసు నాయుడు, వై శ్రీవాసరావు, రాజారావు తో యల్ యన్ పేట, హిరమండలం నేతలు పాల్గొన్నారు.




## మాతృమూర్తి సావిత్రమ్మకు నివాళులర్పించిన

# ధర్మాన సోదరులు..



**పోలాకి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** మాతృమూర్తి కీ"శే" శ్రీమతి ధర్మాన సావిత్రమ్మ 13వ వర్ధంతి సందర్భంగా మబగాం గ్రామం ఉన్న స్మృతి వనం వద్ద కార్యక్రమం నిర్వహించిన మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, ధర్మాన రామదాస్, యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .

# 13న జాతీయ లోక్ అదాలత్



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 11 మేజర్‌న్యూస్:** జిల్లాలో ఈనెల 13వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలని జిల్లా జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జునైద్ అహ్మద్ మౌలానా సూచించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాజీకి అనువైన క్రిమినల్, సివిల్, మోటారు ప్రమాదాలు, ప్రీ లిటిగేషన్ కేసులను ఇరు పక్షాల అంగీకారంతో పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. కక్షిదారులు ఎటువంటి విభేదాలు లేకుండా సఖ్యతతో సమస్యలను ముగించుకోవాలని సూచించారు. భావోద్వేగాలకు లోనుకాకుండా, సత్రృవర్తనతో ముందుకు సాగాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా న్యాయస్థానాల్లో ఈ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని. అందువల్ల ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జడ్జి కోరారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు కూడా ఉన్నారు.

# యాత్ర సదన్ ప్రారంభించండి...



**జలుమూరు, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వర క్షేత్రంలో గత పది సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వ పర్యాటకశాఖ మంజూరు చేసిన 55 లక్షల రూపాయలు నిధులతో నిర్మించిన శ్రీముఖలింగేశ్వర యాత్రి సదన్ 2018లో అప్పటి ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్ ప్రారంభించినప్పటికీ తదుపరి ఏడేళ్లు అనగా ఇప్పటివరకు యాత్రికులు వసతి సదుపాయం లేకుండా యాత్ర సదన్ కు తాళాలు వేసి ఉండటం సిబ్బంది లేకపోవడం వల్ల సూచిక బోర్డు లేకపోవడం యాత్రికులు ఎక్కడ ఉన్నదో తెలియక ఇబ్బందులకు గురి అవుతున్నారని, జిల్లా కేంద్రానికి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ రాత్రి వేళల్లో భక్తులు పర్యటకులు చాలా ఇబ్బందులు పడుతూ ఆలయం ఎదురుగా అప్పటి జిల్లా కలెక్టర్ వెంకట్రామిరెడ్డి లక్ష రూపాయలు కలెక్టర్ నిధులతో 2011లో నిర్మించిన బస్సు షెల్టర్ లో మహిళలు పర్యటకలు భయంతో నిద్రించడం వారి నగదు పోగొట్టుకోవడం జరుగుతూ ఉన్న ఆలయ అధికారులు పట్టించుకోవడంలేదని నాయుడు గారు రాజశేఖర్ జిల్లా జాయింట్ కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. చాలామంది గ్రామస్తులు గడపల్లో పడుకోవడం జరుగుతుందని ఇటువంటి పరిస్థితుల వల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని శివరాత్రి ,కార్తీక ఉత్సవాల సమయంలో పారిశుద్ధ సిబ్బంది, ఇతర సిబ్బంది అక్కడ దర్జాగా వాడుకుంటున్నారని కానీ యాత్రికులు రోడ్డుమీద పడుకుంటారు .అది పర్యటకులకు ఉపయోగపడలేదు. గతంలో అనేకసార్లు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసినప్పటికీ ప్రారంభించకపోవడం అధికారులు నిర్లక్ష్యానికి పరాకాష్టగా భక్తులు భావిస్తున్నారని, ఇప్పటికైనా యాత్రను ప్రారంభించాలని జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది .

# ఏ ఐ టీ యూ సి ఆధ్వర్యంలో భీమిలిలో భారీ ఆటో ర్యాలీ




విశాఖపట్నం, సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం వల్ల రాష్ట్రము లో ఆటో కార్మికులకు జీవన కుంటి పడింది. ఉచిత బస్సు ప్రయాణం వలన స్త్రీలు అందరూ బస్సు లో ప్రయాణం చేయుటం వలన ఆటో కార్మికుల రోజు ఆదాయం పూర్తి గా తగ్గిపోయింది. ఆటో నడపటం వలన వచ్చే ఆదాయంతో ఇంటి అవసరాలు పిల్లలు స్కూల్ ఫీజులు, కరెంట్ చార్జీలు, ఇంటి అద్దె చెల్లించలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇది ఇలా ఉండగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీవో నెంబర్ 21,31 ల ద్వారా వేల రూపాయలు అపరాద రుసుములు వసూలు చేస్తున్నారు. దీని వలన ఆటో డ్రైవర్లు చాలా వరకు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ ఇబ్బందులును ఆదిగమించాలి అంటే రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లు కు వాహన మిత్ర ద్వారా ప్రతి నెల 5000 రూపాయలు వారి ఖాతాలలో జమచెయ్యాలి అని డిమాండ్ చేసారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజిల్ సి న్ జి గ్యాస్ పై వేస్తున్న పన్నులలో 50% రాయితీ ఇవ్వాలి అని, పోలీస్, ర్ టీ ఏ అధికారులు పెడుతున్న ఇ చలానా కేసులు ఎత్తివేయాలి. డ్రైవర్ ప్రమాదం లో చనిపోతే 10 లక్షలు, సహజ మరణానికి 5 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చెయ్యాలి అని డిమాండ్ చేస్తూ ఏ ఐ టీ యూ సి ఆధ్వర్యంలో భీమిలి ర్ డి ఓ కు భీమిలి శాసన సభ్యులు గంట శ్రీనివాస్ కి భారీ గా ఆటో ర్యాలీ గా వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ రహిమాన్, మోర అప్పలరాజు, తగరపువలస ఏ ఐ టీ యూ సి ప్రధాన కార్యదర్శి సి హెచ్ కాసుబాబు తదితరులు పాలొగొన్నారు.

# ఎన్ ఎస్ ఆర్ ఐ టి లో ఏ ఐ సి టి ఈ ,వాణి ప్రాయోజిత జాతీయ సదస్సు

ఆనందపురం సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ : విశాఖపట్నం జిల్లా నడిపల్లి సత్యనారాయణరాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ( ఎం ఎస్ ఆర్ ఐ టి )లో అల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ( ఏ ఐ సి టి ఈ ) స్పాన్సర్డ్ ఆధ్వర్యంలో జర్గుతున్న వాణి ప్రాయోజిత రెండు రోజుల జాతీయ సదస్సు సెప్టెంబర్ 11,12 తేదీ లో మొదటి రోజు విజయంతంగా సాగింది .ఈ సదస్సు లో ముఖ్య అథితిగా డా. శంకర్ పెద్దపాటి, అసిస్టెంట్ ప్రొఫెసర్,ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ హాజరుఅయ్యారు.కార్యక్రమాన్ని చీఫ్ గెస్ట్ డా.శంకర్ పెద్దపాటి , సీఎం ఓ డా. పి. సుబ్బరాజు, ప్రిన్సిపాల్ డా.స్.శంభుప్రసాద్,ట్రిబుల్ ఈ హెచ్ ఓ డి డా. ఆర్. ఎస్. ఆర్ కృష్ణం నాయుడు సంయుక్తంగా, ప్రారం భించారు.డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో జరిగిన సదస్సు మొదటి రోజులో పునరుత్పాదక శక్తి వ్యవస్థలో పవర్ సిస్టమ్ ఎలక్ట్రానిక్స్.సుస్థిరమైన ఇ వి ఛార్జింగ్ మౌలిక సదుపాయాల కోసం పవర్ సిస్టమ్ ఎలక్ట్రానిక్స్ పై నిపుణులు డా. శంకర్ పెద్దపాటి ప్రసంగించారు. .గ్రీన్ హౌస్ గ్యాస్ ఉద్గరాలూ తగ్గించడం లో పునరుత్పాదక శక్తి పాత్ర పై డా. పి .భరణి



చంద్ర కుమార్ ప్రసంగించారు.ఈ సదస్సు లో నిపుణులు డా. పక్కి భరణి చంద్ర కుమార్ ,ప్రొఫెసర్ ,డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, గీతం యూనివర్సిటీ, ఎం .సతీష్ ,సీఈఓ, టియెరా ఆటోమేషన్ హాజరుఅయ్యారు విద్యార్థులు ,అధ్యాపకులు విలువైన జ్ఞానం పొందామని తెలిపారు . విద్యుత్ శక్తి పరిరక్షణ పై ఎం. సతీష్ గారి డిసిషన్ తో మొదటి రోజు విజయవంతంగా సాగింది

# చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించిన సీఈవో ఈ



ఆనందపురం, సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ : మండలం లోనివేములవలస గ్రామపంచాయతీలో సీఈఓ పి. నారాయణమూర్తి సుడిగాలి పర్యటన చేశారు. అందులో భాగంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల పరిశీలన, ప్రతి గ్రామంలో వీధుల్లో శానిటేషన్ పూర్తిస్థాయిలో జరపాలని, అలాగే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత అందరి పైన ఉందని కాలనీలో ప్రజలకు తెలియపరిచారు. మరుగుదొడ్ల నిర్వహణ గురించి పలు సూచనలు సలహాలు చేశారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,తరచు శానిటేషన్ చేయాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానకి, డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ, కార్యదర్శులు బాబి, రామకృష్ణ నాయుడు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# వెర్ని దుర్గా నగర్ రామాలయంలో అన్నదానం

ఆరిలోవ, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ : జీవీఎంసీ, 13 వ వార్డు లో గలవె ర్ని దుర్గా నగర్, రామాలయంలో గురువారం సందర్భంగా విశాఖ తూర్పు నియోజకవర్గ వైసీపీ మహిళా అధ్యక్షురాలు శిరీష సోదరి శ్రీజ సతీష్ దంపతుల ఆర్థిక సాయంతో 150మంది భక్తులకు నారాయణసేవ పేరిట ఉచిత అన్న ప్రసాదాన్ని భక్తులకు అందించారు. ఈ సందర్భంగా వెర్నిదుర్గానగర్ అధ్యక్షులు పి. ఐ బాలరాజు మాట్లాడుతూ ప్రతివారం అన్నదాన కార్యక్రమానికి సహాయ సహకారాలకు అందిస్తున్న భక్తులకు ఎల్లవేళలా ఆ భగవంతుని ఆశీస్సులు కలిగి, అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని భగవంతుని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి చిమ్మిటి కిరణ్, ఆర్గనైజర్ చింతలపూడి నాగేశ్వర్రావు, బూసి రమణ, బూసి వరలక్ష్మి, కూరాకుల లక్ష్మి, వేగి రోహిణి జంధ్యం, కనకమహాలక్ష్మి వెర్నిదుర్గానగర్ సాయి సేవకులు పాల్గొన్నారు.



# అథ్లెటిక్స్‌లో అవంతి కళాశాల విద్యార్థి ప్రతిభ




తగరపువలస సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ : తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థి సారికి మనికంఠకి ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్ అసోసియేషన్ వారు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2025లో హై జంప్ విభాగంలో సెకండ్ ప్లేస్ సాధించి అత్యుత్తమ ఆటతీరు కనిపరిచిన సారికి మణికంఠకి అవంతి విద్యా సంస్థలు చైర్మన్, మాజీ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అభినందిస్తూ ఇంకా ఇటువంటి ఎన్నో విజయాలను సాధించి కాలేజీకి మంచి పేరు ప్రఖ్యాతలు, మీ తల్లిదండ్రులకు మంచి గౌరవం తీసుకు రావా లని కోరారు, ప్రిన్సిపాల్ డాక్టర్ బి. మురళీకృష్ణ డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్ ఫిజికల్ డైరెక్టర్స్ చంద్రశేఖర్, చంద్రరావు కళాశాల అధ్యాపకులు అభినందించారు.

# తాటితురు అగ్రికల్చర్ అసిస్టెంట్ బసవ స్వాతికి ఘన సన్మానం



విశాఖపట్నం, సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ : తాటితూరు గ్రామంలో సచివాలయం విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి పదోన్నతి పై వెళుతున్న బసవ స్వాతి గ్రామంలో రైతు సోదరులందరూ కలిసి అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి ఆమెకు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విశాఖ జిల్లా అగ్రికల్చర్ ఏడీ, భీమిలి ఏవో మేడం పాల్గొన్నారు.గ్రామ నాయకులు, రైతు సోదరులు పాల్గొని ఆమె రైతులకు అందించిన సేవలను కొనియాడారు. ఆమె మరెన్నో ఉన్నత స్థానాలను పొందాలని గ్రామ రైతు సోదరులందరూ అభినందించారు.

# పంపు హౌస్ డ్రైనేజీలో గుర్తుతెలియని మృతదేహం



విశాఖపట్నం ,సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్: విశాఖ నగరంలో కొన్ని ప్రాంతాల నుండి అండర్ గ్రౌండ్, ఓపెన్ డ్రైనేజ్ కాలువల ద్వారా వచ్చిన డ్రైనేజ్ వాటర్ ను శుద్ధి చేయు నిమిత్తం కాన్వెంట్ జంక్షన్ జీవీఎంసీ యు జి డి పంపు హౌస్ నుండి పైపుల ద్వారా చిలకల జంక్షన్ వద్ద గల 38 ఎం. ఎల్. డి. వద్దకు డ్రైనేజ్ వాటర్ ను పంపిస్తున్న సమయంలో పంపు హౌస్ డ్రైనేజ్ సొంపులో ఒక గుర్తు తెలియని మగ శవాన్ని గుర్తించినట్లు హార్బర్ పోలీస్ స్టేషన్ సిఐ సిహెచ్. సింహాద్రి నాయుడు తెలిపారు.ఈనెల ఎనిమిదో తేదీన సాయంత్రం 5.30 గంటల సమయంలోపోలీసులకు ఈ సమాచారం రావడం జరిగిందన్నారు. శవాన్ని బయటకు తీయగా శవం ఉబ్బిపోయి, శరీరం మీద ఎటువంటి గాయాలు లేకుండా, దుర్వాసన వస్తూ ఉందని చెప్పారు.మృతుడి వయసు సుమారు 35-40 సంవత్సరాలు కలిగి ఉన్నట్టు, మృతదేహం అండర్ గ్రౌండ్, ఓపెన్ డ్రైనేజ్ కాలువల ద్వారా కొట్టుకొని వచ్చి ఉండవచ్చునని సదరు పంపు హౌస్ ఇంచార్జీ అయిన పందిరి శివకుమార్ పేర్కొనడం జరిగిందన్నారు. ఆయన ఆ మృతదేహాన్ని గుర్తించిన వెంటనే హార్బర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడని తెలిపారు.వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని వెల్లడించారు.

మృతుడి వివరాలు..

మృతుని వయస్సు సుమారు 35-40 ఉంటుందన్నారు. శరీరం మీద నీలం రంగు ట్రాక్ ప్యాంట్ ఉన్నాయని చెప్పారు.పొడవు సుమారు 5'.5" ఉండవచ్చని పేర్కొన్నారు.జుట్టు నలుపు రంగు,శరీరం రంగు తెలుపు అని వెల్లడించారు.సదరు గుర్తు తెలియని మగ శవం యొక్క సమాచారం ఎవరికైనా తెలిస్తే సిఐ సిహెచ్ సింహాద్రి నాయుడు ఫోన్‌నెంబర్ :9440796013, రైటర్ కె.వి.ఆర్. సిహెచ్ మూర్తి ఫోన్ నెంబర్ :9949284808 లకు తెలియజేయాలని కోరారు.

# సారథి ప్రాజెక్ట్‌కు రంగం సిద్ధం



## విశాఖ నగరంలో ఏఐ ఆధారిత ట్రాఫిక్ మేనేజ్మెంట్ వ్యవస్థ (ఐ టీ ఏం ఎస్) ద్వారా ప్రత్యేక కార్యాచరణ

**విశాఖపట్నం, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పైలట్ ప్రాజెక్టుగా "ప్రాజెక్ట్ సారథి" అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా కృత్రిమ మేధ ఆధారిత సమగ్ర ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థను నగరంలో ఇప్పటికే ప్రవేశపెట్టినట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. బుధవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ చాంబర్లో ప్రాజెక్ట్ సారథి అమలు పై విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, ఇతర పోలీస్ అధికారులు, జీవీఎంసీ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమీక్షలో జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ ప్రాజెక్ట్ సారథి ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో విశాఖ నగరంలో అమలు జరుగునని, ప్రాజెక్టు సారథి అమలుకు సంబంధించిన దశలను కమిషనర్ వివరించారు. ప్రాజెక్టు సారధిలో మొదటి దశగా ఆవిష్కరణ పూర్తయిందని, రెండవ దశగా ఫీల్డ్ పైలట్ 6 సంస్థల ద్వారా విజయవంతంగా నిర్వహించబడిందని, మూడవ దశగా డీపీఆర్ సిద్ధం చేయడం జరుగుతున్నదని తెలిపారు. విశాఖ నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పార్లమెంటు సభ్యులు ఎం. భరత్ సూచనల మేరకు ఐటీఎంఎస్ పైలట్ ప్రాజెక్ట్ కింద 5 ప్రాంతాల్లో 5 సంస్థల ద్వారా అమలు చేయనున్నట్టు వివరించారు. బ్రిహస్పతి టెక్నాలజీస్, హైదరాబాద్ – సంపత్ వినాయక గుడి జంక్షన్ మెటా ఫ్యూషన్ టెక్నాలజీ, ఎన్ ఏ డీ – ఉర్వశి జంక్షన్, ద్వారకానగర్ ఆర్టీసీ కాంప్లెక్స్ డాటా కార్స్, బెంగళూరు –ఆర్ & బి జంక్షన్, పాస్‌పోర్ట్ ఆఫీస్ఎన్.ఇ.సి,ఎన్ ఏ డీ– గోపాలపట్నం పెట్రోల్ బంక్ జంక్షన్, సింహాచలం ఆర్టీసీ కాంప్లెక్స్సీఎంఎస్ కంప్యూటర్స్ లిమిటెడ్, ముంబై – ఎండాడ జంక్షన్, విమ్స్ హాస్పిటల్, ఓల్డ్ డైరీ ఫార్మ్ఈ ప్రాంతాల్లో ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ ఆర్ ఎస్) తో పాటు ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్(ఏ ఎన్ పీ ఆర్) రెడ్ లైట్ వైలేషన్ డిటెక్షన్(ఆర్ ఎల్ వీ డీ) వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. పూర్తిస్థాయిలో ఐ టీ ఏం ఎస్ అమలు చేస్తే నగరానికి గణనీయమైన సత్ఫలితాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. తదనంతరం కంపెనీల ప్రతినిధులు ప్రాజెక్ట్ సారథి ద్వారా నమోదైన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో నివేదికను అధికారులకు వివరించగా సదరు కంపెనీలు పొందుపరిచిన డీపిఆర్ ను క్షుణ్ణంగా పరిశీలించి ఐ టి ఎం ఎస్ ద్వారా మరింత కచ్చితంగా శాంతిభద్రతలను కాపాడుటకు ఉపయోగపడే కొన్ని అదనపు ఎలిమెంట్ విషయమై సూచిస్తూ, రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ టెండర్ ను పిలుచుటకు చర్యలు చేపట్టవలసిందిగా అధికారులకు, పోలీస్ కమిషనర్ ,జీవీఎంసీ కమిషనర్ సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో శాంతిభద్రతలు కాపాడేందుకు, వాహనాల పర్యవేక్షణకు ప్రాజెక్ట్ సారథి ఎంతో దోహదపడుతుందని అన్నారు. ప్రస్తుతం 5 ప్రాంతాల్లో 5 సంస్థలతో ప్రారంభించిన ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే దాన్ని నగరం అంతా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వచ్చే ఒక నెలపాటు వాహనాల నెంబర్ ప్లేట్ల గుర్తింపు, రెడ్ లైట్ ఉల్లంఘనలు తదితర వివరాలను సమీక్షించి, వచ్చిన ఫలితాల ఆధారంగా నగరం మొత్తం అమలు చేయడానికి ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి.వి. సత్యనారాయణ రాజు, చీఫ్ సిటీ ప్లానర్ ఏ. ప్రభాకర్ రావు, ట్రాఫిక్ అదనపు కమిషనర్ ఆఫ్ పోలీస్, ఇతర పోలీసులు, పలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏపీఈపీడీసీఎల్ సీవీవోగా రామకృష్ణ ప్రసాద్

## బాధ్యతల స్వీకరణ సందర్భంగా అభినందించిన అధికారులు



**విశాఖపట్నం, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ (సీవీవో)గా నియమితులైన రిటైర్డ్ ఎస్పీ కె.వి. రామకృష్ణ ప్రసాద్ గురువారం సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ఏపీఈపీడీసీఎల్ సీఎండి ఇమ్మడి పృథ్వీతేజ్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం విజిలెన్స్ విభాగంలో సీవీవోగా అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. గతంలో 2024 ఆగస్టు నుంచి 2025 జూలై 31 వరకు సీవీవోగా విధులు నిర్వహించిన కింజరాపు వెంకట రామకృష్ణ ప్రసాద్ ను, రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ఏడాది పాటు కాంట్రాక్టు పద్ధతిలో సేవలందించేందుకు ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# నగర పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచండి

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్:** ప్రజా ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని నగర పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3, 4 జోనల్ పరిధిలోని 19, 20, 30 వార్డులలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ ముందుగా 4వ జోన్ పరిధిలో 30వ వార్డులోని జగదాంబ జంక్షన్, లేపాక్షి, పూర్ణ మార్కెట్ తదితర ప్రాంతాలలో పర్యటిస్తూ శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు, పారిశుద్ధ్య కార్మికుల హాజరను ఫోన్ లో పరిశీలిస్తూ, వ్యర్థాలు చాలా చోట్ల కనిపిస్తు న్నాయని శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు, పారిశుధ్య సిబ్బంది విధులు పట్ల అలసత్వం వహించరాదని ఆదేశించారు. ప్రజారోగ్యపు అధికారులు, సిబ్బంధి ఉదయం 6 గంటల నుండి విధుల్లో ఉండేలా చర్యలు చేపట్టాలని అన్ని జోన్ల కమిషనర్లను వాకీ టాకీ ద్వారా ఆదేశించారు. వార్డులలో పర్యటిస్తూ పలువురు పారిశుధ్య కార్మికులను వారి విధులను, హాజరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం 3వ జోన్ పరిధిలో ఉషోదయ జంక్షన్ నుండి రామలక్ష్మి అపార్టుమెంట్ వరకు పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ డ్రోన్ పరిశీలన ద్వారా పరిశీలించగా వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ అధికంగా కనిపిస్తున్నాయని సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రామలక్ష్మి అపార్టుమెంట్ వద్ద రోడ్డును ఆక్రమించి కాయగూరల వ్యాపారం నిర్వహిస్తున్న దుకాణదారుని యొక్క కాయగూరల దుకాణాన్ని తొలగించేలా చర్యలు చేపట్టి వారి వ్యాపారానికి ఇబ్బంది లేకుండా ప్రతి జోన్లో వెండింగ్ జోన్లు ఏర్పాటు చేస్తున్నాం కాబట్టి వారికి ఒక



దుకాణాన్ని అక్కడ ఏర్పాటు అయ్యేలా చూడాలని కమిషనర్ జోనల్ కమిషనర్ కె. శివప్రసాద్ ను ఆదేశించారు. పారిశుద్ధ్య కార్మికులు చేసే పనిని ఎప్పటికప్పుడు ఫోటోలు తీసి తమ లాగిన్ లో ఉంచుకోవాలని కమిషనర్ శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులకు ఆదేశించారు. ఉషోదయ జంక్షన్ ఉన్న ఫ్రీ లెఫ్ట్ లలో బడ్డీలు ఆక్రమణలో ఉన్నాయని వెంటనే ఆ బడ్డీలను తొలగించి వారికి వెండింగ్ జోన్ లో అవకాశం కల్పించాలని, అలాగే జంక్షన్ లో వాహనాల రాకపోకలకు ఫ్రీ లెఫ్ట్ లలో 50 మీటర్ల వరకు ఆక్రమణలు లేకుండా చూడాలని నూతనంగా నిర్మిస్తున్న భవనాలదారులు నిర్మాణ సామాగ్రిని రోడ్డును ఆక్రమించి వేస్తున్న వాటిని గమనించి నిర్మాణల లోపల మాత్రమే సామాగ్రి ఉండాలని అసిస్టెంట్ సిటీ ప్లానర్ కు ఆదేశించాలని జోనల్ కమిషనర్ కు సూచించారు. నిత్యం అధికారులు వార్డుల్లో పర్యటిస్తూ పారిశుద్ధ్యం మెరుగుకు కృషి చేయాలని కమిషనరు ఆదేశించారు. ఈ పర్యటనలో ఏ.ఎమ్.ఓ.హెచ్ ఓ.బి.ప్రసాదరావు, శానిటరీ సూపర్ వైజర్ సత్యనారాయణ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి చేనేత రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వానపల్లి



ఆరిలోవ, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ : విశాఖ తూర్పు ప్రాంతానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు వానపల్లి ఈశ్వరరావుకు వైస్సార్సీపీ చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వానపల్లి మాట్లాడుతూ పార్టీకి నేను చేసిన సేవలను గుర్తించి ఎంతటి మంచి పదవిని అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా శాసన మండలి ప్రతిపక్షనేత బొత్స సత్యన్నారాయణ, రీజనల్ కోర్డినేటర్ కూరసాల కన్నబాబు, మాజీ మంత్రి గుడివాడ అమర్, శాసన మండలి సభ్యురాలు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, విశాఖ జిల్లా మాజీ రాష్ట్ర చైర్మన్, విశాఖజిల్లా అధ్యక్షులు కె. కె.రాజు , తూర్పు నియోజకవర్గం సమన్వయ కర్త మొల్లి అప్పారావు , విశాఖ జిల్లా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం పల్లి రాజుబాబు , జిల్లా పార్టీ ఆఫీస్ ఇంచార్జ్ రవిరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. నాకు జిల్లా బీసీ సెల్ కార్యదర్శిగా, జిల్లా వాణిద్య విభాగం అధ్యక్షుడుగా, ఇప్పుడు రాష్ట్ర స్థాయి పార్టీ పదవి కల్పించినందుకు పార్టీకి రుణపడి ఉంటానని అన్నారు. పార్టీ కి నిబద్దతో పనిచేస్తూ అన్ని వేళల పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# 27న జోన్ 5లో బహిరంగ వేలం

**విశాఖపట్నం, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 5వ జోన్ పరిధిలోని పలు దుకాణాలు, కళ్యాణ మండపాలు, రోడ్ సైడ్ మార్కెట్లకు ఈ నెల 27 ఉదయం 11 గంటలకు 5వ జోన్ (జ్ఞానా పురం) జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్టు జోనల్ కమిషనర్ బి.రాము గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. మహా విశాఖనగర పాలక సంస్థ, జ్ఞానాపురం, జోన్–5, పరిధిలోని 40 నుండి 63 వార్డులు పరిధిలో ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపములు, రోడ్డు సైడ్ మార్కెట్ల కు జ్ఞానాపురం నందు బహిరంగ వేలము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వార్డు నెం.60 గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం. 22,23,24,28, 46,47,55,57, అశోక్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణం నెంబర్ 1,2,3 మరియు ములగాడ షాపింగ్ కాంప్లెక్సు లో దుకాణము నెం.03 , సుబ్బలక్ష్మి నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం.2,9,13 షాప్ లకు, ప్రకాష్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం.05 లకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు మరియు వార్డు నెం 51 లోని మాధవ స్వామి కళ్యాణ మండపం నకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు, మార్కెట్లలో గుల్లలపాలెం దుకాణము, రోడ్ పక్కన మార్కెట్లకు (హాకర్ మండలం) ఒక సంవత్సరం కాల పరిమితి వరకు వేలం పాట జరుగునని 5వ జోన్ జోనల్ కమిషనర్ తెలిపారు. ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనేటప్పుడు వేలంపాటకు సంబంధించి ధరావత్తు మొత్తం డి.డి రూపంలో తీసుకురావాలని, ఎస్.సి రిజర్వుడు కేటగిరి వారు సంబంధిత కుల ధృవీకరణ పత్రం సమర్పించవలసి ఉంటుందని, వేలం పాటలో పాల్గొనే ప్రతి ఒక్కరు ఆధార్, పాన్ కార్డు కలిగి ఉండాలని, తదుపరి పూర్తి వివరణ కొరకు జోన్–5, జ్ఞానాపురం కార్యాలయము పని దినములలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు




## గ్రామ సచివాలయాలు తనిఖీ చేసిన ఎంపీడీవో



మక్కువ, సెప్టెంబర్ 11, (మేజర్ న్యూస్) : మక్కువ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ అర్జునరావు శుక్రవారం నాడు గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు శంబర, శీబిల్లిపెద్ద వలస గ్రామ సచివాలయాలను తనిఖీ చేసి సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. కౌసల్యం సర్వే మరియు ఈపిటిఏస్ డాక్యుమెంట్ అప్లోడింగ్ పై సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సర్వేలను నిర్దిష్ట సమయంలో త్వరతగతిని పూర్తి చేయాలని ఆదేశించారు. సిబ్బంది సమీపాలన పాటించి ,సచివాలయాల పరిధిలో ప్రజా సేవలకు అంతరాయం లేకుండా సేవలు అందించాలని ఈ సందర్భంగా ఆదేశించారు. అనంతరం నంద గ్రామపంచాయతీ పరిధిలోగల నంద , బొడ్డవలస, ఎన్కే గైసిల, ఊట గెడ్డ గిరిజన గ్రామాల్లో జరిగిన ఆది కర్మయోగి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అనగా దేవి సహిత జైగురుదత్త హెూమాలు

**శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు**
**భక్తులకు అన్నసమారాధన కార్యక్రమము**
**పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**




గరుగుబిల్లి, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురువారము శ్రీఅనగాదేవి సహిత జై గురుదత్త హెూమములు ఘనంగా జరిగాయి.ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, కాకడహారతి, తదితర పూజ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా శ్రీశిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త,అసంఖ్యాక దేవాల యాల ప్రతిష్ఠాపకులు ఎస్వివిఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హెూమములను నిర్వ హించారు.అదే విధముగా ఈహెూమా ములు చేయించు కోవడం వల్ల ఈతి బాధలు తొల గడంతో పాటు మన సులో కోరిన కోర్కెలు నెరవేరుతాయని తెలిపారు. ఆలయ అర్చకులు చే శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హెూమములను నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలి పారు.ఈహెూమంలో కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు దీక్ష వస్త్రములను కమిటీ సభ్యులు అందజేశారు.అలాగే దాతలచే అన్నదానం కార్యక్రమంను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. పూజా కార్యక్రమాల్లో శ్రీకాకుళం, పాలకొండ, వీరఘట్టం, పార్వతీపురం తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. ఈమేరకు పూజా కార్య క్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదములను అందజేయడం జరి గిందని తెలిపారు.అదే విధంగా పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్య క్రమం నిర్వహించారు.

# నాటు సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

## – జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత




పార్వతీపురం, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ : నవోదయ 2.0 కింద నాటు సారా రహిత జిల్లాగా పార్వతీపురంను తీర్చిదిద్దాలని జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత తెలిపారు. సంబంధిత అధికారుల సమష్టి కృషితోనే అది సాధ్యమౌతుందని అన్నారు. జిల్లాకు సమీపంలో ఒడిశా సరిహద్దు ప్రాంతాలు ఉన్నందున అంతర్ రాష్ట్ర తనిఖీలను మరింత విస్తృతం చేయాలని అన్నారు. నాటు సారా తయారీ, విక్రయాలపై పీడీ యాక్టు పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. ప్రతీ నెలా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. నవోదయం 2.0 తో నాటు సారా తయారీదారుల్లో మార్పు రావాలని, శాశ్వతంగా వారిలో పరివర్తన వచ్చేలా ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి డీఆర్డిఏ ద్వారా చేయూతను అందించడం ద్వారా వారిలో మార్పు వస్తుందని తెలిపారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖాధికారులతో నవోదయ 2.0 కార్యక్రమంపై జిల్లా సమన్వయ సమావేశం డీఆర్ఓ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశంలో ఎక్సైజ్ అండ్ ప్రోహిబీషన్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పి.రామచంద్రరావు మాట్లాడుతూ జిల్లాలో 137 గ్రామాలను ఏ,బి,సి గ్రామాలుగా వర్గీకరించి, సదరు గ్రామాలకు దత్తత అధికారులను నియమించడం జరిగిందని అన్నారు.

నాటు సారా సంబంధిత పిర్యాదులు కోసం టోల్ ఫ్రీ నెంబర్ 14405 పై విస్తృత ప్రచారం చేస్తున్నామన్నారు. గోడ పత్రికలు, కరపత్రాలు, ప్రచార రథం ద్వారా నవోదయ 2.0పై పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నామని, తద్వారా వారిలో చైతన్యం వచ్చినట్లు పేర్కొన్నారు. పోలీస్ శాఖ సహకారంతో అంతరాష్ట్ర దాడులు నిర్వహిస్తున్నామని, గత 4 మాసాల్లో 227 కేసులు పెట్టి, 337 మందిని అరెస్ట్ చేశామన్నారు. 9,090 లీటర్ల నాటుసారాను, 35,740 లీ. పులియబెట్టిన నల్లబెల్లాన్ని ధ్వంసం చేసినట్లు చెప్పారు. 38 వాహనాలను సీజ్ చేశామని, ఆర్.కె.బట్టివలస, జగన్నాథపురం, కృష్ణపల్లి, విక్రంపురం వద్ద చెక్ పోస్టుల ద్వారా విస్తృత తనిఖీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాడులు, తనిఖీల నేపథ్యంలో చాలావరకు నాటు సారా అరికట్టామని, పూర్తిగా నివారించేందుకు కృషి చేస్తామని ఆయన వివరించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.శ్రీనాథుడు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్.కృష్ణవేణి అధికారి, అసిస్టెంట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఎక్సైజ్ ఇనస్పెక్టర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కురుపాం ప్రోహబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌ను పరిశీలించిన అసిస్టెంట్ కమిషనర్ రామచంద్రరావు



గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 11 (మేజర్ న్యూస్) : నాటు సారా కేసులను నమోదు చేసిన వారిపై పిడి యాక్ట్ కేసులను నమోదు చేయాలని ఉమ్మడి విజయనగరం జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పి. రామచంద్రరావు ఆదేశించారు. గురువారం ఆయన కురుపాం ఎక్సైజ్ సర్కిల్ ను ఆకస్మిక తనిఖీలో భాగంగా సందర్శించి స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించి సలహాలు సూచనలు చేశారు. అనంతరం ఆయన కురుపాం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మరియు సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేసే పలు సూచనలు చేశారు.కురుపాం ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్ పరిధిలో పెండింగ్ కేసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాటు సారా తయారీ కేంద్రాలు, వాటి తయారీ దారుల వివరాలపై ఆరా తీసి ఎక్కువ సారా కేసులు నమోదు అయిన వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించాలని, ఆంధ్ర ఒడిస్సా బోర్డర్ లో రాత్రి పూట పహారా కాసి నాటు సారాయి రవాణాను అడ్డుకట్ట వేయాలని, ఒడిస్సా ఎక్సైజ్ అధికారులు తో సంప్రదించి బోర్డర్ లో నాటు సారాయి తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించాలన్నారు. అలాగే నాటు సారాయి రహిత గ్రామాలుగా ప్రకటించిన ప్రాంతాలలో ఎవరైనా నాటు సారాయి తిరిగి అమ్మితే వారిపై కఠిన చర్యలను తీసుకోవాలని సూచించారు. ఈయన వెంట ఎక్సైజ్ ఎస్.ఐ. జే.రాజ శేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 11 (మేజర్ న్యూస్) : రాష్ట్రంలోనూ, కురుపాం నియోజకవర్గంలోనూ ఎరువులు కొరత లేదని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి స్పష్టం చేశారు. గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని రాజకీయ రంగంలోకి లాగి, రైతుల పేరుతో నాటకాలు ఆడటమే వైసీపీ పద్ధతని అన్నారు. ఫేక్ ప్రచారాలు కుట్రలతో మోసం చేసే ప్రయత్నం చేస్తూ, గత ఐదేళ్ల రైతుల కష్టాలను పట్టించుకోని జగన్ ఇప్పుడు రైతుల పేరు చెప్పడం డ్రామా తప్ప మరొకటి కాదన్నారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ కోసం మొత్తం 6.91 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపు జరిగిందనీ, ఇప్పటివరకు రైతులు 6.11 లక్షల మెట్రిక్ టన్నులు వినియోగించారన్నారు. గత ఏడాది సెప్టెంబర్ 10 వరకు 5.6 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేయగా, ఈ ఏడాది అదనంగా 1.04 లక్షల మెట్రిక్ టన్నులు ఎక్కువగా రైతులు కొనుగోలు చేశారనీ,యూరియాతో పాటు డిఏపి మరియు ఇతర ఎరువులు కూడా 20% అధికముగా రైతులు కొనుగోలు చేశారన్నారు. ప్రస్తుతం 80,503 మెట్రిక్ టన్నులు స్టాక్ లో ఉన్నాయని, త్వరలోనే మరో 30 వేల మెట్రిక్ టన్నులు చేరతాయన్నారు. దేశీయ ఉత్పత్తి నుంచి మన రాష్ట్రానికి కేటాయించిన 80 వేల మెట్రిక్ టన్నులలో 12 వేల మెట్రిక్ టన్నులు చేరాయని, మిగతావి కూడా రాబోయే రోజుల్లో వస్తాయన్నారు. అలాగే రబీ సీజన్ కోసం 9.38 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా ప్రభుత్వం సిద్ధం చేస్తుంది అన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం ప్రతి దశలో రైతులకు అండగా నిలబడి, ఎరువుల లభ్యతను పర్యవేక్షిస్తూ, సకాలంలో సరఫరా చేయడానికి కట్టుబడి ఉందని తెలిపారు.

# సేంద్రియ ఎరువులను వాడాలి



సీతంపేట సెప్టెంబర్ 11మేజర్ న్యూస్ : వ్యవసాయానికి యూరియా కన్నా సేంద్రియ ఎరువులు వాడడం ఉత్తమమని ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. గురువారం ఆయన సోమగండి గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది ప్రోగ్రాంను పరిశీలించారు. ఈ సందర్భంగా హాజరైన రైతులకు యూరియాతోపాటు సేంద్రీయ ఎరువులను వాడాలని పీవో సూచించారు. సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేయడం వలన నాణ్యతతో పాటు అధిక దిగుబడి వస్తుందని అన్నారు. యూరియాను అవసరమైనంత మేరకు మాత్రమే వాడాలని సూచించారు. అనంతరం సోమగండిలో ఉన్న అంగన్వాడి సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలు తో ముచ్చటించారు. విద్యార్థుల యొక్క ఎత్తు, బరువులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు అవసరమయ్యే పోషకాహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీతంపేట మండల ప్రత్యేకాధికారి, ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు, మండల తహసిల్దార్ శ్రీకన్య, మండల వ్యవసాయ శాఖ అధికారి వాహిని, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు



నెల్లిమర్ల, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ : రైతులు ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు పొందొచ్చని ఉద్యాన అధికారి డి జ్యోత్స్న రాణి చెప్పారు. మండలంలోని కొండవెలగాడ గ్రామంలో ఉద్యాన శాఖ, రాధికా ఆయిల్ పామ్ కంపెనీ పంట సాగుపై రైతులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జ్యోత్స్న రాణి మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించొచ్చని చెప్పారు. ఆయిల్ పామ్ సాగుకి అంతర పంటల నిర్వహణకు ఒక హెక్టార్ కి రూ.10500 ఉద్యానశాఖ రాయితీ అందజేస్తుందని చెప్పారు. ఆయిల్ పామ్ తోటల్లో అంతరపంటగా కోకో సాగుచేస్తే హెక్టర్ కి రూ.30 వేలు అందజేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ యామిని, రాధికా కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ కల్యాణ్ పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించాలి



నెల్లిమర్ల, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ : విద్యాశాఖలో కీలకంగా పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించాలని స్టేట్ జెఎసి సభ్యులు ఆరికతోట రామకృష్ణ, లెంక సంతోష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు భోగాపురం మండలం ముంజేరులో ఎమ్మెల్యే లోకం నాగ మాధవికి గురువారం వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ మండల విద్యాశాఖ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, భవిత కేంద్రాలు, కెజిబివిలలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 25 వేలమంది ఉద్యోగులు పని చేస్తున్నారని తెలిపారు. వీరంతా సకాలంలో జీతాలందక అవస్థలు పడుతున్నారని చెప్పారు. గతంలో ప్రతి ఏడాది ఒకే బడ్జెట్ కేటాయించడం వల్ల సమగ్ర శిక్ష ఉద్యోగులకు ప్రతి నెలా జీతాలు సక్రమంగా అందేవని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ అదే విధానాన్ని ప్రవేశపెట్టి ప్రతి నెలా 1వ తేదీ జీతాలు సక్రమంగా అందేలా చర్య తీసుకోవాలని కోరారు. అలాగే సమగ్ర శిక్ష ఉద్యోగులకు తక్షణమే జీతాలు పెంపుదల చేయాలన్నారు హెచ్ ఆర్ పాలసీ, ఎంటిఎస్ వర్తింపజేయాలని కోరారు.

## స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంకల్ప అవగాహన సదస్సులు



మెరకముడిదాం సెప్టెంబరు 12 మేజర్ న్యూస్ : స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న మిషన్ శక్తి, మిషన్ వాత్సల్యా ల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షకురాలు తాడ్డి. శ్రీదేవి అన్నారు. గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పది రోజుల సంకల్పంలో భాగంగా బైరిపురం జెడ్.పి.హెచ్ స్కూల్లో సంకల్ప అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ బాల్యవివాహాలు ఎన్నో అనర్థాలకు దారి చేస్తాయని ఆమె అన్నారు. అలాగే సఖి, యువ, కిషోర్ బాలికల గ్రూపులకు గుడ్ టచ్, బాడ్ టచ్, మిషన్ వాత్సల్య మిషన్ శక్తి పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌కె బి.రాములమ్మ, అంగన్‌వాడీ టీచర్స్ ఎస్.రాధ, ఆర్ సుజాత, ఎం.కృష్ణవేణి, బి.గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పలుపత్ర ద్రావణంతో అధిక పంట దిగుబడి



బాడంగి, సెప్టెంబర్ 11 (మేజర్ న్యూస్) : పంట పొలాల్లో పలుపత్ర ద్రావణం వినియోగం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతోనే అధిక దిగుబడిని సాధించవచ్చునని ఎల్. వన్. పి. సూర్యలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె ఆధ్వర్యంలో బొబ్బిలి మండలంలోని గొల్లపల్లి యూనిట్ పరిధిలో గల, గొల్లపల్లి గ్రామం లో ఆమె రైతులతో కలిసి పలుపత్ర ద్రావణం తయారీపై అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా గ్రామంలో 200 లీటర్ల పలుపత్ర ద్రావణాన్ని రైతుల సమక్షంలో తయారు చేసి, దాని వినియోగ విధానాన్ని ఆమె వివరించారు.పలుపత్ర ద్రావణం వినియోగం వల్ల కలిగే లాభాలు పంటలకు కావలసిన పోష్టికాంశాలు సమృద్ధిగా లభిస్తాయి.రసాయన ఎరువులు, కీటకనాశనాలపై ఆధారపడకుండానే ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తి సాధ్యమవుతుంది.వ్యాధుల నిరోధక శక్తి పెరుగుతుంది.నేల సారాన్ని కాపాడుతూ భవిష్యత్ పంటలకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి లభిస్తుందని ఐసిఆర్‌పి రాధ రైతులకు అవగాహన కల్పించా ఈ కార్యక్రమంలో వారి తో పాటు రైతులు వంజరపు అప్పారావు కోట సత్య రావు పాలవలస గోపాలం పిరిడి రమణ మహిళా రైతులు ఐసిర్‌పి వంజరపు రాధ, సత్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్‌తో

## సమావేశమైన ఎమ్మెల్యే బేబీనాయన



బొబ్బిలి, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ : బొబ్బిలి నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలపై ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) విజయనగరం జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ని కలిసి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా గతంలో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన పలు అంశాలను గురించి కూడా ఇరువురు చర్చించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వెంట టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, బొబ్బిలి నియోజకవర్గ టీడీపీ నాయకులు ఉన్నారు.

## పలుపత్ర ఉండగా రసయనాలు దండుగ

– ఏడి మధుసూదనరావు



బొబ్బిలి, సెప్టెంబర్11: మేజర్ న్యూస్ : బొబ్బిలి మండలం జగన్నాథ పురం గ్రామంలో డివిజనల్ ఏడీ మధుసూదనరావు ఆధ్వర్యంలో 600 లీటర్ల పలు పత్ర ద్రావణం తయారు చేయడం వాటి ఉపయోగాలు మాస్టర్ ట్రయినర్ శ్రీను చేసి చూపించారు. రసయనాలు లేని ఆహారం తినడం వలన ఆరోగ్యం బాగుంటుందని అగ్రికల్చర్ అసిస్టెంట్ స్వర్ణ చెప్పడం ప్రకృతి వ్యవసాయ కషాయాల గురించి ఉరిటి శంకర్రావు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి సూర్యలక్ష్మిలు. రైతులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జెవివి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



విజయనగరం, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ : ఈ నెల 13,14 తేదీల్లో విజయనగరం జిల్లా కేంద్రంలో జరగనున్న జన విజ్ఞాన వేదిక 18 వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు డా.ఎంవి ఎన్ వెంకటరావు, నాయకులు వి.రాజ్ గోపాల్,చీకటి.దివాకర్, జి. నిర్మలలు పిలుపునిచ్చారు. స్థానిక జెడ్పీ మినిస్టీరియల్ భవనంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1987 నుంచి నేటి వరకు విద్య,ఆరోగ్యం,పర్యావరణం, మహిళాసాధికారిత, యువతకు ఉపాధిపై అవగాహన కల్పించడం కోసం జెవివి పని చేస్తుందన్నారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం పెంచడమే లక్ష్యంగా చేసుకుని జె వి వి కృషి చేసిందన్నారు. ఇదే దృక్పథం తో దేశంలో పని చేస్తున్న సంస్థలతో కలిసి పని చేయడం జరుగుతుందన్నారు. మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా,రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా శాస్త్రీయ దృక్పథం ,ఆలోచన లక్ష్యంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే విధంగా జెవివి పని చేస్తుందన్నారు. ఇటువంటి జెవివి రాష్ట్ర మహాసభలు మన విజయనగరం లో 13,14 తేదీల్లో జెడ్పీ సమావేశ మందిరంలో జరుగుతున్నాయన్నారు. రెండు రోజుల మహాసభకు మేధావులు, మాజీఎమ్మెల్సీలు హాజరవుతున్నారన్నారు. నేడు ప్రపంచ శాంతి, అభివృద్ధి, పర్యావరణం, దేశంలో అనేక సమస్యలు ఉన్నాయి, వాటి పరిష్కారమార్గాలపై మహాసభల్లో చర్చ జరుగుతుందన్నారు. మహాసభలకు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు,జిల్లా కలెక్టర్ అంబేద్కర్,ఎమ్మెల్యే అతిథి విజయలక్ష్మి గజపతిరాజు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎఐ పి ఎస్ ఎన్ జాతీయ కార్యదర్శి ఆశామిశ్రా, ప్రధాన వక్తగా ప్రొ. నాగేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు డా. గేయానంద్, చెకుముకి పత్రిక పూర్వ సంపాదకులు ప్రొ.ఏ.రామచంద్రయ్య, పూర్వపు ఎం. ఎల్.సి. శ్రీ వి. బాలసుబ్రహ్మణ్యం ప్రారంభ సభకు 13వ తేదీన హాజరవుతు న్నారన్నారు. సమాజ హితం కోరే మేధావులు,విద్యా వంతులు హాజరు కావాలని కోరారు. 13 తేదీన రాష్ట్ర సమగ్రాభివృద్ధి పై మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు ప్రసంగించనున్నారని తెలిపారు. 14 వ తేదీన ఉదయం మాజీ ఎమ్మెల్సీ ఎం వి ఎస్ శర్మ పర్యావరణంపై ప్రసంగిస్తారని తెలిపారు. మహాసభకు రాబోయే రెండేళ్ల పాటు చేయబోయే కార్యక్రమాలు,కార్యాచరణ ప్రణాళికలు రూపొందించనున్నమని తెలిపారు. 14 తేదీన ఉదయం ఆరు గంటలకు మయూరి హెూటల్ నుంచి బాలాజీ జంక్షన్ ,కోట మీదుగా గురజాడ నివాసం,మ్యూజిక్ కాలేజీ వరకు సైన్స్ వాక్ ఉంటుందన్నారు. మహాసభలను, సైన్స్ వాక్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సైన్స్ వాక్ లో గురజాడ ఇంటిని కాపాడాలని, సాంస్కృతిక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని, గురజాడ జయంతి రాష్ట్ర ఉత్సవాలుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ వాక్ జరుగుతుందన్నారు. మహాసభలకు,సైన్స్ వాక్ జరుగుతుందని మేధావులు, విద్యావేత్తలు, విద్యార్థులు, జిల్లా ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మహాసభ గోడ పత్రికను ఆవిష్కరించారు.

## గర్భాం క్లస్టర్‌లో విద్యా సంవత్సర క్యాలెండర్‌ల పంపిణీ



మెరకముడిదాం, సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ : మండలంలో గల గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్లస్టర్ పరిధిలో ఉన్న ప్రాథమిక, ప్రాథమికో న్నత, ఉన్నత పాఠశాలలు మరియు ఏపీ మోడల్ స్కూల్లో గురువారం 2025 -26 విద్యా సంవత్సరానికి గాను అకడమిక్ క్యాలెండర్ల పంపిణీ జరిగింది. సిఆర్ఎంటిలు ఈ క్యాలెండర్ల ను ప్రతి పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సూర్యనారాయణ, సిఆర్ఎంటిలు రాజి నాయుడు, స్వప్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పంటలకు సర్వరోగ నివారిణి పత్ర ద్రావని : డీపీఎం స్వామి నాయుడు



**పూసపాటిరేగ, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** పంటల సాగు విషయంలో క్రిమిసంహారక మందులను నియంత్రించి వివిధ పత్ర ద్రావణాలతో పిచ్చకారి చేస్తే పంట దిగుబడులతోపాటు సాగు ఖర్చులను కూడా ఆదా చేయవచ్చునని ప్రకృతి వ్యవసాయ జిల్లా కార్యక్రమ అదనపు అధికారి స్వామి నాయుడు పేర్కొన్నారు. మండలంలోని ఎరుకొండ గ్రామంలో రైతుల సేద్య క్షేత్రాలలో వివిధ పత్రాలతో ద్రావణాలను తయారు చేసే విధానాన్ని రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వము ప్రకృతి సేద్య విధానానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. క్రిమిసంహారక మందుల వినియోగం వలన పెట్టుబడి వ్యయం పెరగడమే కాకుండా దిగుబడులు కూడా తగ్గిపోతున్న విషయాన్ని ఈ సందర్భంగా రైతులకు గుర్తు చేశారు. ప్రకృతి సేద్యం లో వివిధ పత్రాలతో తయారు చేయడం వలన పెట్టుబడి దెయ్యం తగ్గడంతో పాటు ఆరోగ్యవంతమైన పంటలను పండించవచ్చునన్న ఆశాభావాన్ని స్వామి నాయుడు వ్యక్తం చేశారు. ఎకరాకు 10 లీటర్ల పత్ర పిచికారి చేస్తే కలిగే ప్రయోజనాలను ఈ సందర్భంగా రైతులకు వివరించారు. డ్రోన్ ద్వారా పిచికారి చేసే విధానాన్ని రైతులకు ఈ సందర్భంగా అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని నీలిమా కూడా పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఐటిఐ కాలేజ్ స్థలంలో రిసార్టు పెడతామంటే చూస్తూ ఊరుకోం

## విద్యార్థులను ఐక్యం చేసి ప్రత్యక్ష ఆందోళన చేపడతాం : అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్

**బొబ్బిలి, సెప్టెంబర్ 11: మేజర్ న్యూస్ :** బొబ్బిలిపట్నంలో ఉన్న ప్రభుత్వ ఐటిఐ కాలేజ్ కు సంబంధించిన స్థలంలో రిసార్ట్, రెస్టారెంట్లు కడతామంటే అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ చూస్తూ ఊరుకోబోదని విద్యార్థులను ఐక్యం చేసి భవిష్యత్తులో ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి బి.శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గతంలో గెస్ట్ హౌస్ కాలనీ వద్ద ఉన్న ప్రభుత్వ ఐటిఐ స్థలాన్ని కొంతమేరకు వీణల తయారీ కేంద్రానికి ఇవ్వడం జరిగిందని అన్నారు. కొంతకాలం తర్వాత వీణలు తయారు చేసే కేంద్రం మూసి వేయడం జరిగింది. అదే స్థలాన్ని బిజెపికి చెందిన ఒక ముఖ్య నాయకుడు ప్రభుత్వం నుండి లీజు పేరుతో 20 సంవత్సరాలు లీజుకు తీసుకున్నానని. చెప్పుకుంటూ ఏదైతే వీణలకు సంబంధించిన స్థలంలో ఉన్నటువంటి చెట్లను ఎటువంటి అనుమతులు లేకుండా జెసిబిలతో తొలగించడం జరిగింది. దీనిని ఏఐఎస్ఎఫ్‌గా తీవ్రంగా ఖండిస్తున్నాం. మొదట్నుంచి ప్రభుత్వ ఐటిఐకు సంబంధించిన స్థలం అది. ఆ స్థలం విద్యార్థులకు ఉపయోగించాలి తప్ప.



రెస్టారెంట్లకు హొటళ్లకు కాదు. ఈ విషయాన్ని అధికారులు తక్షణమే సమగ్ర దర్యాప్తు జరిపి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని ఇటువంటి అనుమతులు లేకుండా చెట్లను నరికిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు రోహిత్. నాని. కార్తీక్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబిటీ టెస్ట్ మినహా ఇంపు ఇవ్వాలి




**మెరకముడిదాం సెప్టెంబర్ 12 మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులకు ఉపాధ్యాయులకు టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ నుండి మినహాయింపు ఇవ్వాలని రాష్ట్ర పిఆర్టియు అసోసియేట్ ప్రెసిడెంట్ ఆల్తి .రాంబాబు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్భాం ను సందర్శించిన నేపథ్యంలో ఆల్తి రాంబాబు ఈ ప్రకటన చేశారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, అదేవిధంగా విద్యాసక్తి ప్రోగ్రాం నిర్బంధంగా అమలు చేయడం నిలుపుదల చేసి ఆప్షనల్ గా అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని, ఓడి అప్లై చేసినప్పుడు ఓటీపీ రాకపోవడంపై తగు చర్యలు తీసుకోవాలన్నారు.భాషా పండితులకు వెంటనే ప్రమోషన్స్ ఇచ్చి సరెండర్ లీవ్స్ ఎన్కాష్మెంట్ వెంటనే జరిపించాలని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్ ను ఇవ్వాలని, అలాగే యాప్స్ భారం తగ్గించి ఉన్నత పాఠశాలలకు డిజిటల్ ఆపరేటర్లు ఇవ్వాలని కోరుతూ, ప్రాథమిక ఉన్నత పాఠశాలలకు పి ఈ టి లు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. పాఠశాలల సందర్శనలో బాగంగా గురువారం ఏపీ మోడల్ స్కూల్ గర్భాం మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెరకముడిదాం ను సందర్శించడమైనది. ఈయనతో పాటు ఆల్తి. శ్రీహరి రావు. మంత్రి శ్రీనివాసరావు .వై శ్రీనివాసరావు. ఏ సత్యనారాయణ, ఎన్. సన్యాసినాయుడు పాల్గొనడం జరిగింది.

# డ్రగ్స్‌కు బానిసై కుటుంబాలను నాశనం చేసుకోవద్దు

**– బొబ్బిలి రూరల్ సీఐ కె.నారాయణరావు**

**రామభద్రపురం, సెప్టెంబరు 11 (మేజర్. న్యూస్) :** యువత డ్రగ్స్కు బానిసై కుటుంబాలు నాశనం చేసుకోవద్దని బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.నారాయణరావు కోరారు. మండల సరిధిలోని రొంపల్లి హైస్కూల్లో విద్యార్థులతో సంకల్పం కార్యక్రమంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసైతే బంగారు భవిష్యత్తు పాడవుతుందని తెలిపారు. ఈ డ్రగ్స్ వి నియోగం వల్ల ఆర్థికంగా, శారీరకంగా, సామాజికంగా నష్టపోతారన్నారు. జిల్లాలో ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు ఇప్పటివరకు సంకల్పం కార్యక్రమంపై రెండు లక్షల మందికి అవగాహన కల్పించామన్నారు. సబ్ ఇన్స్పెక్టర్ వెలమల ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్స్కు దూరంగా ఉండాలని సూచించారు. అశ్లీల వీడియోలు చూసి నేరాలకు పాల్పడవద్దని అన్నారు. ఈ వీడియోలు చూడడం వల్ల ఎంతో ప్రమాదమని తెలిపారు. క్రమశిక్షణతో విద్య



నేర్చుకొని ప్రణాళికాబద్ధంగా చదివి మంచి ఉద్యోగాలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఏపీడీ. రాజా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆక్రమణల తొలగింపు



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 11 : మేజర్ న్యూస్ :** నగరంలో జిల్లా సర్వజన ఆసుపత్రి ప్రాంతంలో ఉన్న ఆక్రమణలు, తాత్కాలిక నిర్మాణాలను నగరపాలక సంస్థ ప్రణాళిక అధికారులు, సిబ్బంది తొలగించారు. గత కొద్దిరోజులుగా ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి స్వచ్ఛందంగా తరలి వెళ్లాలని సూచించినప్పటికీ కొంతమంది నిర్లక్ష్యంగా అక్కడే ఉంటూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంతో గురువారం ప్రణాళిక సిబ్బంది రంగంలోకి దిగారు. కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాల మేరకు అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి ఆక్రమణలు తొలగించారు. పోలీస్ బ్యారెక్స్ గేట్ నుంచి గ్యాస్ గుడౌన్ వరకు ఈ మేరకు తరలింపు ప్రక్రియ కొనసాగింది. ఇరువైపులా ఉన్న ఆటో స్టాండ్ ను నిర్దేశిత ప్రాంతంలో మాత్రమే ఆటోలో నిలుపుకునే విధంగా చూడాలని అసిస్టెంట్ సిటీ ప్లానర్ రమణమూర్తి ఈ మేరకు ఆటో డ్రైవర్లకు సూచించారు.

## నేపాల్‌లో తెలుగు బాధితులకు ధైర్యాన్ని నింపిన మంత్రి లోకేష్



**చీపురుపల్లి సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ :** నేపాల్ అల్లర్లలో చిక్కుకు పోయి ప్రాణాలు కాపాడమని ఆర్తనాదాలు చేస్తున్న తెలుగు బాధితులకు నేనున్నానని ధైర్యం చెప్పిన మంత్రి నారా లోకేష్ ఆపద్బాంధవుడని చీపురుపల్లి శాసన సభ్యులు, పొలిట్ బ్యూరో సభ్యులు, కిమిడి కళా వెంకటరావు కితాబిచ్చారు. ఈ మేరకు ఆయన పత్రికలకు గురువారం ప్రకటన విడుదల చేశారు. నేపాల్‌లో తెలుగు వారిని రక్షించేందుకు అనంతపురం సభకు హాజరు కాకుండా సచివాలయంకు వెళ్లి అధికారులను పిలిపించుకుని బాధితులను రక్షించే కార్యక్రమం చేపట్టడం మానవత్వానికి నిలువుటద్దమని అన్నారు. రాష్ట్రనికి చెందిన వివిధ ప్రాంతాలవారు వినోదం కోసం వెళ్ళారాని ప్రతికూల పరిస్థితులు ఎదురవ్వడంతో భయాందోళను చెందారని తెలిపారు. వారి ఆర్తనాదాలు విన్న లోకేష్ స్పందించి ప్రాణాప్రాయం నుంచి తప్పించి వారిని క్షేమంగా వారి వారి కుటుంబాలకు అప్పగించే చర్యలు చేపడుతున్నారని కళా తెలిపారు. అనంతపురం లో నిర్వహించిన సభకు లక్షలాది మంది హాజరయ్యారని అటువంటి సభకన్నా ఆపదలో ఉన్నవారిని రక్షించడమే ముఖ్యమని భావించిన లోకేష్‌ను ఆయన అభినదించారు.

## విధ్యలో వైజ్ఞానిక దృక్పథంతోనే నూతన ఆవిష్కరణలు

**కె.విజయగౌరి, యుటిఎఫ్ రాష్ట్ర నాయులు**




**బొబ్బిలి, సెప్టెంబర్ 11: మేజర్ న్యూస్ :** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బొబ్బిలిలో ఎస్ఎస్ఎస్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో విద్యార్థులతో శాస్త్రీయ దృక్పథం విద్యార్థుల పాత్ర అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ లో జిల్లా గౌరవ అధ్యక్షులు కె.శివానంద్, ఉపాధ్యక్షులు పి.సత్యంనాయుడు, రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల ఆలోచన ప్రతి అంశంపై ప్రశ్నించే విధంగా, తర్కించే విధంగా, మూఢనమ్మకాలను దూరం చేసే విధంగా కుటుంబంలో, గ్రామాల్లో, స్నేహితులలో ఉండాలన్నారు. నూతన ఆవిష్కరణలకు ప్రేరేపించే విధంగా నిరంతరం అధ్యయనం లో ఉండాలని అన్నారు. జన విజ్ఞాన వేదిక ప్రజలు కోసం సైన్స్,దేశం కోసం సైన్స్ అనే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. సెప్టంబరు13,14 తేదీలలో విజయనగరంలో జరుగుతున్న రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సెమినార్ లో పాల్గొన్న విద్యార్థులు తమ అభిప్రాయాలను తెలియచేసారు.

# దసరా సెలవులు మార్పు చేయాలి

**ఎమ్మెల్యే మాధవికి వినతి పత్రం అందించిన అపుస్మా ప్రతినిధులు**



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** దసరా సెలవుల తేదీలను మార్పు చేయాలని అపుస్మా జిల్లా కార్యదర్శి చందక రమేష్, నెల్లిమర్ల నియోజకవర్గ అధ్యక్షులు వసాది సూరిబాబు కోరారు. ముంజేరులో ఎమ్మెల్యే లోకం నాగ మాధవికి గురువారం వినతిపత్రం అందించారు. ప్రభుత్వం ఈనెల 24 నుంచి అక్టోబర్ 2 నుంచి దసరా సెలవులు ప్రకటించిందని అయితే ఉత్తరాంధ్ర కల్పవల్లి పైడితల్లిమమ్మ పండగ 6న ఉన్న నేపథ్యంలో సెలవులు ఈనెల 28 నుంచి అక్టోబర్ 8వరకూ మార్పు చేయడానికి ప్రభుత్వానికి విన్నవించాలని ఎమ్మెల్యేకి విన్నవించారు.ఎమ్మెల్యే వెంటనే స్పందించి విద్యాశాఖ అధికారులతో ఫోన్ లో సంప్రదించారు. స్పందించిన డిఇఓ విద్యాశాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళతామని చెప్పారు. అలాగే జిల్లా వ్యాప్తంగా పండగ సెలవులు ప్రతి ఏడాది అధికారికంగా వచ్చేలా కృషి చేస్తానని మాట ఇచ్చారు. కార్యక్రమంలో ప్రయివేటు పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## సంకల్పం తోడుగా.. యువతకు అండదండగా..



**భోగాపురం, సెప్టెంబరు 12: మేజర్ న్యూస్ :** బాల్యవివాహాలు ఎన్నో అనర్థాలకు మూలమని, ఇంకా మారుమూల ప్రాంతాల్లో ఈ పరిస్థితి చోటు చేసుకుందంటే సమాజం సైతం సిగ్గుపడాల్సిన పరిస్థితి వస్తుందని సిడిపిఓ వై. లావణ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో శ్రీ కొమ్మూరు అప్పలదొర మెమోరియల్ కళాశాలలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న మిషన్ శక్తి, మిషిన్ వాత్సల్య పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని విధాలుగా చట్టాలు తీసుకొస్తున్నప్పటికీ ఇంకా పాతకాలంనాటి ఆచారాలతోటే సమాజంలో కొందరు తలవొంపులు తెచ్చేలా చేయడం దౌర్భాగ్య పరిస్థితని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సఖి, యువ, కిషోర్ బాలికల గ్రూపులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో శివశంకర్, సూపర్వైజర్లు సత్యవేణి, శ్రీదేవి అంగన్వాడి కార్యకర్తలు రవణమ్మ, తులసి, అనురాధ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయనివారికి నోటీసులు

**- హౌసింగ్ ఏఈ మత్స వెంకటేష్**



**రామభద్రపురం, సెప్టెంబరు 11 (మేజర్ న్యూస్) :** మండలంలో వివిధ గ్రామాల్లో పక్కా గృహాలు పూర్తిచేయని వారికి నోటీసులు జారీ చేశామని హౌసింగ్ ఏఈ మత్స వెంకటేష్ తెలిపారు. ఎండల హౌసింగ్ కార్యాలయంలో గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. ఇప్పటికీ 350 ఇళ్లు నిర్మాణాలు పూర్తికాలేదని, ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని సూచించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో మంజూరైన ఇళ్లకు రూ.50వేలు అదనంగా అందిస్తుందని తెలిపారు. అలాగే ఇప్పటివరకు మండలంలోని 22 గ్రామ పం చాయతీల్లో కొత్త ఇళ్లకు 1630 దరఖాస్తులు వచ్చాయని, వీటిని ఆన్లైన్ చేశామని తెలిపారు. మళ్లీ ఎవరికైనా కొత్త ఇల్లు మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కొత్త ఇళ్ల నిర్మాణానికి ప్రస్తుతం ఉన్న రూ. లక్షా 80వేలకు అదనంగా ఈ ప్రభుత్వం మరో రూ.50 వేలు మంజూరు చేస్తుందని తెలిపారు.

# ప్రాంతీయ కళలను ప్రోత్సహించడానికే కళా ఉత్సవ్ ఉద్దేశం



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** ప్రాంతీయ కళలను ప్రోత్సహించడానికే కళా ఉత్సవ్ ఉద్దేశమని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ కె రామకృష్ణారావు అన్నారు. వేణుగోపాల పురం ప్రభుత్వ డైట్ లో కళా ఉత్సవ్ 2025 వేడుకలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన భారతీయ కళలు, నైపుణ్యాలు, సృజనాత్మకత పెంపొందించడం ద్వారా మన ప్రాంతీయ కళలకు ప్రోత్సాహం లభిస్తోందని అన్నారు. వ్యాఖ్యాత వెలమల శ్రీనివాసరావు మాట్లాడుతూ మనం విద్యాదిశాలతో పాటు,కళలను కాపాడు కోవాలన్నారు. నోడల్ అధికారి వాక చిన్నంనాయుడు మాట్లాడుతూ మన జిల్లా కళా రూపాలు రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో విజేతలుగా నిలవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 23 పాఠశాలలు నుంచి 50 మంది కళాకారులు 7 విభిన్న అంశాలలో కళారూపాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్యాకల్టీ సూరిబాబు, శ్రీనివాసరావు, రమేష్, మురళి, అప్పారావు, లక్ష్మణరావు, సూర్య కళ, సోమయాజులు, గోపాల కృష్ణ, శర్మ, శశిభూషణరావు పాల్గొన్నారు.

## ఏకగ్రీవమైన భోగాపురం తాలూక కోఆప్షన్ ఎన్నిక



**భోగాపురం, సెప్టెంబర్ 11: మేజర్ న్యూస్ :** భోగాపురం తాలూకా ఏపీజీఈఏ కో ఆప్షన్ ఎన్నిక గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. భోగాపురం మండల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎన్నికల పరిశీలకులుగా మేరీ, భోగాపురం తాలూకా ఇన్చార్జి ఉమామహేశ్వరరావు వ్యవహరించగా వీరి ఆధ్వర్యంలో కో ఆప్షన్ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అధ్యక్షులుగా వైద్యాధికారి కృష్ణ చైతన్య, అసోసియేట్ అధ్యక్షులుగా పి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఎస్.రామకృష్ణ, కోశాధికారిగా దేవ.వాసు, నిర్వహణ కార్యదర్శిగా ఎస్.కృష్ణ, ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, హనుమంతు రావు, డాక్టర్ భాగ్యరేఖ, కె. నారాయణస్వామి నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పి వి రమణ పాల్గొన్నారు.

## పని ఒత్తిడి తగ్గించాలని వినతి



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** తమపై రోజురోజుకూ పని భారం పెరుగుతోందని, వెంటనే ఒత్తిడి తగ్గించాలని నెల్లిమర్ల నగర పంచాయతీకి చెందిన సచివాలయాల ఉద్యోగులు కమిషనర్ జయరాంకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన జాబ్ చార్ట్ కంటే అదనంగా పనులు అప్పగిస్తున్నార న్నారు. ముఖ్యంగా సర్వేలతో తాము సతమతమవుతున్నట్లు వాపోయారు. క్షేత్రస్థాయి పరిశీలనలతో మరింత ఇబ్బంది ఏర్పడుతోందన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో పట్టణానికి చెందిన 8 సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## గ్రీన్ అంబాసిడర్ల బకాయి వేతనాలు చెల్లించాలి

**- సిఐటియు నాయకులు డిమాండ్**




**సీతానగరం సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ :** పంచాయతీలలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్స్ కు బకాయి వేతనాలు చెల్లించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని సిఐటియు నాయకులు గవర వెంకటరమణ డిమాండ్ చేశారు ఈ మేరకు గ్రామపంచాయతీ గ్రీన్ అంబాసిడర్ మండల నాయకులు జలుమూరు గౌరి అధ్యక్షతన జరిగిన సమావేశం నిర్వహించారు అనంతరం ఇంచార్జ్ ఎంపీడీఓ కె కె వర్మ కి సమస్యలు తో కూడిన వినతి పత్రం అందజేశారు,ఈ సందర్భంగా గవర వెంకటరమణ మాట్లాడుతూ పంచాయతీలలో పారిశుధ్యం మెరుగుకు ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్స్ కార్మికుల పట్ల ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహించడం సమంజసం కాదని విమర్శించారు. ప్రభుత్వం నేరుగా పారిశుధ్య కార్మికులకు(గ్రీన్ అంబాసిడర్లకు) జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు పాత వేతనాల బకాయిలు ఉన్నాయని, సుమారు ఎనిమిది నెలల వేతనాలు చెల్లించాల్సి ఉందని దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు... కొన్ని పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు నిధులను దుర్వినియోగం చేస్తూ పారిశుధ్య కార్మికులైన గ్రీన్ అంబాసిడర్లకు తీవ్ర నష్టం చేస్తున్నారని, చెల్లిస్తున్న అరకొర వేతనాలలో కూడా కోతలు విధిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం హెల్త్ అలవెన్స్ నాలుగు వేల రూపాయలు జీతంతో కలిపి చెల్లించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ అవి అమలు చేయడం లేదని విమర్శించారు.. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు, లేనియెడల కార్మికులను ఐక్యం చేసి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్లు జలుమూరు గౌరి, సిల్లా పోలీస్, పెంకి తిరుపతి,గుంట పోలయ్య,కరుణాకర్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరిన 39 మంది యాత్రికులు



విజయనగరం, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్: మానస సరోవర యాత్రకు వెళ్లి నేపాల్ లో చిక్కుపోయిన జిల్లాకు చెందిన యాత్రికుల్లో, 39 మంది గురువారం క్షేమంగా జిల్లాకు చేరుకున్నారు. వీరికి విశాఖ విమానాశ్రయం వద్ద ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, కోళ్ల లలిత కుమారి, బేబీ నాయన స్వాగతం పలికి వారి యోగక్షేమాలను విచారించారు. రాష్ట్ర ప్రభుత్వం ఖాట్మండు నుంచి ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో మొత్తం 145 మంది తెలుగువారు రాష్ట్రానికి తిరిగిరాగా వీరిలో జిల్లాకు చెందిన 39 మంది తొలి విడత వచ్చారు. మిగిలిన వారిని కూడా రప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి వంగలపూడి అనిత, జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాధితులతో మాట్లాడి, వారిని రాష్ట్రానికి రప్పించేందుకు చర్యలు తీసుకున్నారు. విశాఖ విమానాశ్రయం చేరుకున్న వీరు, తమ స్వస్థలాలు చేరుకునేందుకు రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ డి.మణికుమార్ ఆధ్వర్యంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు దుర్గాప్రసాద్, ఐశ్వర్య వాహనాలను సమకూర్చారు. విజయనగరం తాసిల్దార్ కూర్మనాధరావు, ఇతర అధికారులు సహకరించారు.

# వెలుగుల కొండపై కన్నేసిన అనకొండ

– బలవంతపు ప్రజాభిప్రాయ సేకరణ – అక్రమంగా కట్టబెట్టేందుకు చర్యలు

– కమిషన్లు,లంచాలకుఅధికారులు,ప్రజాప్రతినిధుల కక్కుర్తి – పచ్చని పార్వతీపురంలో చిచ్చు



**పార్వతీపురం, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** పచ్చని పార్వతీపురం నియోజకవర్గంలో కాసులకు కక్కుర్తి పడి అధికారులు,పాలకులు చిచ్చు పెడుతున్నారు. వివరాల్లోకి వెళితే హెచ్ కారడవలస, పెద బొండపల్లి రెవెన్యూ గ్రామాల పరిధిలో వెలుగుల కొండ పై ఓ అనకొండ కన్ను పడింది. దీంతో ఆతనికి కొమ్ము కాస్తూ అధికారులు, ప్రజాప్రతినిధులు అతను పడేసే ఆమ్యామ్యా లకు కక్కుర్తి పడి స్థానిక రైతులు,కార్మికులు, స్థానిక నాయకులకు ఆమోదం లేకపోయినా కొండ తవ్వేందుకు అనుమతుల కోసం బలవంతపు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి ఆమోదించినట్టు కొంతమంది స్వార్థ పరులతో సంతకాలు చేయించారు. వెలుగుల మెట్ట కొండ పై అపారమైన గ్రానైట్ ను వెంకట సాయి గ్రానైట్స్ కు అనుమతి కోసం ప్రజా సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ గాలికి వదిలేసిన అధికార యంత్రాంగం ఆఘమేఘాల మీద చర్యలు తీసుకోగా, శవాల మీద పేలాలు ఏరుకునే ప్రజాప్రతినిధులు తందానా తానా అంటూ గంగిరెద్దుల్లా మద్దతు పలకడం చర్చనీయాంశం అయింది. ఈ చర్యల వలన పచ్చని కొండలు, జాలువారే జలపాతాలుకనుమరుగు అవుతాయని వీటిని తాము వ్యతిరేకిస్తున్నామనిత,





దీనిపై తాము పోరాడుతామని హెచ్ కారడవలస గ్రామ పంచాయతీ సభ్యులు పెదరెడ్ల సత్యం,శ్రీవాణి లు హెచ్చరించారు. నిన్న బడిదేవర కొండ..నేడు వెలుగుల మెట్ట ఇటీవల బడిదేవర కొండ కు ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం అధికారులు ఇచ్చిన నివేదికలకే ప్రాధాన్యం ఇచ్చిందే తప్ప స్థానికుల ఆవేదన,పర్యావరణ పరిరక్షణ కు ప్రాధాన్యం ఇవ్వలేదు. నేడు వెలుగుల కొండకూ అదే విధంగా ఆమోదం తెలిపారు. ప్రజా ప్రయోజనాలు కాపాడాల్సిన పాలకులు వారి స్వప్రయోజనాలుకే ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రజా వ్యతిరేకతకు గురికాక తప్పదుగతంలో చెరువులు,కొండలు,క్వారీలు అక్రమంగా అనుమతులు ఇచ్చిన అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇప్పుడు గ్రానైట్ లకు అక్రమ అనుమతులు ఇవ్వడం సరికాదని, వారంతా ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఈ ప్రాంత రైతులు, వ్యవసాయ కార్మికులు,స్థానిక నాయకులు అధికారులను ,ప్రజా ప్రతినిధులను హెచ్చరించారు. ప్రజా సంఘాలు తమకు ,తమ పోరాటాలకు సంఘీభావం తెలియజేయాలని కోరుతున్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి

### సీఎం సహాయనిది పేదలకు వరం లాంటిది : ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

### బివిపురం, కొంకడివరంకు చెందిన వారికి సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

### పాల్గొన్న తవిటినాయుడు, విజయవాంకుసం, నారాయణ స్వామి, జగదీష్



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** ఆపదలో ఉన్నవారికి ముఖ్య మంత్రి సహాయనిధి అండగా ఉంటుందని కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. మండల పరిధిలోని బురద వెంకటాపురం, కొంకడివరం గ్రామాల కు చెందిన పైల జగదీష్, అల్లు సత్య నారాయణలకు వైద్య సహాయం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు మరడాన తవిటినాయుడు, ముదిలి బాబువిజయవాం కుసం, మరడాన నారాయణస్వామినాయుడు, బొచ్చ జగదీష్, బొత్స జోగినాయుడు సమ క్షంలో చెక్కులను అందజేశారు. అనంతరం ప్రభుత్వ తోయక జగదీ శ్వరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు ఒక వరం లాంటిదని పేర్కొన్నారు.

ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమని ఆదిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీ శ్వరి అన్నారు.గరుగుబిల్లి మండలం కొంకడివరం, బురదవెంకటపురం గ్రామాలకు చెందిన అల్లు సత్యన్నా రాయణ, పైల జగదీష్ లు అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారనే విషయమును బురదవెంక టాపురంకు చెందిన బొత్స జగదీష్ బొత్స జోగినాయుడు, కొంకడివరం సర్పంచ్ అల్లు అప్పలనాయుడులు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి దృష్టికి తీసు కువెళ్లారు.ఈ మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సహాయమందేలా కృషి చేసి, సహాయనిధి నుండి అల్లు సత్యనారాయణకి 1,85, 000/- , పైలా జగదీష్ కి 1,69,323/- రూపాయల చెక్కులను ఎమ్మెల్యే జగదీశ్వరి అంద జేశారు.ఈసంద ర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లా డుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సహాయం అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఈమధ్య కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి అందించిన ఆర్థిక సహాయమే ఇందుకు నిదర్శనమన్నారు.ఈకార్య క్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు మరడాన తవిటినాయుడు, ముదిలిబాబు విజయవాంకు శం,మరడాన నారాయణస్వామి నాయుడు, బొత్స జగదీష్, బొత్స జోగినాయుడు తదితరులు పాల్గొ న్నారు.

## జేసీగా యశ్వంత్ కుమార్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



**పార్వతీపురం, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ గా సి.యశ్వంత్ కుమార్ రెడ్డి గురువారం తన ఛాంబరులో బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు కలెక్టరేట్ కు చేరుకున్న ఆయనకు డీఆర్వో కె.హేమలత పుష్పగుచ్ఛం అందజేసారు. వేదపండితులు ఆశీర్వచనాలు పలికి, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం రెవెన్యూ సర్వీసెస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, ప్రతినిధులు, తహసీల్దార్లు, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయంలోని పలు విభాగల పర్యవేక్షకులు, సిబ్బంది జేసీకి పుష్పగుచ్చాలను అందజేశారు. ఈ సందర్భంగా రెవిన్యూ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి క్రీడలకు సంబంధించిన కరపత్రాలను డీఆర్ఓ, రెవిన్యూ అసోసియేషన్ అధ్యక్షులు జి.శ్రీరామ మూర్తి, ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, ఐటీడిఏ ఏపీఓ ఎ.మురళీధర్, తహశీల్దార్ సురేష్, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి చిన్నారావు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోషలిజంతోనే సంపూర్ణ ప్రజా స్వాతంత్రం, రాజ్యాంగం లౌకికతత్వ పరిరక్షణ ఎర్రజెండా లక్ష్యం

– మోడీ కార్పొరేట్ విధానాలతో ప్రభుత్వ సంస్థలు నిర్వీర్యం. బిజెపికి మోకరిల్లుతున్న అధికార, ప్రతిపక్షాలతో రాష్ట్రానికి నష్టం

–మండల ప్రజా సమస్యలపై ఉధృత పోరాటాలే సీతారాం ఏచూరి ప్రధమ వర్ధంతి సభ లక్ష్యం



**సీతానగరం సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ :** సమాజంలో దోపిడీ, వివక్ష, పెట్టుబడీదారీ, భూస్వామ్య వ్యవస్థ రూపుమాపి సమానత్వం ప్రజలందరికీ కూడు, గూడు, గుడ్డను అందించేలా సొషలిజం దేశాన్ని స్థాపించుకున్నప్పుడే ప్రజలకు సంపూర్ణమైన స్వాతంత్రం వచ్చినట్లు అవుతుందని సిపిఎం నాయకులు తెలిపారు. ఈ మేరకు సిపిఎం అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభను సీతానగరంసిపిఎం కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం మండల కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పూర్వ జిల్లా కార్యదర్శి రెడ్డి .వేణు హాజరై ఏచూరి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో మతతత్వం, కార్పొరేట్, ప్రయివేటీకరణ, దోపిడీ వ్యవస్థ నిర్మూలనకు ఎర్రజెండా ఆయుధంగా చేసుకుని సీతారాం ఏచూరి పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఆయన తుది శ్వాస విడిచే వరకు ప్రజల పక్షాన గొంతెత్తిన పోరాడిన గొప్ప నేత అన్నారు. ప్రస్తుతం దేశంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్, ప్రయివేటీకరణ విధానాలు అమలు చేస్తూ రాజ్యాంగం, లౌకికతత్వాన్ని ఆటకం కలుగుతోందన్నారు. యువత భవిష్యత్ అంధకారంగా తయారైందన్నారు. సాఫ్ట్‌వేర్ రంగం కూదేలై ఉద్యోగాలు ఊడిపోయి ఉపాధిని కోల్పోయి రోడ్డున పడుతున్నారని తెలిపారు. ఎన్నికల కమిషన్ భ్రష్టు పట్టిందన్నారు. ఆంధ్రుల ఆత్మాభిమానికి ప్రతిభింబంగా నాడు ఎన్టీఆర్ నిలిచిన గొప్ప చరిత్ర రాష్ట్రానికి ఉందన్నారు. నేడు అధికార, ప్రధాన ప్రతిపక్షాలు రెండు మోదికి మోకరిల్లుతుండటం రాష్ట్ర ప్రజల ధౌర్భగ్యం అన్నారు. మోడీ ఆదేశాలు శిరసావహిస్తూ ప్రజలపై భారాలు మోపుతుండటం దుర్మార్గంగా ఉందన్నారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు అత్యాచారాలు జరుగుతున్నా పట్టించుకునే తీరిక పాలకులకు లేదన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేటీకరణ చేస్తున్న మాట్లాడే పరిస్థితి లేదన్నారు. ట్రంప్ నా స్నేహితుడని గొప్పలు చెప్పుకునే మోడీ ఎర్రజెండా మోస్తున్న కమ్యూనిస్టులను చైనా కుక్కలంటూ నాడు హేలన చేశాడని, అదే మోదీ కమ్యూనిస్టు దేశాలైన చైనా, రష్యా అధ్యక్షులను కలిసి ఒకరినొకరు ఇచ్చిపుచ్చుకునే సంప్రదాయం కొనసాగిద్దామనే నూతన అధ్యాయం ఆరంభించాడని తెలిపారు. సిపిఎం జిల్లా పూర్వం కార్యదర్శి రెడ్డి వేణు సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమం మండల వ్యాప్తంగా ఈ రోజు, రేపు పాటు వాడ వాడలా వర్ధంతి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏచూరి సేవలు కొనియాడుతూ పాలకులు చేస్తున్న అస్తవ్యస్థ విధానాలను ప్రజలకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాలు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, పూర్వం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు. మండల కమిటీ సభ్యులు నాయకులు, గవర వెంకటరమణ,రెడ్డి లక్ష్మ నాయుడు, ఆర్,రమణమూర్తి,ఆర్, సత్యనారాయణ, వై, రామారావు, బి, అప్పారావు, సిహెచ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పనసభద్రలో పొలం బడి కార్యక్రమం



మక్కువ, సెప్టెంబర్ 11 (మేజర్ న్యూస్) : మక్కువ మండలంలో పనసభద్ర గ్రామంలో మండల వ్యవసాయ అధికారిణి చింతల భారతి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా వ్యవసాయ క్షేత్రంలో పొలంబడి రైతులందరూ కలిసి ఈసను ను నిర్వహించారు. వరి పొలంలో గమనించిన అంశాలను, చీడపీడలను గురించి, వాటిని అనుసరించి ఆ వారం తీసుకోవాల్సిన నిర్ణయాలు గురించి చర్చించారు.

# ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

## – ఎన్ ఎఫ్ ఏ శ్రీనివాసరావు వెల్లడి



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని ఈమేరకు రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతు లతో పంటల పండించాలని ప్రకృతి వ్యవసాయం ఎన్ ఎఫ్ ఏ శ్రీనువాస రావు అన్నారు.ప్రకృతి వ్యవసాయం లో భాగముగా మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో గురువారం రైతు లతో కలిసి జిల్లేడు ద్రావణంను తయారు చేశారు.ఈసందర్భంగా జిల్లేడు ద్రావణం తయారీ చేసే విధానంపై రైతులకు వివరించారు. అదే విధంగా ప్రకృతి వ్యవసాయంలో భాగంగా తెగుళ్ళ ఆశించే వరి పంటలకు రైతులు సేంద్రియ ఎరు వులు వరి పంటలకు వాడాలని కోరారు.ప్రకృతి వ్యవసాయ పద్ధతుల తో వరి పంటలు పండిస్తున్న రైతు లకు గ్రామపంచాయతీలు పరిధిలోని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎప్పటి కప్పుడు తగు సూచనలు సలహా లను అందజేయడం జరుగుతుంద న్నారు.ఐ సి ఆర్ పి భౌరోతు ఇందిర మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో రైతులు పంటలు పండిం చడం వల్ల పెట్టుబడులు తగ్గి దిగు బడులు పెరగడంతో పాటు ఆరోగ్య కరమైన ఆహార ఉత్పత్తులు పండిం చుకోవచ్చన్నారు.ఉల్లిభద్ర గ్రామంలో అధిక సంఖ్యలో రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పంటలు పండించేలా కృషి చేయడం జరుగు తుందన్నారు.ప్రస్తుతం వరి పంటల కు పలు రకాల తెగుళ్ళ ఆశించ కుండా ఉండేలా కషాయాలు,ద్రావ ణాలు పిచికారి చేసేలా రైతులకు తగు సూచనలు సలహాలను అంద జేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతు లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులు, ప్రజలతో కలిసి పోరాటం

## గ్రానైడ్ క్వారీ అనుమతులు రద్దు అయ్యేంతవరకు....
## ఎలుగుల కొండను కాపాడుతాం



**పార్వతీపురం రూరల్ :** మండల పరిధిలోని పెద్ద బొండపల్లిబి హెచ్ కారాణవలస రెవిన్యూ పరిధిలో ఉన్నటువంటి ఎలుగుల మెట్ట పై మైనింగ్ క్వారీ అనుమతులు రద్దు చేయాలని ఆయా గ్రామ ప్రజలు , రైతులు తో కలిసి పోరాటం తీవ్రతరం చేస్తామని వామ పక్ష నాయకులు డిమాండ్ చేశారు. దీని మూలంగా వందలాది ఎకరాల పంట భూములు నష్టపోవడమే కాకుండా ప్రజలు ముఖ్యంగా పశువుల పెంపకదారులు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు .అలాగే పర్యావరణం దెబ్బతినే పరిస్థితి తలెత్తుతుందని వారు పేర్కొన్నారు. గురువారం ఆ పార్టీ నాయకులతో కలిసి ఎలుగుల మెట్ట కొండను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండపై మైనింగ్ చేపట్టేందుకు ప్రభుత్వం వెంకట సాయి గ్రానైట్ తవ్వకాలకు అనుమతులు జారీ చేసినట్లు తెలుస్తుందన్నారు .ఈ నేపథ్యంతోనే నామమాత్రంగా అధికారులు నాయకులు కలిసి తూతూ మంత్రంగా ప్రజాభిప్రాయ సేకరణ గోప్యంగా చేపట్టారని వారు ఆరోపించారు. ప్రజాభిప్రాయ సేకరణ అంటే ప్రజలకు స్థానిక నాయకులకు ఆయా గ్రామాల ప్రజానీకానికి ముందస్తుగా తెలపాలని అటువంటి వేది చేయకుండా అత్యంత గోప్యంగా నిర్వహించేందుకు ఏమిటి కారణమని ప్రశ్నించారు. సర్వే నెంబర్ 62/1,63 లో వెలుగుల మెట్టపై మైనింగ్ నిర్వహితులు జారీ చేసిందని ఈ క్రమంలోనే కలర్ గ్రానైడ్ చర్యలు జరుగుతున్నాయని అన్నారు. ఎట్టి పరిస్థితులను కూడా ప్రజలకు ఇబ్బందులు కలిగించే క్వారీ నిర్వహణను అడ్డుకుంటామని, భవిష్యత్తులో ప్రజలతో, ప్రాంత రైతులతో కలిసి పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ప్రకృతి ప్రసాదించిన కొండలను అధికార దాహంతో నాయకులు తప్పుడు అనుమతులు ఇస్తే సహించేది లేదని ముఖ్యంగా ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ఇష్టానుసారంగా అధికారులు కార్యాలయంలో ఉండి ఉత్తర్వులు జారీ చేస్తే పరిస్థితి తీవ్రంగా ఉంటాయి అని మండిపడ్డారు. కొండ చుట్టూ వందలాది ఎకరాల పంట భూములు ఉన్నాయని అలాగే వేసవికాలంలో పాడి పశువులకు పశుగ్రాశులు కోసం పాడి రైతులు కొండపైకి పశువులను తీసుకువస్తుంటారని గుర్తు చేశారు.

# వెలుగు ఆధ్వర్యంలో ఉల్లాస్ కార్యక్రమం అమలు

## అక్షరాస్యులుగా తీర్చిదిద్ద డమే ఉల్లాస్ కార్యక్రమం లక్ష్యం : మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు






గరుగుబిల్లి, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్:నిరక్షరాస్యుల ను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేం దుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆన్ ఇన్ సొసైటీ) రెండవ విడత కార్యక్రమమును ప్రారం భించేందుకు తగు చర్యలు చేపడుతున్నారు.ఈనేపథ్యంలో మహిళా సంఘాల సభ్యు లతో పాటు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న వేతనదారుల్లో వున్న నిరక్షరాస్యులను అక్షరాస్యు లుగా మార్చాలనే లక్ష్యంతో ప్రభు త్వం ఉల్లాస్ కార్యక్రమ మును వయోజన విద్యాశాఖ మరియు రాష్ట్ర ప్రాథమిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వ ర్యంలో కార్యక్రమమును కొనసాగించనున్నారు.మహిళా సంఘాల సభ్యులందరికీ చద వడం రాయడం నేర్పించాల నేదే ఉల్లాస్ కార్యక్రమం యొక్క ఉద్దేశం. వయోజన మహిళలకు చదవడం,రాయ డం,నేర్పించడమే కాకుండా బడి మానివేసిన వారిని సైతం గుర్తించి వారిని నేరుగా ఓపెన్ టెన్త్ మరియు వారి ఆసక్తి మేరకు ఓపెన్ డిగ్రీ చది వించాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల యొక్క ఉద్దేశం. ప్రతి పదిమంది నిరక్షరాస్యుల కు ఒక వాలంటీర్ ను నియ మించారు.వాలంటీర్ల ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులు గా తీర్చిదిద్దనున్నారు.మహి ళలకు చదవడం రాయడంతో పాటు ప్రస్తుతం సైబర్ నేరాలు జరుగుతున్న నేప థ్యంలో బ్యాంకింగ్ రంగంలో ఆర్థిక లావా దేవీలు తదితర అంశాలను నేర్పించనున్నారు. మండలానికి సంబంధించి మహిళా సంఘాల సభ్యులు మరియు ఉపాధి హామీ పథకం లో పనులు చేపడుతున్న వేతన దారులలో 3880 మంది నిరక్షరాస్యులను ప్రస్తుతం గుర్తిం చడం జరిగిందని మండల వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పెదిరెడ్ల అప్పలనాయుడు వెల్లడిం చారు.ఈమేరకు వెలుగు సిసి లు చందాన తిరుపతిరావు బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణరావు,తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియదాసుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల పరిధి లోని వివోఏలు నిరక్షరాస్యు లను గుర్తించడం జరిగింద న్నారు.కార్యక్రమం అమలు చేసే ముందుగా వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమమును నిర్వహించడం జరుగుతుంద న్నారు.వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం పూర్తయిన అనం తరం నిరక్షరాస్యులను అక్షరా స్యులుగా తీర్చిదిద్దనున్నారని ఏపిఎం అప్పలనాయుడు తెలిపారు.

# గిరిజనుల సాగు చేస్తున్న పంటలకు భూములకు గిరిజనులకు రక్షణ కల్పించాలి

## – సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** జిఎం వలస మండలం గడసింగపురం రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 189లో సుమారు 45 ఎకరాల భూమిని గడ సింగపురం ఏనుగులు గూడ గ్రామాలకు చెందిన షెడ్యూల్డ్ కులాల పేదలు ,గిరిజనులు గత 15 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ పత్తి ,మొక్కజొన్న, జీడి ,వరి పంటలు పండించుకొని జీవనం సాగిస్తుంటే సెప్టెంబర్ తొమ్మిదవ తేదీన గిరిజనుల పంటలు నాశనం చేశారని వారిపై చర్యలు తీసుకొని గిరిజనులకు రక్షణ కల్పించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాలకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగ నాయుడు గారు మాట్లాడుతూ గడసింగిపురం ఏనుగులు గూడ షెడ్యూల్డ్ కులాల పేదలు, గిరిజనులు గత 15 సంవత్సరముల నుండి సాగు చేస్తున్న భూమిని మాది అని చెప్పి సంత నర్సిపురం గ్రామానికి చెందిన కొంతమంది బీసీ కులాలవారు గిరిజనులపై పేదలపై దౌర్జన్యం చేస్తున్నారని దీనిపై వీర ఘట్టం, జియ్యమ్మవలస రెవెన్యూ, పోలీస్ అధికారుల వారికి ఫిర్యాదు చేసిన సరైన చర్యలు చేపట్టకపోవడంతో 9వ తేదీ అమాయక గిరిజనులు తక్కువ మంది ఉన్నారని సంత నర్సిపురం గ్రామానికి చెందిన కొందరు ఓ 50 మందిని తీసుకువెళ్ళి గిరిజనులు సాగు చేస్తున్న పంటకు వచ్చిన పత్తి పంటను ,కాపుకు వచ్చిన జీడి మొక్కలను పీకి వేసి 7 ఎకరాలు నాశనం చేశారని అన్నారు అలాగే సంత నర్సిపురంలో ఉన్న పేదలకు ఇచ్చిన పట్టా భూముల వారు సాగు చేయకపోవడంతో గిరిజనలు సాగులు చేస్తున్నారని వీటిపై రెవెన్యూ పోలీస్ అధికారులు సమగ్ర సర్వే చేసి వీరఘట్టం, జిఎంవలస రెవెన్యూ అధికారులు జాయింట్ సర్వే చేపట్టి సాగు లో ఎవరు ఉన్నారు హక్కు లో ఎవరు ఉన్నారు అనేది సమగ్రముగా తేల్చాలని డిమాండ్ చేశారు లేకపోతే పేదల మధ్య పేదల మధ్య గొడవలు పెరిగే అవకాశం ఉందని కాబట్టి సాగులో ఉన్న గిరిజనుల పంటలకు, భూములకు, గిరిజనులకు రక్షణ కల్పించాల్సిన అవసరం రెవెన్యూ ,పోలీస్ అధికారులపై ఉందని ఆ దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు అనంతరం సబ్ కలెక్టర్ వారికి మెమోరాండం ఇచ్చారు సబ్ కలెక్టర్ వారు మాట్లాడుతూ వారం రోజుల్లో జాయింట్ సర్వే జరిపిస్తామని సమగ్ర రిపోర్టు ప్రభుత్వానికి నివేదిస్తామని అంతవరకు ఉన్న పంటను ఎవరూ డామేజ్ చేయకూడదని ఆదేశాలు ఇస్తామని గిరిజనులకు హామీ ఇచ్చారు హామీతో గిరిజనులు వేను తిరగడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం తిరుపతి రావు గారు, జిల్లా కమిటీ సభ్యులు ధావాల రమణారావు, గారు , జియ్యమ్మ వలస సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కోరంగి సీతారాం, సిఐటియు నాయకులు కాద రాము, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గరుగుబిల్లి రాజు, గిరిజన సంఘం నాయకులు మండంగి రామారావు గిరిజనులు పాల్గొన్నారు.

# గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన





**గరుగుబిల్లి, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పార్వతీపురం శక్తి టీం ఆధ్వర్యంలో గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈసందర్భంగా శక్తి టీం ఏ ఎస్ ఐ లెంక శ్రీనువాస రావు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల రక్షణ కోసం శక్తి యాప్ ను అందుబాటులోకి తేవడం జరిగిందని శక్తి టీం ఏఎస్ఐ లెంక శ్రీనువాసరావు పేర్కొన్నారు.పార్వతీ పురం మన్యం జిల్లా ఎస్ పి ఎస్ వి మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నివారణ సైబ ర్ నేరాలు బారిన పడకుండా చేపట్ట వలసిన చర్యలు, ఫోక్సో చట్టము తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే 1930కి కాల్ చేయాలని,మత్తు పదా ర్థాలకు సంబంధించి ఏదైనా సమాచా రం తెలిస్తే 1972 సమాచారం, మహి ళల రక్షణ కొరకు శక్తి యాప్ లేదా 112 కు సమాచారం అందించాలని కోరారు.విద్యార్థులు, యువత, డ్రగ్స్ బారిన పడకుండా మాదకద్రవ్యాల నిర్మూలనకు అవగాహన ముఖ్య మనే భావనతో అవగాహన కల్పిం చేందుకు గాను అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శక్తి టీం మహిళా కానిస్టేబుల్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# వీ పుల్ వ్యవస్థను బలోపేతం చేయండి

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ బ్లూమ్‌బర్గ్ మేయర్స్ చాలెంజ్ 2025 లో ప్రపంచవ్యాప్తంగా ఎంపికైన 50 ఫైనలిస్ట్ నగరాలలో ఒకటిగా నిలిచిందని, పట్టణ సమస్యలకు వినూత్నమైన పరిష్కారాలు కనుగొనడంలో అంతర్జాతీయ గుర్తింపుగా ఈ గౌరవం లభించిందని, ఈ కార్యక్రమంలో భాగంగా, జివిఎంసి వైజాగ్-ప్రజాముఖి అర్బన్ లివింగ్ ల్యాబ్ (వీ పుల్) మోడల్‌ను బలోపేతం చేయడానికి జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తన చాంబర్లో నిర్వహించిన జివిఎంసి ఉన్నతస్థాయి అధికారుల సమావేశంలో పేర్కొన్నారు. వీ పుల్ వేదిక ప్రజలు, సంస్థలు, సాంకేతిక నిపుణులు, ఇతర లబ్దిదారులు అందరూ కలిసి కో-క్రియేషన్ పద్ధతిలో పరిష్కారాలు కనుగొనేందుకు ఒక వేదికగా పనిచేస్తుందన్నారు. ప్రతి పౌరుడు ముందుకు వచ్చి వీ పుల్ ద్వారా తమ ఆలోచనలు, సూచనలను పంచుకోవాలని, ప్రతి ఆలోచన విలువైనదేనని, సమిష్టి జ్ఞానం, చర్యల ద్వారా అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేసి బలమైన, సురక్షితమైన, స్థితిస్థాపకమైన విశాఖపట్నం నిర్మించవచ్చునని కమిషనర్ తెలిపారు. వీ పుల్ ద్వారా అధికారులు, ప్రజలు, వివిధ లబ్దిదారులు కలిసి పనిచేయుటకు, సమిష్టి నిర్ణయాలు తీసుకొనుటకు తద్వారా గవర్నెన్స్ ను అభివృద్ధి చేయుటకు ఉపయోగకరంగా వుంటుందని కమిషనరు తెలిపారు. దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వం యొక్క పీ 4 కార్యక్రమాలను కూడా సమర్థవంతంగా ముందుకు తీసుకొనివెళ్ళడానికి సులభతరం కావచ్చున్నారు. వార్డు సభలను నిర్వహించుట, వార్డు సచివాలయం వ్యవస్థను వీ పుల్ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసి ప్రజలకు ఉపయోగకరంగా చేయుటకు ప్రణాళికలను చేయాలని పేర్కొన్నారు. తద్వారా ప్రజలు వారి సమస్యలను అధికారులకు తెలియపరచి తగు సూచనలను కూడా ఇవ్వడంతో పాటు వారి సూచనలను ప్రభుత్వం నిపుణులతో చర్చించి అవి అమలకు అనుకూలమైతే వాటిని అమలు పరచవచ్చునన్నారు. ఈ సమావేశంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ, ప్రధాన ఇంజినీరు పివివి సత్యనారాయణరాజు, సిసిపి ఎ.ప్రభాకరరావు, ప్రధాన వైద్యాధికారి డా.ఇ.ఎన్.వి నరేష్ కుమార్, పిడి-యుసిడి పి.ఎమ్.సత్యవేణి, పర్యవేక్షక ఇంజినీర్లు, ఎస్ ఆర్ యు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఉక్కు కాంట్రాక్టు పనుల్లో స్థానికేతరులను ఉపేక్షించం

గాజువాక సెప్టెంబర్ 11 :-విశాఖ ఉక్కులో స్థానికులను కాదని స్థానికేతరులను కాంట్రాక్టు పనుల్లో పెట్టుకుంటే ఉపేక్షించబోమని తెదేపా నేతలు స్పష్టం చేశారు. ఈ మేరకు పాత గాజువాక టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస రావు,గంధం శ్రీనివాసరావులు మాట్లాడుతూ విశాఖ ఉక్కును కాపాడు కోవడం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంటే దానిపైన వైసీపీ విష ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. ప్రధాని మోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,స్థానిక ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావుల కృషి ఫలితంగా 14 వేల కోట్ల నిధులను మంజూరు చేయించి ప్లాంట్ ను ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కిం చారని ఇవన్నీ తెలిసీ కూడా ప్రభుత్వంపై బురదజల్లడం తగదన్నారు. ఉక్కులో తొలగించిన కాంట్రాక్టు కార్మికుల స్థానంలో పొరుగు రాష్ట్రాల వారికి అవకాశాలు కల్పించడం బాధాకరమని అన్నారు. ఆయా విభాగాల్లోని ఏజన్సీలు నిర్వాసితులు,స్థానికులకు ముందు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానికేతరుల నియామకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. యాజమాన్యం,కాంట్రాక్టు ఏజెన్సీలు తీసుకుంటున్న చర్యలతో కూటమి ప్రభుత్వంపైన,స్థానిక నాయ కత్వంపైన మచ్చ పడుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. నిర్వాసితులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కార్పొరేషన్ల డైరెక్టర్లు తమ్మిన విజయ్ కుమార్,అంగ కృష్ణ,బీసి సెల్ నాయకులు శివ ప్రసాద్,దొడ్డి సత్యారావు,సింగూరు అనంత్,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి పరిశీలకులుగా నియమితులైన తైనాల కి శుభాకాంక్షలు.

**కూర్మన్నపాలెం, గాజువాక సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్:** జీవీఎంసీ 87 వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి మరియు గాజువాక పరిశీలకులుగా నియమితులైన తైనాల విజయ్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పుష్పగుచ్చముతో సత్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గం లో ఉన్న అన్ని వార్డులు కలుపుకొని పర్యటన చేస్తానని మరియు వైయస్సార్సీపి పార్టీని బలోపేతం చేయాలని అందరినీ కలుపుకొని పార్టీని ముందుకు నడిపించాలని ఆయన కోరారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉండేలా చేసే పార్టీ వైఎస్ఆర్ పార్టీ అని పార్టీ సేవలు వినియోగించుకోవాలని తైనాల కోరారు. రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఏన్నేటి రమణ, వార్డు ప్రధాన కార్యదర్శి ముద్దపు దామోదర్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి దుగ్గపు దానప్పలు, గాజువాక జగన్ సేవాదళ్ అధ్యక్షులు బోండా గోవిందరాజులు , వార్డు బీసీ



సెల్ అధ్యక్షుడు ద్వారపూడి బ్రహ్మం,వార్డు ఎస్సీ సెల్ అధ్యక్షులు గాలి నూకరాజు, వార్డ్ కార్యదర్శి సారిపిల్లి గణపతి పాల్గొని తైనాలకు శుభాకాంక్షలు తెలియజేసారు.

# దసరా నవరాత్రుల ఉత్సవరాట



పెద గంట్యాడ, సెప్టెంబర్ 11మేజర్ న్యూస్ : శ్రీ దుర్గా దేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఈనెల 22 నుండి ప్రారంభం కానున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉత్సవరాటను బుధవారం దల్లివాని పాలెం జంక్షన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి, 75 వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, బిజెపి నాయకులు కరణం రెడ్డి నర్సింగరావు లు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాగరపు శ్రీను ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ఇటువంటి కార్యక్రమాల్లో మమ్మల్ని కూడా భాగస్వామి చేయడం ఆనందదాయకమని అన్నారు. ఈ నవరాత్రి ఉత్సవాలతో ఈ ప్రాంతంలో ఆధ్యాత్మికంగా సందడిగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గంట్యాడ గురుమూర్తి, జ్యోతి రెడ్డి దల్లి పైడికొండ, దల్లి అప్పారావు, కరణం బాబురావు, పాల శ్రీనివాసరెడ్డి, వినోద్ బాలు, చిరంజీవి, గంతం సాయి, గిరి, ములకలపల్లి వంశీ మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు కృషి చేయాలి



అక్కయ్యపాలెం సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ : వై.యస్.ఆర్ కాంగ్రెస్ విశాఖపట్నం జిల్లాలో వివిధ విభాగాల్లో నూతనంగా నియమితులైన పలువురు గురువారం విశాఖపట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కె.కె రాజు ని కలిసి శాలువా మరియు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. వారితో కె.కె రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ సమన్వయ కర్త శ్రీ మొల్లి అప్పారావు , డిప్యూటీ మేయర్ కటుమూరు సతీష్, జిల్లా పార్టీ ఆఫీస్ పర్యవేక్షకులు రవి రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి తాడి జగన్నాద్ రెడ్డి, కిరణ్ రాజు, కార్పొరేటర్ అనిల్ కుమార్ రాజు, కో - ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, అనుబంధ విభాగ అధ్యక్షులు అంబటి శైలేష్, సనపల రవీంద్ర భరత్, బొండా ఉమా మహేష్, నాయకులు పులగమ శ్రీనివాస్ రెడ్డి , నాగేశ్వరరావు , సూర్య , బాధా శ్రీను , దుప్పల పూడి శ్రీనివాస్ , గౌస్, కృపా , రాఘవలు తదితరులు పాల్గొన్నారు.

# క్వాంటమ్ టెక్నాలజిలతో బహుముఖ ప్రయోజనాలు

## గీతంలో క్విన్ఫోసిస్ వ్యవస్థాపకుడు మహేశ్వరరావు

**విశాఖపట్నం, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్:** క్వాంటమ్ టెక్నాలజిలను వివిధ రంగాలలో అభివృద్ధి చేయడానికి భారత ప్రభుత్వం ప్రణాళికాయుతంగా ముందుకు వెలుతోందని క్వాంటమ్ సాంకేతిక పరిజ్ఞానం భవిష్యత్తులో బహుముఖ ప్రయోజనాలు అందించగలదని ప్రముఖ క్వాంటమ్ టెక్నాలజి నిపుణుడు క్విన్ఫోసిస్ వ్యవస్థాపకుడు డాక్టర్ వి. మహేశ్వరరావు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ కంప్యూటర్ సైన్స్ విభాగం గురువారం తేది 11-09-2025న నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని క్వాంటమ్ టెక్నాలజి ప్రయోజనాలపై ప్రసంగించారు. క్వాంటమ్ కంప్యూటింగ్ ఆధారంగా వాతావరణ మార్పులపై ఖచ్చితమైన, వేగవంతమైన సమాచారాన్ని అందించిడం వీలు పడుతుందన్నారు. అలాగే ఔషధ రంగంలో సహితం కొత్త ఔషధాలను తక్కువ సమయంలోనే తయారు చేయడానికి క్వాంటమ్ కంప్యూటింగ్ దోహద పడుతుందని తెలిపారు. స్టాక్ మార్కెట్లను విశ్లేషించి వేగవంతమైన సమాచారాన్ని అందించడానికి క్వాంటమ్ పరిజ్ఞానం ఉపయోగిస్తున్నారని వెల్లడించారు. భవిష్యత్తులో క్వాంటమ్ టెక్నాలజి వినియోగం ప్రతి రంగంలో పెరుగుతుందని దానికి తగ్గట్టుగా యువతరం లోతైన పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎస్. అనంతరామకృష్ణ మాట్లాడుతూ క్వాంటమ్ టెక్నాలజి అభివృద్ధి పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించడం



యువత అవకాశాలను మెరుగు పరుస్తుందన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా క్వాంటమ్ కంప్యూటింగ్ కోర్సును మైనర్ సబ్జెక్టుగా బోధిస్తున్నామని తెలిపారు. భౌతిక శాస్త్ర విభాగంలో క్వాంటమ్ మిషన్ లెర్నింగ్, క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ ఆల్గారిథమ్స్ వంటి అంశాలను సిలబస్లో చేర్చినట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగం అధిపతి ప్రొఫెసర్ టి.ఉమాదేవి, సీనియర్ అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ హత్య కేసును చేదించిన పోలీసులు

**ఆమదాలవలస, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణంలో చంద్రయ్యపేటలో గత నెల ఆగస్టు 30న జరిగిన మహిళా హత్య కేసును పోలీసులు త్వరితగతిన చేదించినట్లు శ్రీకాకుళం డిఎస్పి వివేకానంద తెలిపారు. ఆమదాలవలస పోలీస్ స్టేషన్లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో డి.ఎస్.పి వివేకానంద మాట్లాడుతూ పట్టణంలో చంద్రయ్య పేటలో ఉంటున్న ఎస్. రమణమ్మ అనుమానస్పదంగా మృతి చెందడంతో అప్పట్లో పోలీసులు అనుమానాస్పద కేసుగా నమోదు చేశారు. మృతదేహాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే మెడ పైన, ఒంటిపైన కొన్ని గాయాలు ఉండడంతో సీఐ సత్యనారాయణ, ఎస్సై ఎస్.బాలరాజు క్షుణ్ణంగా దర్యాప్తు నిర్వహించడంతో హత్యగా మరల కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించారు. ఈ దర్యాప్తులో సరుబుజ్జిలి మండలం నందికొండ కాలనీకి చెందిన నవీన్ ఓ అమ్మాయితో ఆగస్టు 30వ తేదీన రవణమ్మ ఇంటికి రావడం, వెళ్లడం జరిగిందని తెలిపారు. ఆ పరంపరలో రమణమ్మ, నవీన్ కు ఇవ్వవలసిన 20 వేల రూపాయలు విషయములో చిన్న గొడవ పడి ఆమెపై దౌర్జన్యానికి దిగాడని, ఆ సమయంలో ఆమె మెడపై గట్టిగా అదిమి గొంతు నొక్కి గోడకు కొట్టాడని, దాంతో ఆమె స్పృహ కోల్పోవడంతో ఆమె ఒంటిపై ఉన్న నగలు, బీరువాలో ఉన్న నగదు, బంగారం తీసుకొని వెళ్లినట్లు దర్యాప్తులో తేలింది. ఆమె అప్పటికే మరణించింది అని తెలుసుకొని దొడ్డి దారిన బయటకు



వెళ్లిపోయాడని డిఎస్పి తెలిపారు. దీంతో హత్యగా కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు, నిందితుడు పలుమార్లు ఇంటికి వచ్చిన సందర్భంగా ఆమెతో పరిచయం ఉన్నట్లు, ఆ పరిచయంతోనే ఆమె నిందితుడు వద్ద 20వేల రుపాయిలు వాడిందనీ, ఆ విషయంలో కూడా స్వల్ప ఘర్షణ జరిగినట్లు డీఎస్పీ వివరించారు. నిందితుడిని గురువారం ఆముదాలవలస జూనియర్ సివిల్ కోర్టు లో ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. అలాగే ఈ కేసు త్వరగా చేదించినందుకు సీఐ, ఎస్సై , పోలీసు సిబ్బందికి డీఎస్పీ అభినందించారు.

# వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

## -ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్

**ఆమదాలవలస, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీలో గల 5,9,10,11 వార్డులలో సిసి రోడ్లు, మురుగు కాలువలు నిర్మాణం కోసం 56 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలోని ప్రాంతాల్లో రహదారులు, కాలువలు నిర్మాణాలతోనే సంపూర్ణ ఆరోగ్యాలతో పాటు పర్యావరణ పరిరక్షణకు పాటుపడిన వారవుతారని సూచించారు. పట్టణంలో గత ప్రభుత్వం ఇటువంటి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించలేదని దాంతో పాటు పట్టణంలో రహదారులు శిథిలావస్థకు చేరుకున్నాయని తెలిపారు. మున్సిపాలిటీ వార్డుల్లో పారిశుధ్యం మెరుగుకు తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామని, అందులో భాగంగానే అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు వివరించారు. వార్డుల్లో విడతల వారీగా మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం



అధికారం చేపట్టిన తర్వాత కోట్లాది రూపాయల నిధులు మున్సిపాలిటీకి వెచ్చించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, జిల్లా టిడిపి కార్యాలయ ప్రతినిధి మొదలవలస రమేష్, పిఎసిఎస్ అధ్యక్షురాలు సిమ్మ మాధవి, టిడిపి నాయకులు తమ్మినేని విద్యాసాగర్, కూన ఆంజనేయులు, సంపతిరావు మురళి, బోర గోవిందరావు, నాగళ్ళ మురళి, చౌదాల గోవింద, తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ రూర్కీ నుండి మేరుగు శివ రామకృష్ణకు పీహెచ్‌డీ

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 11 మేజర్‌న్యూస్:** రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్‌జీయూకేటీ) శ్రీకాకుళం డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ మేరుగు శివ రామకృష్ణ ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), రూర్కీ నుండి పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో "ఇన్వెస్టిగేషన్ ఇన్ ఎలక్ట్రికల్ మెషిన్ డ్రైవ్ ఫాల్ట్స్" అనే అంశంపై ఆయన లోతైన పరిశోధన చేశారు. ఈ పరిశోధన ఏఐసిటిఇ ద్వారా పూర్తిచేయగా, ప్రముఖ శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఆచార్య ఎస్. జీవానంద్ పర్యవేక్షణలో సాగింది. ప్రస్తుతం డాక్టర్ శివ రామకృష్ణ ఆర్‌జీయూకేటీ శ్రీకాకుళంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా, అలాగే డీన్ ఆఫ్ అకాడమిక్స్గా సేవలందిస్తున్నారు. ఈ విజయంపై ఆర్‌జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సంద్ర అమరేంద్ర కుమార్, డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి.డి.జి. బాలాజీ, పరిపాలనా అధికారి డాక్టర్ ముని రామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ వాసు, డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ రవి, మోహన్ కృష్ణ చౌదరి, ఇతర అధికారులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



# ఆర్‌జీయూకేటీ ఐఐఐటికు క్వాంటమ్ టెక్నాలజీలో గ్లోబల్ గుర్తింపు



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 11 మేజర్‌న్యూస్:** క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో మరో మైలురాయి సాధిస్తూ ఆర్‌జీయూకేటీ ఐఐఐటి శ్రీకాకుళం గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందింది. ప్రముఖ టెక్ దిగ్గజం ఐబిఎం క్వాంటమ్ ఆధ్వర్యంలో జరిగే ప్రతిష్టాత్మక క్విస్కిట్ ఫాల్ ఫెస్ట్ 2025 నిర్వహించేందుకు శ్రీకాకుళం క్యాంపస్‌ను ఎంపిక చేసింది. ప్రపంచవ్యాప్తంగా 1,300 విశ్వవిద్యాలయాల నుంచి కేవలం 55 విశ్వవిద్యాలయాలకు మాత్రమే ఈ గౌరవం దక్కగా, యేల్ యూనివర్సిటీ, యూసిఎల్ఏ, ఐఐటి మద్రాస్ వంటి అగ్రశ్రేణి విద్యాసంస్థల సరసన ఆంధ్రప్రదేశ్ తరఫున ఐఐఐటి శ్రీకాకుళం నిలవడం విశేషం. ఈ ఫెస్ట్ నిర్వహణ బృందంగా కటం నిఖిల్ తేజ, కాసిం వాలి దుడేకుల, ప్రవీణ్ కుమార్ చెరుకురి, జాన్ బాబు చదువులు, గుణ శ్రీ కిమ్మిడి ఎంపిక కావడం గర్వకారణం. రాబోయే అక్టోబర్ నెలలో ఈ గ్లోబల్ ఈవెంట్ ఘనంగా నిర్వహించనున్నారు. ఈ విజయంతో ఐఐఐటి శ్రీకాకుళం ప్రతిభను ప్రపంచానికి చాటిందని డైరెక్టర్ కె.వి.డి.జి. బాలాజీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. ముని రామకృష్ణ, డీన్ అకాడమిక్స్ డా. శివ రామకృష్ణ, డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డా. గేదెల రవి, ఫైనాన్స్ ఆఫీసర్ డా. వాసు, విభాగాధిపతి రమేష్ బాబు తదితరులు ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# కొత్తమ్మ తల్లి ఉత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాట్లు

## – డ్రోన్,సీసీ కెమెరాలతో ప్రత్యేక పర్యవేక్షణలో ఉత్సవాలు

## – జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి ఐపీఎస్





**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** ఈనెల 23 నుంచి 25 వరకు జరిగే కొత్తమ్మ తల్లి ఉత్సవాల్లో భాగంగా ల అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు,ఉచిత క్యూ లైన్లు దర్శనంలో సామాన్య భక్తులు సులభతరంగా అమ్మవారిని దర్శనం చేసుకునేలా పటిష్ట ఏర్పాట్లు జరగాలని ఆలయ నిర్వాహకులను,అధికారులను జిల్లా ఎస్పీ శ్రీ కె.వి మహేశ్వర్ రెడ్డి ఆదేశించారు. ఉత్సవాలలో ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పి అన్నారు. ఉత్తరాంధ్ర ఆరాధ దైవం శ్రీ శ్రీ శ్రీ కొత్తమ్మ తల్లి అమ్మవారు ఉత్సవాలకు ఏర్పాటు చేయనున్న పటిష్ట బందోబస్తు ఏర్పాట్లును గురువారం జిల్లా జిల్లా ఎస్పీ శ్రీ కేవీ మహేశ్వర్ రెడ్డి,జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ తో కలసి పరిశీలించారు. సెప్టెంబర్ 23,24,25, తేదీల్లో జరగనున్న కోటబొమ్మాళి కోత్తమ్మ తల్లి అమ్మవారి పండగకు ఉత్తరాంధ్రతో పాటు ఒరిస్సా రాష్ట్రం నుంచి కూడా అత్యధిక సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎటువంటి ఆటంకాలు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నందుకు జిల్లా పోలీస్, రెవిన్యూ యంత్రాంగా సిద్ధమైంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ కొత్తమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు.మూడు రోజుల పాటు జరుగును అమ్మవారి ఉత్సవాలకు సంబంధించిన బందోబస్తు ఏర్పాట్లపై ఆరా తీశారు. ప్రధానంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, బ్యారికేడ్లు, క్యూ లైన్లు ఏర్పాట్లు సక్రమంగా ఉండాలన్నారు. వాహనాలు పార్కింగ్ నకు ప్రత్యేక స్థలాలు కేటాయించి ఆయా నిర్దేశించిన ప్రదేశాల్లోనే వాహనాలు పార్కింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ ,సీసీ కెమెరాలను అనుసంధానం చేసి ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు.శోభాయాత్ర, గ్రామీణ క్రీడలు,ఎగ్జిబిషన్, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణలో భాగంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మూడు రోజులు పాటు జరిగే ఉత్సవాలకు తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం నిర్వహణ,పోలీసు బందోబస్తు నిమిత్తం అవసరమైన సిబ్బందిని కేటాయించి అన్ని శాఖల సమన్వయం తో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా అమ్మవారి ఉత్సవాలు జరిగేటట్లు ప్రత్యేక జాగ్రత్తలు,చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా ఎస్పీ దిశ నిర్దేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్ డి ఓ కృష్ణ మూర్తి, టెక్కలి సబ్ డివిజన్ డిఎస్పీ లక్ష్మణరావు,టెక్కలి రూరల్ సర్కిల్ సీఐ శ్రీనివాస్, కోటబొమ్మాళి పోలీసు స్టేషన్ ఎస్సై సత్యనారాయణ, ఆలయ అధికారులు, నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

## ముగ్గురు సచివాలయ సిబ్బందికి ప్రమోషన్

### పెరిగిన సిబ్బంది కొరత



**రావికమతం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** ముగ్గురు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ లకు ప్రమోషన్ ల తో మండలం లో సిబ్బంది కొరత ఎక్కువ అయింది. సచివాలయ సిబ్బంది కొరత తో ఇబ్బందులు ఎదుర్కంటున్నా నేపథ్యంలో ముగ్గురు కు ప్రమోషన్ లు వచ్చి బదలి కావడం మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందంగా మారింది. మండలం లో 22 సచివాలియా లకు గాను ప్రస్తుతం 15 మంది డిజిటల్ అసిస్టెంట్ లు మాత్రమే ఉన్నారు. వీరిలో గర్ణికం, మరుపాక, చీమలపాడు డిజిటల్ అసిస్టెంట్ లకు పంచాయతీ కార్యదర్శి లుగా ప్రమోషన్ వచ్చి మాకవరపాలెం, నక్కపల్లి మండలాలకు బదలి అయ్యారు దింతో ప్రస్తుతం మండలం లో డిజిటల్ అసిస్టెంట్ లు సంఖ్య 12 కు చేరింది. సిబ్బంది కొరత ఆదిగమించేందుకు ఇతర సచివాలయాలకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ శాఖ పరమైన ఉతర్వులు జారీ చేస్తున్నప్పటికి ప్రజా ప్రతినిధులు నుంచి మండల, జిల్లా స్థాయి అధికారులు పై వత్తిడి తెచ్చి సిబ్బంది కి జారీ చేసిన అదనపు భాద్యతల ఉత్తర్వులు రద్దు చేయంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సిబ్బంది కొరత ఆదిగిమించేందుకు జిల్లా అధికారుల చర్యలు ఏమిటి అన్నది వేచి చూడాలి.

## రామాపురంలో అన్నదానం



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** కొత్తూరు పంచాయితీ రామపురంలో కాలనీలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు డొక్కా సీతమ్మ వినాయకుని భోజనం వడ్డిస్తున్న కాన్సెప్ట్ పెట్టి గురువారం భారీ అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జ్యోతుల గణేష్,పందల సత్యగోవింద్,తిమ్మాపాత్రుని రాంప్రవీన్, నగిరెడ్డి మురళి, ఉగ్గిన సాయి, అట్ట నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి సభకు మండల నుంచి భారీగా తరలి వెళ్లిన కార్యకర్తలు



అచ్చుతాపురం సెప్టెంబర్ 11 అనకాపల్లిలో గురువారం బిజెపి తలపెట్టిన సారధ్యం కార్యక్రమానికి మండలం నుంచి బిజెపి కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు అయిన కుంద్రపు నాయుడు బాబు ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలు, కార్లు లో కార్యకర్తలు ఉత్సాహంగా వెళ్లారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ , అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడారి ఆనంద్ కుమార్ లు పాల్గొనున్న ఈ కార్యక్రమానికి ఎలమంచిలి నియోజవర్గ ఇన్చార్జ్ రాజన సన్యాసినాయుడు మండల పార్టీ అధ్యక్షులు కుంద్రపు నాయుడు బాబు, దొప్పర్ల సర్పంచ్ కొరుపోలు చిన్నారావు, సరోజ రావు స్వచ్ఛందంగా కార్యకర్తలు తరలివచ్చారని తెలిపారు.

## అన్న సమారాధనకు 5 వేల రూపాయలు వితరణ చేసిన ముత్యాల రాజేష్



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** వినాయకుని నవరాత్రి వేడుకలలో అన్నసమారాధన అంటే భక్తులు, కుటుంబ సభ్యులు, స్థానికులు అందరూ కలిసి భోజనం చేయడం అని ముత్యాల గార్మెంట్స్ అధినేత ముత్యాల వెంకటేశ్వరావు తనయుడు ముత్యాల రాజేష్ అన్నారు. స్థానిక నరసింగరావుపేటలోని వారి కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా అనకాపల్లి మండలానికి చెందిన నరసింగరావుపేట గ్రామం లో గల బాల సిద్ది వినాయక యూత్ వారు నిర్వహించబోయే అన్న సమారాధన కార్యక్రమానికి తన వంతు సహాయంగా 5000 రూపాయలను అందించారు.

ఈ సందర్భంగా ముత్యాల రాజేష్ మాట్లాడుతూ, హిందూ పంచాంగం ప్రకారం వినాయక చవితిని... గణేశుని జన్మదినంగా జరుపుకుంటారన్నారు . జ్ఞానం, సంపద కోసం ప్రతీ ఒక్కరూ గణేశుడిని పూజిస్తారన్నారు . దీనిలోని భాగంగానే ఈప్రాంతానికి చెందిన గణపతి భక్తులకు ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం సహాయం కూడా అన్నసమారాధన కు తమ వంతు చేసామన్నారు. ఈ మేరకు ముత్యాల రాజేష్ కుటుంబానికిబాల సిద్ది వినాయక యూత్ సేవా సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### మెడికల్ కళాశాలలు

## ప్రైవేటు పరం చేయడం సరికాదు

### : మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్



**నర్సీపట్నం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పగించడం సరికాదని, పీపీపీ విధానం ద్వారా మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు దారా దత్తం చేయడాన్ని అడ్డుకుంటామని మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ అన్నారు. గురువారం మాకవరపాలెం మండలం భీమ బోయినపాలెం వద్ద మెడికల్ కళాశాల భవనాలను మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, వైసీపీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. అనంతరం గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ పేదవాడికి ఈ రాష్ట్రంలో చోటు లేదన్నట్లుగా కూటమి ప్రభుత్వ పాలన ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి పథకాలనే పేరు మార్చి అందజేస్తున్నారన్నారు. అది కూడా పూర్తి స్థాయిలో అమలు చేయకుండా సూపర్ సిక్స్ సూపర్ హిట్ అనడం ఏంటని ప్రశ్నించారు. ఎప్పుడు జగన్ ను విమర్శించడం తప్పా చేసింది లేదన్నారు. రోగులకు మెరుగైన సేవలు అందించాలని గత ప్రభుత్వం రూ.500కోట్లతో మెడికల్ కళాశాల మంజూరు చేసిందన్నారు. ఈ కళాశాల పూర్తయితే పేదలకు వైద్యం, వైద్య విద్య ఉచితంగా అందే అవకాశం ఉంటుందన్నారు. దీన్ని ప్రైవేటుపరం చేయాలనుకోవడం సమంజసం కాదన్నారు. దీనిపై పెద్ద ఎత్తున భవిష్యత్ కార్యచరణ రూపొందిస్తామని, దీనిని కూటమి ప్రభుత్వం పిపిపి విధానంలో ప్రైవేటుకు అప్పగించడాన్ని అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల సన్యాసిపాత్రుడు, నాయకులు రుత్తల యర్రాపాత్రుడు, వైసీపీ ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీ నాయకులు, మండలాల నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల నిరసన




**పద్మనాభం, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఈనెల 11 నుంచి 19వ తేదీ వరకు ఉపాధ్యాయుల సమస్యలపై నిరసన కార్యక్రమాలు చేపట్టే భాగంగా విశాఖ జిల్లా లోని పద్మనాభం లో ఏ పీ టి ఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి సూర్యనారాయన ఆధ్వర్యంలో ఎపిటిఎఫ్ ముఖ్య కార్యకర్తలు నిరసన కార్యక్రమం లో భాగం గా నల్ల రిబ్బన్ ధరించడం మరియు నిరసన కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పద్మనాభం మండల ఏపీపీఎఫ్ అధ్యక్షులు ఆర్ మహేష్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డి ఏ లు ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేయాలని పిఆర్సి ప్రకటించాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీం పరిమితిని 25 లక్షలకు పెంచాలని నిరసన వారాన్ని ప్రకటించినట్లు తెలిపారు మరియు ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలకు కోతపెట్టే వైఖరిని ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తుంది అని అన్నారు తక్షణమే డిమాండ్ల సాధన కోసం నల్ల బ్యాడ్జీలతో మండల జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శన ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలను అందజేయడానికి సన్నద్ధమవుతున్నాము. అని తెలియజేశారు అలాగే సిఎస్కి వాట్సాప్ ద్వారా ఈమెయిల్ ద్వారా వినతులు అందజేయడానికి ప్రయత్నం చేస్తున్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం మండల ప్రధాన కార్యదర్శి కె గౌరి నాయుడు , మండల ఆడిట్ కమిటీ సభ్యులు మిగతా కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య విలయతాండవం..

**- నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలం... - విజయవాడలో జరిగే నిరుద్యోగి ఆవేదనా సదస్సును జయప్రదం చేయండి... - ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాస్ పిలుపు...**



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 17 న విజయవాడలో జరగనున్న 'నిరుద్యోగుల ఆవేదన సదస్సును ' జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాస్ పిలుపునిచ్చారు.గురువారం శ్రీకాకుళం పట్టణం క్రాంతి భవన్ లో నిరుద్యోగ ఆవేదన సదస్సుకు సంబందించిన గోడ పత్రికను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని,నిరుద్యోగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి 3 వేలు చెల్లించాలని,అమరావతి రాజధాని ప్రాంతాన్ని ఫ్రీ జోన్ గా ప్రకటించి అన్ని ప్రాంతాలవారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగ యువతకు 70 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,ప్రభుత్వవిద్యాలయాల్లో ప్రొపిసర్,లెక్షరర్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందితో పాటు లైబ్రరీలలో ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేయాలని,ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను అన్ని విభాగాల్లోనూ భర్తీ చేయాలన్నారు.అలాగే వాలంటీర్ లను కొనసాగిస్తూ వాలంటీర్ లలో విద్యార్హత ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో భర్తీకి అవకాశం కల్పించాలని, పేద నిరుద్యోగ యువతకు ఉచిత స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి ఉచితంగా మెటీరియల్ ను అందించాలనే డిమాండ్లతో ఈ రాష్ట్ర నిరుద్యోగ సదస్సును నిర్వహించడం జరుగుతోందన్నారు.కావున ప్రభుత్వం శాసనసభ సమావేశాల్లో ఈ అంశాలపై చర్చించి,నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలన్నారు.అదేవిధంగా ఈనెల 17న విజయవాడలో జరగనున్న నిరుద్యోగుల ఆవేదన సదస్సుకు జిల్లాలోని యువత,నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఏఐవైఎఫ్ టౌన్ కన్వీనర్ వై. వేణు, ఏఐవైఎఫ్ నాయకులు రామోజీ, కిషోర్, భాస్కర్, మన్మధ, ప్రశాంత్, జీవన్ తదితరులు పాల్గొన్నారు

## పాము కాటుతో మహిళ మృతి..



**నరసన్నపేట, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం శివరాంపురం గ్రామానికి చెందిన తోలాపి రమణమ్మకు ఈనెల 5వ తేదీన తన గృహంలో పాము కరవడంతో వెంటనే నరసన్నపేట ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించారు. ప్రధమ చికిత్స అనంతరము మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు. అక్కడ ఆమె చికిత్స పొందుతూ గురువారం ఉదయం మరణించినట్లు భర్త తోలాపి సూర్యనారాయణ తెలియజేశారు. వీరికి ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె కలరు. తోలాపి రమణమ్మ భర్త సూర్యనారాయణ గురువారం నరసన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. నరసన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్. దుర్గా ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రారంభమైన క్రీడా పోటీలు



**సారవకోట, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** స్కూల్ క్రీడలు ఫెడరేషన్ లో భాగంగ సారవకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద మండల స్థాయి మండల స్థాయి క్రీడా పోటీలు క్రీడా పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి కబడ్డీ వాలీబాల్ కోకో పోటీలు సారవకోట అలుదు కేజీబీవీ తరలి బుడితి చిమ్మకిట్టాలపాడు పాఠశాల విద్యార్థులు సుమారు 300మంది వరకు ఈ పోటీల్లో పాల్గొన్నారు ఇందులో బెస్ట్ టీవీ లను గుర్తించి టెక్కలి డివిజన్ స్థాయికి పంపిస్తారని ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ రామరాజు మాస్టారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎం.వి రమణ ఎంఈఓ 2 కే భూలక్ష్మిసారవకోట హెచ్ఎం రామకృష్ణారావు హెచ్ఎం జి రాము సారవకోట పిడి త్రివేణి హిందీ పండిట్ జి అప్పారావు జి అప్పారావు పిడి రవి పాల్గొన్నారు.

## మహిళలు-పిల్లల సంక్షేమంపై అవగాహన




**శ్రీకాకుళం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** మహిళలు, పిల్లల భద్రత కోసం చట్టాలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉంటేనే లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సమర్థవంతంగా అందుతాయని జిల్లా మహిళా, శిశు అభివృద్ధి శాఖ సాధికారత అధికారిణి ఐ.విమల అన్నారు. జిల్లాలో సంకల్ప్ పేరిట 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం కొనసాగుతోంది. దానిలో భాగంగా గురువారం జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె సమావేశానికి అధ్యక్షత వహిస్తూ మహిళలు, పిల్లల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చట్టాలపై అధికారులు, ఫ్రంట్‌లైన్ వర్కర్లకు అవగాహన కల్పించారు. బేటీ బచావో%-%బేటీ పడావో, పిసిపిఎన్డిటి యాక్ట్, ఎంటీపీ యాక్ట్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్ నిర్వహించారు. ఈ సమావేశంలో పీసీపీఎన్‌డీటీ కమిటీ సభ్యురాలు డి.విజయలక్ష్మి, నోడల్ ఆఫీసర్, జిల్లా మిషన్ కోఆర్డినేటర్, సీడీపీవోలు, డీసీపీవో, వన్ స్టాప్ సెంటర్ కౌన్సిలర్, డివి సెల్ లీగల్ కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కుటుంబాలకు బీమా చెక్కులు పంపిణీ



**పాయకరావుపేట, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** వేర్వేరు ప్రమాదాల్లో మృతి చెందిన ఇద్దరు జనసేన క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు రూ. 5 లక్షలు చొప్పున బీమా చెక్కులను జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి గెడ్డం బుజ్జి గురువారం అందించారు.గుంటపల్లి గ్రామానికి చెందిన సుంకర తరుణ్ కుమార్,అరట్లకోట గ్రామానికి చెందిన గంగిరెడ్ల వెంకట అప్పారావు ఇటీవలే వేర్వేరు ప్రమాదాలో మృతి చెందారు.వీరి కుటుంబ సభ్యులను గెడ్డం బుజ్జి పరామర్శించి చెక్కులను అందించారు. వారి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకుని పార్టీ అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గెడ్డం చైతన్య, మండల అధ్యక్షుడు యగదాసు నానాజీ,పట్టణ అధ్యక్షుడు ఆచంట దొర,నారపురెడ్డి పద్మావతి, తుమ్మల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పి టి ఎఫ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన..



**పోలాకి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం చీడివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు చింతాడ ధర్మారావు ఆధ్వర్యంలో గురువారం పాఠశాలకు నల్ల బ్యాడ్జీలతో హాజరై నిరసన తెలియజేశారు. ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏపీటీఎఫ్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు ఈ నిరసన కార్యక్రమం తెలియజేసినట్లు ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు చింతాడ ధర్మారావు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులను బోధనేతర పనులకు ఉపయోగిస్తుందని, అనవసరపు యాప్ లతో ఉపాధ్యాయులను ఒత్తిడి గురి చేస్తుందని ఆయన అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు లబ్ధి చేకూర్చే 12వ పిఆర్సిని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత పి ఆర్ సి, డి ఏ ల ఆర్థిక బకాయిలను, ఎర్నుడు లీవ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ,బకాయి పడ్డ నాలుగు డిఏలను వెంటనే చెల్లించాలని ,"మెమో నెంబర్ 57" తక్షణం అమలు చేయాలని ,ఈ హెచ్ ఎస్ పరిమితిని "25 లక్షలకు" పెంచాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల న్యాయమైన కోరికలు పరిష్కరించాలని ధర్మారావు, ఇతర ఉపాధ్యాయులు సూచించారు.

## మబగాంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్..



**పోలాకి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం మబగాం ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలను శుక్రవారం నిర్వహిస్తున్నట్లు పోలాకి మండల వ్యాయామ ఉపాధ్యాయులు తెలియజేశారు. మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు ఈ పోటీలో పాల్గొనవచ్చునని, ప్రతిభ చూపిన క్రీడాకారులని ఎంపిక చేసి డివిజన స్థాయి ఆట్ల పోటీలకు పంపించడం జరుగుతుందని వీరన్నారు. మండల స్థాయి క్రీడా పోటీలకు హాజరయ్యే క్రీడాకారులకు మధ్యాహ్న భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు. వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడా పోటీల నిర్వహణకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

## ఏఎంసీ చైర్మన్‌ను కలిసిన బిజెపి నాయకులు



**టెక్కలి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కూటమి ఎన్డీఏ ప్రభుత్వంలో శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మార్కెటింగ్ ఏఎంసీ చైర్మన్ గా నియమితులైన టీడీపీ మండలం అధ్యక్షుడు బగాది శేషు ను మండల బిజెపి అధ్యక్షుడు,కోటబొమ్మాళి మార్కెటింగ్ ఏఎంసీ డైరెక్టర్ జర్జాన రాంజీ ఆధ్వర్యంలో బగాదిశేషు ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి అన్నెపు ఉమామహేశ్వరరావు,మండల ప్రధాన కార్యదర్శిలు నీతింటి రాజారావు,శాసనపురి శ్రీను,మండల ఉపాధ్యక్షులు పోతూజు నాగేంద్ర, స్టేట్ కౌన్సిల్ మెంబర్ జన్ని పరమేశ్వరరావు,యువ మోర్చ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ధూపాన రాజ్ కుమార్ రెడ్డి,సీనియర్ నాయకులు కామేశ్వర్ రెడ్డి, రమణ టెక్కలి బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గోవడం జరిగింది.

# పి హెచ్ సిని పరిశీలించిన ఏపీఎంఎస్ఐడిసి అధికారులు



**దేవరాపల్లి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు గురువారం సందర్శించారు. డిఈఈ ఏ.నాగేశ్వరరావు, జెఈఈ నరేంద్రరెడ్డి ఈ సందర్శనలో భాగంగా బిపిహెచ్ యూనిట్ ఏర్పాటుకు ఇటీవల మంజూరైన రూ.50 లక్షల నిధుల నేపథ్యంలో భవన నిర్మాణ మ్యాప్‌కు కావాల్సిన కొలతలు వేశారు. ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో నిర్మాణ దశలో ఉన్న అదనపు భవనాన్ని కూడా పరిశీలించారు. పీహెచ్సీకి అవసరమైన మౌలిక వసతుల వివరాలను వైద్యాధికారిణి డాక్టర్ ఈ.పూజ్య మేఘనను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను సమయానికి పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి




**నర్సీపట్నం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన నర్సీపట్నంలో చోటు చేసుకుంది. పట్టణ ఎస్ఐ జి ఉమామహేశ్వరరావు అందించిన వివరాల ప్రకారం మున్సిపాలిటీలోని శివపురంకు చెందిన అండలూరి సూరిబాబు (37) బుధవారం ఉదయం స్థానిక శివపురం వద్ద ఉన్న చెరువు వద్దకు బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడిపోయి ఊపిరి ఆడక మృతి చెందాడని తెలిపారు. ఈ సంఘటనపై అందిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

**: ఎమ్మెల్యే కొణతాల**



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయని, తాళ్లపాలెం గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి,ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని తాళ్లపాలెం గ్రామంలో 50 లక్షలతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్,రూ. 8లక్షలతో శ్రీ నూకాంబిక అమ్మవారి గుడి ఆవరణంలో సీసీ రోడ్డు ప్లాట్ఫామ్,రూ. 8లక్షలతో తాళ్లపాలెం రామాలయం ఆవరణంలో సీసీ రోడ్డు ప్లాట్ఫామ్, తాళ్లపాలెం సంత ప్రాంతంలో గ్రామ స్వరాజ్య సమితి ఆధ్వర్యంలో పంచాయతీ, నాబార్డ్ నిధులతో నిర్మించిన షెడ్లు, రూ.20లక్షలతో బంగారయ్యపేట గ్రామంలో శివాలయం ఆవరణంలో సీసీ రోడ్డు ప్లాట్ఫామ్,మేకల మేళ దగ్గర సీసీ రోడ్డు ప్లాట్ఫామ్ లను ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. త్వరలోనే ప్రతి ఇంటికి కూడా మంచిని అందించాలని ఈ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కాయల మురళీధర్, గొంతిన శ్రీనివాసరావు, ఉగ్గిన రమణ మూర్తి, సిదిరెడ్డి శ్రీనివాసరావు, డాక్టర్ గల్లా రాజు, ఉల్లింగల రమేష్, కర్రి సత్యనారాయణ, కర్రి గోవింద,కర్రి లోవ రాజు, దాడి నాగరాజు , నయనం శెట్టి రమణారావు,గ్రామ స్వరాజ సమితి కార్యదర్శి బద్ది రాము, ఎంపీడీవో ధర్మారావు, తహసిల్దార్ తిరుమలరావు,ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ ఎస్.సుమా, వ్యవసాయ శాఖ అధికారి స్వప్న, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఆసుపత్రికి ప్రహరీ గోడ నిర్మించాలని, విద్యుత్ మీటర్ అనుమతి ఇప్పించాలని వైద్య అధికారి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ను కోరారు.

# దేవరాపల్లిలో విభజన వాతావరణం

**– ఉదయం మంచు, మధ్యాహ్నం ఎండ, సాయంత్రం వర్షం**



**దేవరాపల్లి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** దట్టమైన మంచు కురవడంతో దేవరాపల్లిలో ఆహ్లాదకరంగా వాతావరణం మారింది. ఏజెన్సీ ప్రాంతాల్లో మాదిరిగా గురువారం తెల్లవారుజామున వర్షాన్ని తలపించే విధంగా విపరీతమైన మంచు కురిసింది. వేరే ప్రాంతాలకు ఉద్యోగ నిమిత్తం, ఇతర పనుల కోసం వెళ్లే ద్విచక్ర వాహనాదారులు ఇబ్బందులుకు గురయ్యారు. ఉదయం మంచు కురిసింది, మధ్యాహ్నం తీవ్రమైన ఎండ, సాయంత్రం భారీ వర్షంతో విభిన్న వాతావరణం చోటుచేసుకుంది. ఈ విభిన్న వాతావరణంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

# జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం

**చింతల బంగారు నాయుడు కుటుంబానికి ఐదు లక్షలు బీమా**



**సబ్బవరం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** బీసబ్బవరం మండలం, అసకపల్లి గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు చింతల బంగారు నాయుడు ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వారి కుటుంబానికి అండగా నిలబడుతూ 5 లక్షల బీమా చెక్కును పంపించడం జరిగింది. ఆ చెక్కును ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు మరియు పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు ఆదేశాల మేరకు , జనసేన మండల అధ్యక్షులు కర్రి.కనకరాజు, అసకపల్లి సర్పంచ్ కర్రి నర్సింగరావు మరియు స్థానిక నాయకులతో కలిసి ఆ కుటుంబానికి చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా క్రియా వాలంటీర్ కర్రి కనకరాజు పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా పంపించిన లెటర్ ను చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో చింతల శ్రీను, చింతల అప్పలరాజు, ఏనుగుల సత్తిబాబు కరణం పండు, సుంకరి శివ, పల్లి మంగరాజు,కర్రీ శివ, కర్రి రాము, కరణం వాసు, లగ్గిశెట్టి సాయి, సత్యవరపు సాయి, నున్న గొప్పల రమేష్, గవర ఈశ్వర మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు సన్మానం



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్:** అచ్చుతాపురం మండలం కొండకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉజ్వల చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీలో నూతనంగా ఎంపికైన ఐదుగురు ఉపాధ్యాయులు కు(కిలాడి బాల స్వామి,గుబ్బల శిరీష,యాదగిరి భాస్కరరావు,గుబ్బల విజయ్ కుమార్,ఐతు హేమలత) సన్మాన కార్యక్రమం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్లారెడ్డి శంకర్ ప్రసాద్ , మారిశెట్టి వెంకట అప్పారావు నాగలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా శంకర్ ప్రసాద్ గారు మాట్లాడుతూ గతంలో నేను పనిచేసిన పాఠశాలలో ఐదుగురు విద్యార్థులు ఎంపిక అవడం మాకు ఎంతో గర్వకారణంగా ఉంది అని, కొండకర్ల విద్యార్థులు అంటే ఎంతో ప్రతిభావంతుల గల వారిని, ఐదుగురు విద్యార్థులు ఎంపిక అవడం అంటే అంత ఆసామాసి విషయం కాదని, విద్యార్థులు అందరూ వీరిని ప్రేరణగా చేసుకొని రాబోవు రోజుల్లో మరింతగా ముందుకు వెళ్లాలని, కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి మన గ్రామానికి మరియు తల్లిదండ్రులకు మరియు పాఠశాలలకు పేరు తీసుకురావాలని తెలిపారు. వెంకట అప్పారావు గారు మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో ఉద్యోగాలు సంపాదించడం అనేది ఎంతో కష్టంతో కూడుకున్న విషయం అని, ఇటువంటివారిని మరింతగా ప్రోత్సహిస్తే మరింత మంది విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాల వైపు అవకాశం కల్పించిన వారు అవుతామని, పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను మరియు వాటి సౌకర్యాలు అందించడానికి నేటి ఉపాధ్యాయులు ఎంతో సిద్ధంగా ఉన్నారని, ప్రభుత్వ పాఠశాల లో నైపుణ్యం గల ఉపాధ్యాయులు ఉన్నారని వారిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ మొల్లీ కృష్ణారావు, ఉజ్వల చారిటబుల్ సొసైటీ ప్రతినిధులు కోటీని వెంకటరమేష్, ఎడ్ల శ్రీను, ముప్పిన లక్ష్మణరావు, కారుకుండి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## వారధి పోటీల్లో నలుగురు విద్యార్థులు ఎంపిక



**హిరమండలం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ,గురువారం మండల విద్యాశాఖ, మరియు హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, క్లస్టర్ కాంప్లెక్స్ పరిధిలో, నిర్వహించిన, మండల స్థాయి వారధి కాంపిటీషన్స్ లో, డిబైటింగ్ విభాగం నుండి, హిరమండలం కేజీబీవీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న, పిండి. యామిని వాలి పిల్లి, రూప. ఇద్దరూ విన్నర్స్ గా విజయం సాధించగా నుండి గవర్నమెంట్ హై స్కూల్ హిరమండలంలో పదో తరగతి చదువుతున్న, శ్రీ పాలీ పండా, మరియు. నల్ల కీర్తన, విన్నర్స్ గా, నిలిచినట్లు, మండల విద్యాశాఖ అధికారులు, 1 2, కె. రాంబాబు, ఎస్. దాలయ్య ప్రకటించారు. ఈ పోటీలకు గాను, మండలంలో గల ఐదు పాఠశాలల నుండి, సుమారు 25 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నట్లు, క్లస్టర్ కాంప్లెక్స్ చైర్మన్ టీ. కేశవరావు ప్రకటించారు. జడ్జిలుగా ఎస్పీ. అనిత రాణి , సిహెచ్. సత్యనారాయణ లు వ్యవహరించారు.అదేవిధంగా ,ఈ వారధి కాంపిటేషన్ పోటీల నిర్వహణకై, వివిధ పాఠశాల నుండి వచ్చిన ఆయా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఇక్కడ పాఠశాలలో సహకరించిన తమ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రణభేరి పోస్టర్ ఆవిష్కరణ



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** ఆర్థిక విద్యారంగ సమస్యలపై యుటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గురువారం కోటబొమ్మాళి ఎం ఆర్ సి కార్యాలయం దగ్గర పలువురు ఉపాధ్యాయులు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. 2025 సెప్టెంబర్ 17 నుండి 19 వరకు శ్రీకాకుళం జిల్లాలో రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. దీనిలో భాగంగా పలు డిమాండ్లను చేశారు. 1. 12వ పిఆర్సి కమిషన్ను వెంటనే నియమించాలి తక్షణమే ఐర్ ప్రకటించాలి 2. పెండింగ్ లో ఉన్న డి ఏ లను ప్రకటించాలి. 3. సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. 4. మెమో 57ను తక్షణమే అమలు చేయాలి. 5. పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి. 6. ఉపాధ్యాయులను బోధ నేతర పనుల నుండి విముక్తులు చేయాలి. జిల్లా కార్యదర్సులు వాసుదేవరావు, నారాయణరావు, సింహాచలం, ఆనందరావు, మన్మథ రావు, తవితమ్మ, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో వ్యక్తి మృతి



**ఎల్ఎన్ పేట, సెప్టెంబర్ 11, క్రైమ్‌న్యూస్:** మండలంలోని బనవరాజుపేట గ్రామానికి చెందిన వాన అప్పలనాయుడు (37) పాముకాటుకు గురై మృతి చెందాడు. వివరాల ప్రకారం అప్పలనాయుడు గురువారం ఉదయం పొలంలో ఎరువులు చల్లుతున్న సమయంలో కాలుకి పాము చుట్టుకుని కాటువేసింది. వెంటనే అప్పలనాయుడు స్థానికులకు, కుటుంభ సభ్యులకు వెంటనే తెలియజేయడంతో వెంటనే 108లో శ్రీకాకుళం రిమ్స్ తరలించగా అంబులెన్స్ లో చికిత్సపొందుతూ మృతి చెందారు. ఈయనకు భార్య కుమారి, తల్లి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ ఘటనతో కుటుంభ సభ్యులతో పాటు,గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి.

# వైద్య సిబ్బంది నిర్లక్ష్యం..

## బంధువులు మండిపాటు

**- నౌపడ పిహెచ్సిలో సిబ్బంది గ్రూపు రాజకీయాలు**

**- వృద్ధులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కొంతమంది సిబ్బంది**



**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** కుక్క కాటు బాధితులకు వైద్య సిబ్బంది చికిత్స చేయడంలో జాప్యం చేయడంతో బంధువులు ఆగ్రహానికి గురయ్యారు. చికిత్స పై ప్రశ్నించడంతో నిర్లక్ష్య సమాధానం చేయడంతో మండిపడ్డారు. ఈ ఘటన మండలంలో నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఉదయం 6 గంటలకు జరిగింది. నౌపడ గ్రామానికి చెందిన రోకళ్ళ రాజేష్ అనే యువకుడు పై పిచ్చికుక్క దాడి చేసి తీవ్రంగా గాయపడ్డాడు. రక్తస్రావం ఎక్కువ కావడంతో ఉదయం 6 గంటలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వస్తే డ్యూటీలో ఉన్న స్టాఫ్ నర్స్ నిర్లక్ష్యం వహించడంతో సిబ్బందిపై బంధువులు మండిపడి వెంటనే వైద్యాధికారిణి కు స్టాఫ్ నర్స్ పై ఫిర్యాదు చేసినట్లు బంధువులు తెలిపారు. ఒపీలో ఉన్న స్టాఫ్ నర్స్, ఎఫ్ ఎన్ ఓ , అటెండర్ గ్రూపు రాజకీయాలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సొంత గ్రామం, సొంత మండలంకి చెందిన సిబ్బంది కావడంతో పీహెచ్సీ కి వస్తున్న వృద్ధులు మరికొందరు రోగులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని బాధితులు నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. పలాస నుండి వస్తున్న ఓ సిబ్బంది ప్రైవేటుగా మందులు తెచ్చి రోగులకు అమ్ముతున్నట్లు తెలుస్తోంది. సిబ్బంది నిర్లక్ష్యంపై స్థానికులు గ్రామ పెద్దల దృష్టిలో పెట్టినట్లు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేయండి



**నందిగాం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** గ్రామ అభివృద్ధికి ప్రణాళికను సిద్ధం చేయాలని ఎంపీడీవో కుమార్ పట్నాయక్ సూచించారు మండలం హర్షబడ పంచాయతీ సవరలింగపురం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి విశ్వేశ్వరరావు అధ్యక్షతన గురువారం నిర్వహించిన ఆది కర్మయోగి గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు గిరిజనులకు అన్ని వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## ఇంజక్షన్ వికటించి మహిళ మృతి

**- ఆర్ యం పి డాక్టర్ నిర్వాకం**

**- సుమారు ఐదు గంటల హై డ్రామా తర్వాత కేసునమోదు ?**

**- శవాన్నిపోస్ట్ మార్టం కోసం పాతపట్నం ఆసుపత్రికి తరలింపు**



**కొత్తూరు, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండల ప్రధాన కేంద్రం నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద ప్రజా వైద్యశాల లో ఆర్ యం పి డాక్టర్ చేసిన వైద్యం వికటించి సుమారు 55 ఏళ్ల కిల్లారి తేజాలు అనే మహిళ మృతిచెందింది. ఈ ఘటన జరిగిన ఐదు గంటల హై డ్రామా తర్వాత మృతురాలు భర్త కిల్లారి తవిటి నాయుడు పోలీసులకు ఇచ్చిన పిర్యాదు మేరకు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ యం డి అమీర్ అలీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మన్యం జిల్లా భామిని మండలం ఘనసర గ్రామానికి చెందిన కిల్లారి తవిటి నాయుడు తన భార్య తేజాలకు వంట్లో భాగులేదని బండిపై కొత్తూరు నాలుగు రోడ్ల కూడలిలో గల శ్రీ సాయి ప్రజా వైద్యాశాల ఆర్ యం పి డాక్టర్ వై నాగేశ్వరరావు దగ్గరకు వైద్యం కోసం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో తీసుకొని వచ్చాడు. డాక్టర్ నాగేశ్వరరావు ఇచ్చిన ఇంజక్షన్ వికటించడం వలన చనిపోయినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు.తేజాలు చనిపోయిన వెంటనే ఆర్ యం పి డాక్టర్ క్లినిక్ నుండి కనిపించక పోవడం గమనార్హం.ఐతే క్లినిక్ ప్రక్కన మెడికల్ స్టోర్స్ మూసివేశారు.మృతురాలు తేజాలు కు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ సమయంలో కోడలకు వంట్లో బాగులేదని చికిత్స కోసం విశాఖ వెళ్లారు, ఈ సంఘటన జరిగిన తర్వాత సుమారు ఐదు గంటల కాలం హై డ్రామా చోటు చేసుకొంది. నాలుగు రోడ్ల జంక్షన్ లో పెద్ద ఎత్తున ప్రజలు గుమిగూడారు. వీరిని పోలీసులు అదుపు చేసిన జనం తగ్గు ముఖం పట్టలేదు. భామిని మండలానికి చెందిన కొంత మంది నేతలు ప్రైవేట్ డాక్టర్లు జరిపిన రాజీ ప్రయత్నాలు విఫమాయ్యాయి. ఈ సమయంలో కొంత మంది రహస్యం గా జిల్లా పోలీస్ సూపరెండెంట్, జిల్లా కలెక్టర్ ఫోన్ ద్వారా పిర్యాదు చేసినట్లు సమాచారం. సంఘటనపై జిల్లా యస్ పి ఆరా తీసినట్లు తెలిసింది. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాది కారి అనిత దర్యాప్తు జరిపి నివేదిక అందజేయాలని కురిగాం మెడికల్ ఆఫీసర్ పెద్దిన ప్రసన్న కుమార్ కు ఆదేశించారు.ఈ విషయం పై ఆయనను ప్రశ్నించగా చికిత్స కోసం వచ్చిన తేజాలకు హై బిపి ఉండడం తో ఫ్లూయడ్స్ లో మోనోసఫ్ ఎక్కించడం ఊపిరి తిత్తి లలో నీరు చేరి చనిపోయి ఉండవచ్చునని ప్రాథమికం గా గుర్తించినట్లు తేలిపారు.పూర్తి నివేదిక ఇవ్వనున్నట్లు ఆయన అన్నారు. ఆర్ యం పి డాక్టర్ వేసిన ఇంజక్షన్ సీసాలను పోలీసులు స్వాదీనం చేసుకొన్నారు. ఆర్ యం పి డాక్టర్ కు వైద్యం చేయడానికి అనుమతులు ఉన్నాయా లేదా అన్నవిషయం పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈ విషయం పై యస్ ఐ యం డి అమీర్ అలీ వద్ద ప్రస్తావించగా మృతురాలు భర్త ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు శవ పంచనామా అనంతరం పోస్ట్ మార్టం కోసం పాతపట్నం ఆసుపత్రి కి తరలించనున్నట్లు తెలిపారు.

# టెక్కలి జిల్లా ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా పునరుద్ధరణ



**టెక్కలి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు టెక్కలి నియోజకవర్గ శాసన సభ్యులు మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు మరియు కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారంతో టెక్కలి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 200 పడకలు ఆసుపత్రిని మంజూరు చేసినందుకు గాను ఈ రోజు టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రిలో సీఎం మరియు కింజరాపు అచ్చెన్నాయుడు, కింజరాపు రామ్మోహన్ నాయుడు చిత్రపటాలకు టెక్కలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరిరావు ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో నాయకులు మాట్లాడుతూ టెక్కలి నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధి చెయ్యాలన్న తెలుగుదేశం పార్టీ తోనే సాధ్యం అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో హనుమంతు రామకృష్ణ, మట్ట పురుషోత్తం, మామిడి రాము,కోళ్ల లవకుమార్,పోలాకి షణ్ముఖ్ రావు, మెండ దమయంతి,బెహర కాళీ కృష్ణవేణి, బసవల అప్పలస్వామి,దల్లి ప్రసాద్ రెడ్డి,రెయ్యి ప్రీతీష్ చంద్ర,పరపటి చిన్నయ్య రెడ్డి, గండి సూర్యనారాయణ,పేర మురళి, కెల్లి శ్రీరాములు, అల్లు తులసి, ప్రఫుల్ల పరిడ, బగాది హరి,గున్న రమణ, గండి చంద్ర రావు,పంగ మన్మదరావు,మంచాల సింహాచలం,దారపు రాము,గండేటి భీమారావు,చల్ల అప్పన్న,బొడ్డేపల్లి లచ్చు, సలాన వినోద్ కుమార్, పినిమింటి ఎర్రయ్య,యాళ్ల మల్లేష్, మామిడి నారాయణ, పెడాడ బలరాం, పొట్నూరు చిరంజీవి, పువ్వల ఢిల్లీ, పినకాన దేవానంద్, సతీవాడ లచుమయ్య, గేదిల రమణయ్య,కొనారి శంకర్, సీపాన సంజీవ్, బగాది సునీల్,కొఠారి పండా,మక్కా శంకర్ రెడ్డి,గుంట్రోత్తు గణేష్,శ్రీను,బొడ్డేపల్లి షణ్ముఖ,మరియు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీఎస్సీ 2003 విద్యార్థులు ఎంఆర్ఓ ఆఫీసు వద్ద ధర్నా

## మెమో నెంబరు 57 అమలు చేయాలని ఎమ్మార్వోకు టీచర్లు వినతి పత్రం



**నర్సీపట్నం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** 003 డీఎస్సీ ఉపాధ్యాయులు నర్సీపట్నం ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎమ్మార్వో రామారావుకు వినతిపత్రం అందజేశారు సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా మిగిలిన న్యాయపరమైన డీఎస్సీ 2003 పాత పింఛను సమస్య టీచర్లు తెరమీదకు తీసుకువచ్చారు .మెమో నెంబర్ 57 అమలు చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ 2003 రాష్ట్ర ఫోరం ఆధ్వర్యంలో గురువారం రాష్ట్రంలో అన్ని తాలూకా కేంద్రాల ముందు నల్ల రిబ్బను ధరించి..నిరసన తెలిపి తహసీల్దార్ లకు వినతి పత్రం అందించడం జరిగింది అనకాపల్లి జిల్లా నర్సీపట్నం డివిజన్ పరిధిలో డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో తహసీల్దార్, నర్సీపట్నం మరియు తహసీల్దార్ ,కోటవురట్ల వారికి వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల డీఎస్సీ 2003 బ్యాచ్ ఉపాధ్యాయులు అనివార్యంగా సిపిఎస్ ధానంలోకి బలవంతంగా నెట్టబడ్డారు. డీఎస్సీ 2003 నోటిఫికేషన్ రూల్స్ లో లేని ఈ సిపిఎస్ విధానం నిర్బంధంగా వర్తింపజేశారని ఆవేదన వ్యక్తం చేశారు.అయితే ఈమధ్య కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మెమో నెంబర్.57 ప్రకారం ప్రభుత్వాల ఆలస్యం వల్ల నియామకాలు ఆలస్యం అయిన డీఎస్సీ 2003 బ్యాచ్ లాంటి ఉద్యోగులకు ఓ పి ఎస్ వర్తింపజేయవచ్చని కేంద్రం ఇచ్చిన ఈ ఆదేశం ప్రకారం చాలా రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్ లో ఉన్న వేలాది ప్రభుత్వ ఉద్యోగులను ఓ పి ఎస్ విధానం లోకి తెచ్చారని చెప్పారు.అలాగే ఈ మధ్యనే తెలంగాణ హైకోర్టు కూడా 2003 బ్యాచ్ వారికి పాత పెన్షన్ వర్తింపు చేయాలని ప్రభుత్వాన్ని నిర్దేశించింది...పై అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ 2003 బ్యాచ్ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని తహసీల్దార్ నర్సీపట్నం వారికి వినతి పత్రం అందజేశారు..ప్రభుత్వం వెంటనే స్పందించాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులను కలుపుకుని ఇంకా ప్రత్యక్ష నిరసనలకు దిగుతామని తెలియజేశారు.. డీఎస్సీ 2003 రాష్ట్ర ఫోరం నాయకులు శ్రీ చుక్కల రాము, డివిఆర్ మూర్తి, కనక మహలక్ష్మి అశోక్,ప్రభాకర్,హరికృష్ణ, జి. శ్రీరామమూర్తి,చిక్కాల శ్రీను,సతీష్ మరియు సిహెచ్ మల్లునాయుడు కె రాము,వరాహల బాబు పాల్గొన్నారు.

## యూరియా కోసం బారులు తిరిన రైతులు



**రావికమతం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** మండలంలో అర్జాపురం రైతు సేవా కేంద్రం వద్ద యూరియా కోసం రైతులు గురువారం బారులు తీరారు. రైతు సేవా కేంద్రానికి 12 టన్నుల యూరియా వచ్చిందని అధికారులు సమాచారం ఇచ్చారు. దీంతో రైతులు యూరియా కోసం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ గ్రామంలో 460 ఎకరాల్లో వరి పైరు సాగులో ఉందన్నారు వీటికి 24 టన్నులు యూరియా అవసరమని వ్యవసాయ అధికారులు లెక్క కట్టారు. ఈ సీజన్ ప్రారంభంలో ఈ రైతు సేవా కేంద్రానికి 12 టన్నులు యూరియా సరఫరా చేసామని వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబు తెలిపారు. తాజాగా గురువారం సరఫరా చేసిన 12 టన్నులతో ప్రస్తుతానికి ఈ గ్రామంలో వరి పొలానికి యూరియా సరిపోతుందని ఆయన తెలిపారు. ఇతర గ్రామాల నుంచి రైతులు ఏరియా కోసం రావడం వలన ఇక్కడ రద్దీ ఏర్పడిందని చెప్పారు.

## రాజ్ మా విత్తనాలను సద్వినియోగం చేసుకోండి



**డుంబ్రిగుడ, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం సబ్సిడీతో గిరి రైతులకు పంపిస్తున్న రాజ్మామా విత్తనాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని స్థానిక కంద్రం పంచాయతీ సర్పంచ్, ఫోరం మండల అధ్యక్షులు కె హరి చెప్పారు . ఆ పంచాయతీ కేంద్రంలో గురువారం రైతులకు ఆయన విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీసుకున్న విత్తనాలను బయట మార్కెట్లకు విక్రయించకుండా సాగు చేసి ఆర్థికంగా అభి వృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎస్ ఆనంద్, పంచాయతీ కార్యదర్శి లెక్కల వాణి, వార్డు సభ్యులు బాలుమొత్తి, బలరాం ,శోభన్, కృష్ణ, పిసా ఉపాధ్యక్షులు పట్నాయక్,గిరి రైతులు పాల్గొన్నారు.

## ఆక్రమంగా ప్రభుత్వ భూముల్లో నుంచి రోడ్లు వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**- తాసిల్దార్ ఆఫీస్‌లో డిటి శ్యాముకు వినతిపత్రం అందజేసిన ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు**



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం దుత్తూరు రెవెన్యూలో గల ఉన్న ప్రైవేటు వ్యక్తుల లేఅవుట్లకు ప్రస్తుతం ఉన్న ఎనర్జీ ఎస్ రోడ్డు ఇరువైపులా గడ్డ వాగును కప్పి రోడ్డుకు ఇరువైపులా భూమిని చదును చేస్తూ రోడ్డు వేయడానికి సన్నిహాలు చేస్తున్నారు దుత్తూరు గ్రామ సర్పంచ్ మరియు అధికార పార్టీ తెలుగుదేశం పార్టీ లీడర్ సహాయముతో ప్రైవేట్ వ్యక్తుల వద్ద రోడ్డు వేయడానికి కోటి రూపాయలు డీల్ కుదుర్చుకున్నారని గ్రామస్తులకు ఎటువంటి సమావేశం పెట్టకుండా సంపాదించుకుంటూ రోడ్డు వేస్తున్నారు ఇది తెలుసుకొని గ్రామ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు స్థానిక ఎమ్మార్వో ఆఫీసులో ఫిర్యాదు చేశారు ఫిర్యాదు చేయగా రెవెన్యూ అధికారులు వెళ్లి పనులను నిలిపివేశారని మాజీ సర్పంచ్ జూనియర్ నాగేశ్వరరావు తెలిపారు దీనిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని మా గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను దుర్వినియోగం చేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుకుంటున్నారు.

## గడ్డి మందు తాగి హాస్పటల్లో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** మండలంలో చీమలపల్లి గ్రామానికి చెందిన నగిరెడ్డి సత్యారావు తండ్రి రాములు వయసు 50 సంవత్సరాలు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు తాగుడుకు బానిస కావడం వలన ఇంట్లో డబ్బులు తన కుమారుని అడగ్గా మందు మానేయమని వారు చెప్పడంతో మనస్థాపన చెంది గడ్డి మందు తాగి తేదీ 6 9 2025న హాస్పిటల్లో జాయిన్ అవ్వగా ఈ గురువారం 11 9 2025 తెల్లవారుజామున రెండు గంటల సమయంలో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది కుటుంబ సభ్యులు తెలిపారని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ నమ్మి గణేష్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

## మరుపాక మోడల్ స్కూల్ విద్యార్థినికి క్విజ్ పోటీల్లో ఫస్ట్ ప్రైజ్




**రావికమతం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సంస్థ నిర్వహించిన ఆన్లైన్ క్విజ్ పోటీల్లో మరుపాక మోడల్ స్కూల్ చెందిన విద్యార్థిని జె. నిహారిక కు మొదటి బహుమతి లభించింది. ఈ సంస్థ ఆగస్టు 14న దేశవ్యాప్తంగా నిర్వహించిన ఆన్లైన్ క్విజ్ పోటీల్లో మోడల్ స్కూల్ చెందిన విద్యార్థులు పాల్గొన్నారు వీటి ఫలితాలు బుధవారం ప్రకటించారు.. వీరిలో నిహారిక కు మొదటి ప్రైజ్ సాధించింది దీనికి గాను సంబంధిత సంస్థ పదివేల రూపాయలు నగదు బహుమతి ప్రకటించారని ప్రిన్సిపల్ సత్య సునీల్ తెలిపారు. అలాగే టి.సంతోష్ కుమార్ కు కన్సోలేషన్ బహుమతి తో పాటు 2వేలు రూపాయలు నగదు బహుమతి ప్రకటించారని ప్రిన్సిపల్ చెప్పారు. వీరి ఇరువురిని పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిబ్బంది అభినందించారు.

## సారథ్యం సభకు మండల నుంచి భారీగా తరలి వెళ్లిన కార్యకర్తలు



**రావికమతం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** అనకాపల్లిలో గురువారం బిజెపి తలపెట్టిన సారథ్యం కార్యక్రమానికి మండలం నుంచి బిజెపి కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు, మేడివాడ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు అయిన గూటల చిన్న ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలు,,ఆటోలో కార్యకర్తలు ఉత్సాహంగా వెళ్లారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ , అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడారి ఆనంద్ కుమార్ లు పాల్గొనున్న ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా కార్యకర్తలు తరలివచ్చారని గూటల చిన్న తెలిపారు.

# భక్తి భావాలతో మెలగండి

## మైసూర్ దత్త పీఠాధిపతి విజయానంద తీర్థ స్వామి



**నందిగాం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ భక్తి భావాలతో మెలగాలని మైసూరు దత్త పీఠాధిపతి విజయానంద తీర్థ స్వామి అన్నారు. నందిగామ మండలం పెద్ద తామరపల్లి లో రక్త భక్తులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సేవా భావాలను అలవర్చుకోవాలని సత్సంగ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు .అహం అహంభావం విడనాడాలని మనస్సులో దైవాన్ని ప్రార్థించుకోవాలన్నారు. భజనలు చేసే సమయంలో తాళం లయ తప్పకుండా ఎలా చేస్తామో అదేవిధంగా దైవాన్ని నిరంతరం మనసులో తలచుకోవాలన్నారు. భగవంతుడు భక్తులకే బాధలు పెడతాడని భక్తులు ఆటుపోటులను ఎదుర్కోవాలని సూచించారు. అంతకుముందు మహిళలచే అసహ్యవ్రతం చేపించారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రావు దేవేంద్రరావు చిన్నికృష్ణ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు. కాపు తెంబూరు దత్తాశ్రమంలో వృద్ధులను ఉద్దేశించి భక్తులను ఉద్దేశించి విజయానంద తీర్థ స్వామి మాట్లాడారు నూతన సాంప్రదాయాలను మరుగు రాదని హితబోధ చేశారు. అంతకుముందు అభయాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు చేశారు .ఈ కార్యక్రమంలో నిర్విషియానంద స్వామి, పిల్లి దేనిబందు ,ప్రసపన్న ,,జనార్ధన ఆర్జి బాబురావు ,పోలాకి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ అవగాహన కార్యక్రమం...




**జలుమూరు, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలం విజ్ఞాన దుర్గ పాఠశాలలో శక్తి యాప్ అవగాహన కార్యక్రమాన్ని గురువారం టెక్కలి డివిజన్ శక్తి టీం ఆధ్వర్యంలో నిర్వహించారు. టీం ఇన్చార్జ్ గిరిధర్ ఆధ్వర్యంలో శక్తి యాప్ ఉపయోగాలు పనిచేయు విధానాన్ని విద్యార్థులు వివరించారు. యాప్ లో టోల్ ఫ్రీ నెంబర్ లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఫోక్సో చట్టం, మహిళా బాలిక సంరక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి మహిళ శక్తి యాప్ ను కలిగి ఉండాలని, శక్తి యాప్ తో అన్నివేళలా రక్షణ లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, జి ఎం ఎస్ కే సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవనం నిర్మించాలి..

**దుంబ్రిగుడ, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** మండలంలోని తూటంగి పంచాయితీ టక్కరిగుడ గ్రామంలో అంగన్వాడి భవనం నిర్మించాలని టిడిపి శ్రేణులు పంచాయతీ కార్యదర్శి, హైమవతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ కు శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు మాట్లాడుతూ గ్రామంలో అంగన్వాడి కేంద్రం లేకపోవడంతో అంగన్వాడికి వచ్చే చిన్నారులు పలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వర్షాకాలంలో అంగన్వాడికి వచ్చే చిన్నారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అంగన్వాడి భవన నిర్మాణ విషయంపై అధికారులకు తెలియపరచాలని టిడిపి శ్రేణులు కోరారు. దీంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి తో పాటు ఇంజనీరింగ్ అసిస్టెంట్ అధికారి అంగన్వాడి భవన నిర్మాణం పై ఉన్నత అధికారులకు తెలియజేస్తామని చెప్పారు.



# ఎరువుల పక్కదారిపై ఆడియో హల్చల్ !

నరసన్నపేట సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ : నరసన్నపేట మండల కేంద్రంలో గత కొద్ది రోజులుగా ఎరువుల కోసం రైతులు తీవ్ర ఆందోళన చెందుతుంటే, వ్యవసాయ అధికారులు మాత్రం రాజకీయ నాయకుల ప్రారబ్ధం కోసం ఎరువులను ప్రక్క తోవ పట్టిస్తున్నారని కొందరు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులతో వారి సంభాషించిన ఆడియో సంభాషణలు సోషల్ మీడియా గ్రూపుల్లో షేర్ చేసి వాళ్ళ ఆవేదనను బహిర్గతం చేశారు. ఒక గ్రామానికి చెందిన వ్యక్తులకు వందలాది బస్తాలు సరఫరా చేసేందుకు జిల్లా స్థాయి నుండి మండల స్థాయి అధికారులు సూచనలు చేయడం రైతులకు నష్టపరచడమేనని ఆ ఆడియో సంభాషణ తెలియపరిచింది. అధికారులు రాజకీయ నాయకుల మెప్పుకోసం సామాన్య రైతులను ఇబ్బందులకు గురి చేయడం భావ్యం కాదని, ఎరువులకై ఎదురుచూస్తున్న రైతులకు ఎరువు అందించడంలో వ్యవసాయ అధికారులు చేస్తున్న ఇటువంటి చర్యల పట్ల తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఒక్క బస్తా కోసం గంటల తరబడి రోజుల తరబడి క్యూ లైన్ లో వేచి చూస్తున్నా రైతుల



కష్టాలు వ్యవసాయ అధికారులకు పట్టడం లేదని, ఎరువులను పక్కదారి పట్టిస్తున్నారని శిమ్మ లక్ష్మణరావు తెలియజేశారు. ఇప్పటికైనా మండల వ్యవసాయ అధికారులు తగు జాగ్రత్తలు పాటించి రైతులు అందరికీ ఎరువులు అందేటట్టు చర్యలు తీసుకోవాలని స్థానిక పెద్దలు సూచిస్తున్నారు.

# వెలుగు ఎపియంపై యంపిడిఓకు నివగాం గ్రామస్తులు పిర్యాదు

**- ఎపియం అక్రమాలపై విచారణ జరిపించండి**

**- ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతుంది**



**కొత్తూరు, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** వెలుగు ఎపియం లలితకుమారి అక్రమాలు పై విచారణ జరిపి ఆమెపై చర్యలు తీసుకోవాలని యంపిడిఓ నీరజ కు మండలం లోని నివగాం గ్రామానికి చెందిన బూరాడ రాకేష్ , బూరాడ కమలహాసన్ పిర్యాదు చేశారు. ఆమె చేస్తున్న అక్రమాలపై ప్రశ్నిస్తే , సమస్యలు పరిష్కరించాలని కోరిన ఆమె తప్పుడు కేసులు పెట్టి భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. యం యం యస్ కోసం అప్లికేషన్ కోసం వెళ్లి అడుగ్గా ఇవ్వకుండా నిరంకుశ ధోరణి ప్రదర్శిస్తూ నియంతలా ప్రవర్తించి తమ పై నానా దుర్భాషలాడుతూ తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నారు.మండలంలో యం సి పి సర్వే విఓఏ లు కొంతమంది విద్యావంతుల నుండి చేయించి వారికి ప్రభుత్వం నుండి మంజూరైన సొమ్ము ఇవ్వకుండా కైంకర్యం చేసారని వారు పేర్కొన్నారు.ఉల్లాస్ ప్రోగ్రాం లో ని రక్షారాస్యులకు పరీక్షలు పెట్టడానికి, పేపర్లు దిద్దడానికి ప్రభుత్వం కేటాయించి సొమ్ము ఇవ్వకుండా అడిగిన వారిపై కేసులు పెడుతున్నారని వారు తెలిపారు.ఫైనాన్స్ ఎపియం రవి,కొంతమంది యం యం యస్ లో సమీక్ష నిర్వహించగా కోటి యాభై లక్షల రూపాయలు ప్రోఫైల్ నిధులు గల్లంతైనట్లు గుర్తించారని , వాటిని రికవరీ చేయాలని ఆదేశించారని, అటువంటి అక్రమాలపై ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారని, ఎపియం అక్రమాలపై దర్యాప్తు జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొంత మంది విఓఏ ల చేత సంతకాలు చేయించి పెట్టిన తప్పుడు కేసులు పై ఉపసంహా రించు కొనేటట్లు చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. ఎ పి యం లలిత అక్రమాలు బయట పడతాయన్న ఉద్దేశ్యం తో అక్రమాలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు.

# ప్రాంతీయ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

**- థైరాయిడ్ శస్త్ర చికిత్స సక్సెస్ - క్షేమంగా గిరిజన మహిళ**

**అరకులోయ, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** అరకులోయ వైద్య విధాన పరిషత్ ప్రాంతీయ ఆసుపత్రిలో డాక్టర్ ఎల్. రాము అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు.ఈ ఏరియా ఆసుపత్రిలో మొట్టమొదటిసారిగా నిర్వహించిన శస్త్ర చికిత్స సక్సెస్ అయ్యింది.గత కొన్నేళ్లుగా థైరాయిడ్ వ్యాధితో బాధపడుతున్న గిరిజన మహిళకు సివిల్ సర్జన్ ఎల్. రాము శస్త్ర చికిత్స చేసి విజయం సాధించారు.అతి తక్కువ సమయంలో సుంద్రు పుట్టు గ్రామానికి చెందిన గెమ్మెలి.శ్రావణి(31)అనే గిరిజన మహిళకు వైద్యాధికారి సిబ్బందితో కలిసి శస్త్ర చికిత్స చేసి ప్రాణబిక్ష పెట్టారు. సంవత్సరాల తరబడి థైరాయిడ్ వ్యాధితో నానా అవస్థలు పడుతున్న గిరిజన మహిళ అవుట్ పేషంట్ విభాగానికి వచ్చి డాక్టర్ రాముతో థైరాయిడ్ వ్యాధి నివారణపై సంప్రదించారు. దీంతో బాధిత గిరిజన మహిళకు వైద్య పరీక్షల నిర్వహించిన తర్వాత డాక్టర్ ఎల్.రాము ఈనెల 8వ తేదీ సోమవారం బాధిత మహిళకు శాస్త్ర చికిత్స నిర్వహించారు. ఆపరేషన్ అనంతరం మహిళా ఆరోగ్యం మెరుగ్గా ఉన్నట్టు డాక్టర్ విలేకరులకు తెలిపారు. థైరాయిడ్ వ్యాధితో బాధపడుతున్న గిరిజన మహిళకు శస్త్ర చికిత్స నిర్వహించిన డాక్టర్ కు మహిళా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# తడి, పొడి చెత్తలపై ప్రజలకు అవగాహన కల్పించండి

**- కొత్తపాలెం సచివాలయ ఉద్యోగులకు సూచించిన డిప్యూటీ ఎం పి డి ఓ**

**- ఎస్ డబ్ల్యూ పి సి కేంద్రాల పరిశీలన**

**చింతపల్లి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** తడి చెత్త, పొడి చెత్త వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పించాలని డిప్యూటీ ఎంపీడీవో సీతామహాలక్ష్మి అన్నారు. మండలంలోని కొత్తపాలెం సచివాలయం ను గురువారం ఆమె ఆకస్మికంగా సందర్శిం చారు. ఈ మేరకు గ్రామంలోని ఎస్ డబ్ల్యు పి సి కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భం గా గ్రామంలో ని చెత్త నుండి సంపద కేంద్రాలు వినియోగంలోకి తీసుకు వచ్చేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లన్నారు . అలాగే పొడి, తడి వ్యర్థాల విభజన పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించా లని అన్నారు. ఈ క్రమంలో సచివాలయం ను సందర్శిం చి ,కార్యదర్శికి పలు సూచనలు చేశారు. ఇందులో భాగంగా గ్రామ సచివాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు (సర్వీసెస్) మరింత గా పెంచా లని అన్నారు. అదేవిధం గా ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు



## గిరిజన కాఫీ రైతులను సర్కారు ఆదుకోవాలి

### ఎమ్మెల్యే మత్స్యలింగం డిమాండ్



**అరకులోయ, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** బెర్రీ బోరర్ కీటక తెగులు వ్యాప్తితో కాఫీ పంటను తీవ్రంగా నష్టపోయిన బాధిత గిరిజన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని అరకులోయ నియోజకవర్గ ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం డిమాండ్ చేశారు. అరకులోయ మండలం, పెదలబుడు మేజర్ పంచాయతీకి చెందిన గరుడ గుడ,డుంబ్రిగుడ మండలం, కొర్రాయి పంచాయతీ పరిధిలోని గత్తరజిల్లెడ గ్రామాల కాఫీ తోటలను ఆయన గురువారం పరిశీలించారు.కాఫీ తోటలను సందర్శించిన ఎమ్మెల్యే పంట నష్టాలపై గిరిజన రైతులను అడిగి తెలుసుకున్నారు.బెర్రీ బోరర్ వైరస్ సోకి కాఫీ పంట నాశనమైన తీరును ఆయన స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం మాట్లాడుతూ వైరస్ వ్యాప్తిపై సమగ్రంగా పరిశీలన జరిపి పంట నష్టపోయిన కాఫీ రైతులకు ఎకరానికి లక్ష రూపాయల చొప్పున పరిహారం చెల్లించి సర్కారు ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కాఫీ పండ్లకు కిలో 50 రూపాయల వంతున కొనుగోలు చేయడం సరైన పద్ధతి కాదని,50 రూపాయలు కాఫీ రైతులకు గిట్టుబాటు కావడం లేదని,ఈ మేరకు బెర్రీ బోరర్ పురుగు దెబ్బకు నష్టపోయిన రైతులకు కనీస ధర కిలోకు వంద రూపాయలు చొప్పున చెల్లించాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.పాడేరు ఐటిడిఏ పరిధిలో గిరిజన రైతులు సాగు చేస్తున్న కాఫీ పంటకు మాయదారి రోగం సోకడానికి గల కారణాలపై వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు,విద్యార్థులు అధ్యయనం చేస్తున్నట్టు ఆయన తెలిపారు.తన నియోజకవర్గం పరిధిలోని గ్రామాల్లో పర్యటిస్తూ నష్టపోయిన కాఫీ పంటలను పరిశీలిస్తున్నారన్నారు.బెర్రీ బోరర్ వ్యాధి వ్యాప్తితో కాఫీ పంటలకు నష్టం కలుగుతున్న నేపథ్యంలో శాస్త్రవేత్తలు, విద్యార్థులు అధ్యయనం చేయడానికి గిరిజన గ్రామాలను కాఫీ రైతులను కలిసి పరిస్థితిని సమీక్షిస్తున్నట్టు ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం చెప్పారు.

## ప్రజాసేవ చేసేందుకు మరింత శక్తిని ప్రసాదించాలి



**చింతపల్లి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు భగవంతుడు జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య కు మరింత శక్తిని ప్రసాదించాలని కోరు కుంటు న్నట్లు చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూష దేవి, స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, వైకాపా మండల అధ్యక్షుడు పాంగి గణబాబు అన్నారు. శస్త్ర చికిత్స చేయించుకున్న చింతపల్లి జడ్పిటిసి సభ్యుడు బాలయ్యను ఆయన స్వగ్రామ మైన అల్లూరిజిల్లా కొయ్యూరు మండలం గంగవరం గ్రామము లో ఆ పార్టీ పెదబరడ సర్పంచ్ సమిడి గోపాల్, ఎంపీటీసీ సభ్యురాలు దాసరి ధారలక్ష్మి, మండల కో ఆప్సన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, వైకాపా నాయకుడు దాసరి మత్స్యరాజులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ శస్త్ర చికిత్స విజయ వంతంగా చేయించుకుని స్వగ్రామమైన గంగవరం చేరుకున్న ఆయనను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా త్వరగా కోలుకుని ప్రజల సేవలో మరింత చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు.

# సీతారాం ఏచూరి స్ఫూర్తితో పోరాడుతాం :ఆదివాసీ నేత బాలదేవ్ స్పష్టం

**అరకులోయ, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** అఖిల భారత సిపిఎం మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి స్ఫూర్తితో ఆదివాసుల హక్కులు,చట్టాల అమలుపై పోరాడుతామని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ స్పష్టం చేశారు. అరకులోయ మండలంలోని దొరవలస గిరిజన గ్రామంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి వేడుకలను గురువారం నిర్వహించారు. కామ్రేడ్ సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి గిరిజనులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నినాదాలు చేశారు.ఈ సందర్భంగా అల్లూరి జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ మాట్లాడుతూ ఆదివాసుల చట్టాలు,హక్కులను సమర్థవంతంగా అమలు చేయాలని,హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఆదివాసుల సంక్షేమం కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ చట్టాలను నిర్వీర్యం చేస్తుండడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో గిరిజనుల హక్కులు,చట్టాల పరిరక్షణ కోసం పోరాటమే శరణ్యమని భావిస్తున్నామన్నారు.తమను తాము కాపాడుకోవడానికి



పోరాటాన్ని సంఘటితంగా ఉధృతం చేయాలని భావిస్తూ గిరిజనులు నడుం బిగించాలని పిలుపునిస్తున్నట్టు ఆయన చెప్పారు.దేశంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి గొప్ప నాయకుడు అని ఆయన చెప్పారు. సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా,రాజ్యసభ సభ్యుడిగా,ఉత్తమ పార్లమెంటరీయన్ గా పనిచేసిన ఆయన అనేక పోరాటాలకు నాయకత్వం వహించినట్టు ఆయన వివరించారు.విద్యార్థి దశ నుంచి పోరాటంలో పాల్గొని అనేక సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించినట్టు పొద్దు.బాలదేవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులుముసిరి.మల్లన్న, సోమన్న,రాజు,సింహాద్రి, రాములు,అప్పన్న,రమేష్, రాములమ్మ,రాధ, ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం నూతన కమిటీ ఎన్నిక



**డుంబ్రిగుడ, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** స్థానిక మండల కేంద్రంలో మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ హైమావతి ఆధ్వర్యంలో గురువారం మహిళా సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక జరిగింది. ఎన్నికలో మహిళా సంఘం మండల అధ్యక్షురాలుగా పాంగి సునీత, కార్యదర్శిగా కె మాలతి, కోశాధికారిగా ఈశ్వరమ్మ తో పాటు మరో పదిమందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి హైమావతి మాట్లాడుతూ గిరి మహిళలకు, బాలికలకు, విద్యార్థినిలకు ఎటువంటి సమస్యలు తలెత్తిన వాటిని ముందుండి పరిష్కరించేందుకు గాను ఈ మహిళ సంఘం పనిచేస్తుందన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ నాయకులు మహిళా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గిరి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



**చింతపల్లి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ను గురువారం చింతపల్లిలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ముందుగా అమరవీరులకు స్థానిక డివిజనల్ అటవీ శాఖ అధికారి నర్సింగరావు సిబ్బందితో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అడవులను సంరక్షించడంలో అమరులైన అటవీ ఉద్యోగు లకు ప్రతి సంవత్సరం సంస్కరణ దినోత్సవం జరుపుకోవడం తోపాటు వారు చూపిన స్ఫూర్తితో ఉద్యోగంలో ప్రతి ఒక్కరూ తమ ప్రతిభను కన బరిచి అడవులను సంరక్షించాలని ఈ సందర్భం గా ఆయన ఉద్యోగు లకు పిలుపు నిచ్చా రు. ఈ కార్య క్రమంలో ఆ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పెందుర్తి ఏరియాలో జరుగుతున్న నేరాలపై అవగాహన సదస్సు





**పెందుర్తి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం సిటీ,పెందుర్తి ఏరియాలో జరుగుతున్న ఇంటి దొంగతనాలు,గొలుసు దొంగతనాలు, మోటార్ సైకిల్ లు దొంగతనాలు మరియు దేవాలయాలలో దొంగ తనాలు గురించి మరియు సీసీ కేమేరాస్ వీధి దీపాలు ఏర్పాటు గురించి ప్రజలలో అవగాహన కల్పించమని విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ డా.శంకబ్రత భాగ్చి ఆదేశాల మేరకు క్రైమ్ డిసిపి కె.లతా మాధురి ఉత్తర్వులు ప్రకారం వెస్ట్ సబ్-డివిజన్ క్రైమ్ సీఐ ఎన్.శ్రీనివాస రావు అధ్వర్యం లో పెందుర్తి క్రైమ్ యస్సై డి.సూరి బాబు సిబ్బంది తో కలసి పెందుర్తి ఏరియా, సాయి ఐటిఐ లో ప్రిన్సిపాల్ సారథ్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి జరుగుతున్న నేరాల గురించి స్టూడెంట్స్ కి సిబ్బందికి అవగాహన కల్పించారు.

# మంచినీటి సమస్యకు పరిష్కారం



**గాజువాక, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** మంచినీటి సమస్యతో బాధపడుతున్న వారికి నేటితో సమస్య పరిష్కారం అవుతుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం (జగన్) అన్నారు. ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధి లక్ష్మీపురంలో సుమారు 26 లక్షల వ్యయంతో కొత్త పైపులైన్ వేయుటకు మరియు 12 ట్రీట్మెంట్ ప్లాంట్ లో 86, 87వ వార్డు లకు ఉమ్మడిగా ఉన్న మోటార్ లు పంపులు మరియు సిలిండర్లు మార్చుటకు గురువారం శంకుస్థాపన చేశారు . ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ చాలా రోజుల నుండి మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు నేటితో ఆ సమస్య తీరిపోతుంది అని కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తూ సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు విజయరామరాజు, బిజెపి జిల్లా సెక్రెటరీ లక్కరాజు సోమరాజు, మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బెల్లంకొండ రాజన్ రాజు, వైస్ ప్రెసిడెంట్ ప్రగడ దానయ్య, ద్రోణాద్రి అప్పలనాయుడు, ఆనంద్ కుమార్, దాలయ్య, ఏటీఎన్ మూర్తి, మాటూరి రాము, కర్రి కృష్ణ, కోరుకొండ కళ్యాణ్ చక్రవర్తి, పోతల కృష్ణ, వాటర్ డిపార్ట్మెంట్ ఏ ఈ కేదార్నాథ్, సచివాలయం సిబ్బంది, శానిటరీ సిబ్బంది, వాటర్ డిపార్ట్మెంట్ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ గోల్డ్ లోన్‌తో
# మీ కలలను నిజం చేసుకోండి

**విశాఖపట్నం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** సప్నా ఆప్కా, గోల్డ్ లోన్ హుమారా ఈ ప్రధాన విశ్వాసంతో, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లక్షలాది భారతీయుల విశ్వసనీయ ఆర్థిక భాగస్వామిగా తన స్థానాన్ని బలపరుస్తోంది. వ్యక్తుల ఆకాంక్షలను మరియు న్యూ ఇండియా వృద్ధిని నడిపిస్తున్న ఎంఎస్ఎంఈల ఆశయాలను గుర్తించి, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ సులభమైన ఆర్థిక పరిష్కారాలను అందించడం ద్వారా ఈ వేగాన్ని పెంపొందించడంలో కట్టుబడి ఉంది. ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ గోల్డ్ లోన్ సరళమైన మరియు పారదర్శకమైన ప్రక్రియ ద్వారా వేగవంతమైన ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. కస్టమర్లు కనీస పత్రాలతో అదే రోజున నిధులను పొందవచ్చు. రుణం ఆకర్షణీయమైన మరియు పోటీ వడ్డీ రేట్లను, అలాగే వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా ఉండే సౌకర్యవంతమైన తిరిగి చెల్లింపు ఎంపికలను అందిస్తుంది.

## స్లీప్‌వెల్ దోమల వికర్షక
# ధూప కర్రలలో చట్టవిరుద్ధమైన రసాయనం

**విశాఖపట్నం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** భారతదేశంలో ఇళ్లలో వినియోగించే పురుగుమందుల యొక్క సురక్షిత వినియోగాన్ని ప్రోత్సహించే లాభాపేక్షలేని పరిశ్రమ సంఘం హోమ్ ఇన్సెక్ట్ కంట్రోల్ అసోసియేషన్ (హికా), అనుమతి లేని రసాయనాలను కలిగి ఉన్న అక్రమ దోమల వికర్షక ధూపం కర్రల (మస్కిటో రెపెల్లంట్ ఇన్సెన్స్ స్టిక్స్ ) ముప్పు పెరుగుతోందని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రజలను హెచ్చరించింది. విజయనగరం, విశాఖపట్నం మరియు విజయవాడ నుండి సేకరించిన స్లీప్‌వెల్ దోమల వికర్షక ధూపం కర్రల నమూనాలలో "మెపర్ఫ్లుత్రిన్" ఉందని హికా నిర్వహించిన ప్రయోగశాల పరీక్షలు వెల్లడించాయి, ఇది దోమల వికర్షకాలలో ఉపయోగించడానికి అధికారులచే ఆమోదించబడని చట్టవిరుద్ధమైన రసాయనం. 'స్లీప్‌వెల్' దోమల వికర్షక ధూపం కర్రలను ఆషికా ఇన్సెన్స్ ఇంక్ తయారు చేస్తుంది.

## నేపాల్ నుండి విశాఖకు చేరుకున్న ఆంధ్రవాసులకు
# ఘన స్వాగతం పలుకుతున్న నాయకులు అధికారులు









**విశాఖపట్నం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** రన్ వే నుంచి లాంజ్ లోకి చేరుకున్న పౌరులను స్వాగతిస్తూ యోగ క్షేమాలను అడిగి తెలుసుకుంటున్న ప్రజా ప్రతినిధులు పౌరులకు ప్రత్యేకంగా ప్యాకింగ్ చేసిన స్నాక్స్ అందజేస్తున్న అధికారులు వచ్చిన వారిని జిల్లాల వారీగా కూర్చోబెట్టి వివరాలు సేకరిస్తున్న అధికారులు, సిబ్బంది విమానాశ్రయంలో తెలుగు పౌరులను రిసీవ్ చేసుకునేందుకు వచ్చిన విశాఖ ఎంపీ భరత్, విప్ వేపాడ చిరంజీవి రావు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, బేబీ నాయన, ఎన్ .ఈశ్వరరావు, కోళ్ల లలిత కుమారి, అదితి గజపతి, వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ ప్రణవ్ గోపాల్, ఏపీ గ్రోవర్స్ ఆయిల్స్ & సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండిబాబ్జీ, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి.

## జీ తెలుగు సీరియల్స్ ఇక నుంచి ప్రతిరోజూ..

**- సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు, తప్పక చూడండి! - సెప్టెంబర్ 7 నుంచి ఆదివారం కూడా జీ తెలుగు సీరియల్స్ ప్రసారం.. - సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు!**




**విశాఖపట్నం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించడంలో ముందుండే జీ తెలుగు మరో సర్ప్రైజ్తో వచ్చేస్తోంది. ప్రేక్షకుల ఆదరాభిమానాలతో విజయవంతంగా కొనసాగుతున్న సీరియల్స్ని ఇక నుంచి ఆదివారం కూడా అందించేందుకు సిద్ధమైంది. సోమవారం నుంచి శనివారం వరకు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు ప్రసారమయ్యే సీరియల్స్ అన్నీ సెప్టెంబర్ 7 నుంచి ఆదివారం కూడా ప్రసారం అవుతాయి. నిండు నూరేళ్ల సావాసం, పడమటి సంధ్యారాగం, లక్ష్మీ నివాసం, మేఘసందేశం, జయం, చామంతి సీరియల్స్ ఇకనుంచి ఆదివారం కూడా తమ అభిమానులను అలరిస్తాయి. నిండు నూరేళ్ల సావాసం సాయంత్రం 6 గంటలకు, పడమటి సంధ్యారాగం 6:30 గంటలకు, లక్ష్మీ నివాసం రాత్రి 7 గంటలకు, మేఘసందేశం 7:30 గంటలకు, జయం 8 గంటలకు, చామంతి 8:30 గంటలకు ప్రసారం కానున్నాయి. ఈ నాన్ స్టాప్ సీరియల్ ఎంటర్టైన్మెంట్ ఈ వారం నుంచే ప్రారంభమవుతోంది. అశేష ప్రేక్షకాభిమానం పొందుతున్న ఈ ఆరు సీరియల్స్ ఇక నుంచి ప్రతిరోజూ ప్రేక్షకులను అలరించనున్నాయి. మధ్యాహ్నం సీరియల్స్ మాత్రం యథాతథంగా సోమవారం నుంచి శనివారం వరకు వాటి వాటి సమయాల్లో ప్రసారమై ప్రేక్షకులను అలరిస్తాయి. ఈ ఆదివారం నుంచి వారం వారం నాన్స్టాప్ సీరియల్స్ ఆస్వాదించేందుకు మీరూ సిద్ధంకండి!

## రాష్ట్ర బీసీ విభాగం
# కార్యదర్శిగా చొక్కర శేఖర్



**ఆరిలోవ, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు వైసిపి రాష్ట్ర బిసి విభాగం కార్యదర్శిగా విశాఖ తూర్పు ఆరిలోవ ప్రాంతానికి చెందిన చొక్కర శేఖర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలను గుర్తించి నాకు ఈ పదవి బాధ్యత ను అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పదవి రావడానికి సహాయ సహకారాలు అందించిన మాజీ మంత్రి, శాసన మండలి సభ్యులు బొత్స సత్యనారాయణ ,ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ కురసాల కన్నబాబు, విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు, కె.కె రాజు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు ధన్యవాదాలు తెలియజేశారు. నాపై ఉంచిన ఈ నమ్మకాన్ని ఎక్కడ వమ్ము చేయకుండాఅందరినీ కలుపుకుని పని చేసి పార్టీ అభివృద్ధికి దోహదపడేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.